RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 19 నవంబర్ 2025 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:142

# మహిళల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంచిన రేవంత్‌రెడ్డి

వార్తా 3 లో



## పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుకు మేం వ్యతిరేకం.. అనుమతులు ఇవ్వొద్దు..

**ఆల్మట్టి ఎత్తు పెంచితే తెలంగాణకు అన్యాయం.. కర్ణాటకను ఆపండి..**

**జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో మంత్రి ఉత్తమ్ భేటీ.. కీలక అంశాలపై విజ్ఞప్తులు.**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్లాన్ చేస్తున్న పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు తాము వ్యతిరేకమని.. ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని.. తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్?ను కోరారు. ఢిల్లీలో కేంద్రమంత్రితో భేటీ అయిన ఉత్తమ్ కుమార్.. విలేఖరులతో మాట్లాడారు.

45 టీఎంసీలు వెంటనే కేటాయించండి..

'కొంత కాలం నుంచి జల్ శక్తి మినిస్ట్రీలో తెలంగాణకు చెందిన అంశాలు పెండింగ్‌లో ఉన్నాయి. కేంద్రమంత్రిగా చొరవ చూపి వాటిని త్వరగా పరిష్కరించాలని కోరాం. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు మొత్తం 90 టీఎంసీల నీటి కేటాయింపు అడిగాం. వాటిల్లో 45 టీఎంసీల నీటిని వెంటనే పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు కేటాయించాలని అడిగాం. ఈ సమావేశంలో కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌తో సహా.. సీడబ్ల్యూసీ ఛైర్మన్ కూడా ఉన్నారు. వారికీ కూడా ఇదే విషయాన్ని చెప్పాం. ఈ అంశం మీ దగ్గరే చాలా రోజుల నుంచి పెండింగ్‌లో ఉందని చెప్పాం. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు మొదటి 45 టీఎంసీల నీటిని వెంటనే కేటాయించాలని ఈరోజు కూడా రెక్వెస్ట్ చేయడం జరిగింది' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

**సమ్మక్క-సారక్క ప్రాజెక్టుకు క్లియరెన్స్ ఇవ్వండి..**

'గోదావరి జలాల్లో.. సమ్మక్క-సారక్క ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను సబ్మిట్ చేశాం. సీడబ్ల్యూసీకి అనేక సందర్భాల్లో వారు అడిగిన వివరాలు ఇచ్చాం. ఇప్పటికే చాలా సమయం గడిచిపోయింది. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని క్లియరెన్స్‌లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశాం. దాని పూర్తి వివరాలు మళ్లీ సమర్పించాం. బ్రిజేష్ ట్రిబ్యునల్ (కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్-2) ఏపీ-తెలంగాణ మధ్య 811 టీఎంసీలను ఇరు రాష్ట్రాలకు డివైడ్ చేయాలి. దీనికి సంబంధించిన ప్రొసీడింగ్స్ కూడా చాలా స్లోగా వెళ్తున్నాయి. ఈ విషయంలో కేంద్రప్రభుత్వం చొరవ చూపి.. జస్టిస్ బ్రిజేష్‌ను రిక్వెస్ట్ చేసి ఈ ప్రొసీడింగ్స్‌ను వేగవంతంగా ఫైనలైజేషన్ చేయించాలని కోరాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

**పోలవరం-బనకచర్లకు మేము వ్యతిరేకం..**

'ఆంధ్రప్రదేశ్ పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు సంబంధించి ప్రీ ఫీజుబులిటీ రిపోర్ట్‌ను సబ్మిట్ చేసింది. దాన్ని మేము వ్యతిరేకించాం. అది చాలా స్పష్టంగా గోదావరి వాటర్ డిస్ప్యూట్ 1980 అవార్డులో ఫ్లడ్ వాటర్ కేటాయించడానికి ఎవరికీ ఎటువంటి ఆస్కారం లేదనే విషయాన్ని అప్పుడు కూడా పాయింటవుట్ చేశాం. ఇప్పుడు ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు టర్మినల్ ఫేజ్ మార్చి, ప్రాజెక్టు పేరు మార్చి.. తిరిగి గోదావరి ఫ్లడ్ వాటర్ స్పేర్‌పై మరొకసారి కేంద్రానికి వస్తున్న సందర్భంగా.. మేము దీనికి కూడా వ్యతిరేకం అని చెప్పాం. స్పష్టంగా, లిఖితపూర్వకంగా కేంద్రమంత్రికి వివరించాం. ఈ ప్రాజెక్టు ఇల్లీగల్ అని స్పష్టంగా చెప్పాం. ఈ ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయి. ఆ రాష్ట్రాలు ఎందుకు వ్యతిరేకిస్తున్నాయో కేంద్రమంత్రికి తెలియజేశాం. దీనికి కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వొద్దని చెప్పాం' అని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

ఆల్మట్టి ఎత్తు పెంచొద్దు.. ఆదేశాలు ఇవ్వండి..

'ఆల్మట్టి డ్యాం 519 మీటర్ల కంటే ఎత్తు పెంచొద్దని సుప్రీంకోర్టులో స్టే ఉంది. ఈ స్టే ఉండగానే కర్ణాటక ప్రభుత్వం కేబినేట్ తీర్మాణం చేసి, జీవో ఇచ్చి ఎత్తు పెంచడానికి భూసేకరణ కోసం ప్రొసీడింగ్స్ ఇచ్చింది. ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చాం. ఇది చట్ట వ్యతిరేకం, కేంద్ర ప్రభుత్వంగా మీరు కూడా కర్ణాటక ప్రభుత్వానికి చెప్పండని విజ్ఞప్తి చేశాం. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచితే.. తెలంగాణ అన్యాయం జరుగుతుంది. అందుకే దీన్ని మేము వ్యతిరేకిస్తున్నాం అని చెప్పాం' అని మంత్రి వివరించారు.

**ప్రాజెక్టులకు నిధులు ఇవ్వండి..**

'గత 22 నెలల నుంచి కేంద్ర ఫండింగ్ ఇరిగేషన్ కోసం అడిగాం. ఇప్పటివరకు ఫండింగ్ ఇచ్చిన ప్రాజెక్టులను మీరు పూర్తి చేయండని గతంలో నేను, సీఎం రేవంత్ రెడ్డి వచ్చినప్పుడు చెప్పారు. ఆ సూచన మేరకు దేవాదుల ప్రాజెక్టు మినహా.. అన్ని ప్రాజెక్టులు పూర్తి చేశాం. అలాగే కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం మేము కొన్ని ప్రాజెక్టులను లిస్టవుట్ చేశాం. వాటికి సీడబ్ల్యూసీ నుంచి ఇన్వెస్ట్‌మెంట్ క్లియరెన్స్ ఇప్పించాలని కోరాం. ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టు, నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టు, సీతారామ ప్రాజెక్టు, పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, చిన్న కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, మోదికుంట వాగు ప్రాజెక్టుల కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు అడిగాం' అని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

'రాష్ట్ర విభజన చట్టం ప్రకారం.. కృష్ణా నది నీటిని ఎవరూ ఎక్కువ డైవర్ట్ చేయొద్దు. దుర్వినియోగం చేయొద్దు. దీనిపై కేఆర్ఎంబీకి అధికారం ఇచ్చారు. అయితే గత పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ అంశాన్ని పట్టించుకోలేదు. మేము వచ్చిన తర్వాత పదేపదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేను కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి, కేఆర్ఎంబీకి నిధులు ఇచ్చి టెలిమెట్రీ స్టేషన్ ఇన్‌స్టాలేషన్‌లలో కొంత ప్రొగ్రెస్ తీసుకొచ్చాం. ఫేజ్-1 కింద 18 టెలిమెట్రీ స్టేషన్‌లు ఇన్‌స్టాల్ అయ్యాయి. ఫేజ్-2 కింద మరో 9 చేయాల్సి ఉంది. ఫేజ్-3 కింద 11 టెలిమెట్రీ స్టేషన్ ఇన్‌స్టాలేషన్ చేయాల్సి ఉంది. ఫేజ్-2, ఫేజ్-3కి సంబంధించి కేఆర్ఎంబీకి ఆదేశాలు ఇచ్చి వేగవంతంగా పూర్తి చేయాలని కోరాం. అప్పుడు ఏ రాష్ట్రం ఎంత కృష్ణా నది నీటిని వాడుకుంటుందో స్పష్టంగా తెలుస్తుందని చెప్పాం. అంతర్రాష్ట్ర వివాదాలు తగ్గుతాయని కేంద్రమంత్రికి వివరించాం. వెంటనే స్పందించిన కేంద్రమంత్రి సీఆర్ పాటిల్.. కేఆర్ఎంబీకి, ఏపీ ప్రభుత్వానికి ఆదేశాలు ఇస్తామని చెప్పారు' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.

కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అనంతరం.. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. సీడబ్ల్యూసీ ఛైర్మన్‌తో సమావేశమయ్యారు. పెండింగ్‌లో ఉన్న తెలంగాణ ప్రాజెక్టుల గురించి చర్చించారు.

**ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..**

'పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అత్యంత వెనుకబడ్డ జిల్లాలో ఉంది. 45 టీఎంసీల నీటిని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు వెంటనే కేటాయించాలి. ట్రిబ్యునల్ కేటాయింపు కోసం చూడకుండా.. మైనర్ ఇరిగేషన్ కోసం 45 టీఎంసీల నీరు కేటాయించండి. సమ్మక్క-సారక్క ప్రాజెక్టుకు TAC,ITC అనుమతులు ఇవ్వాలి. తెలంగాణ-ఆంధ్రా మధ్య కృష్ణా నీటి పంపకాలు ట్రిబ్యునల్ ద్వారా త్వరగా పూర్తి చేయాలి. గోదావరి ట్రిబ్యునల్ ప్రకారం.. గోదావరి వరద జలాలు వినియోగం సాధ్యం కాదు.. ఇదే అంశాన్ని సీడబ్ల్యూసీ ఛైర్మన్‌కి తెలిపాం. తెలంగాణ నీటి పారుదల రంగానికి ఎక్కువ నిధులు ఖర్చు చేసే రాష్ట్రం.

తెలంగాణ ప్రాజెక్టులకు PMKSY కింద 2026 - 2031 వరకు ఆర్థిక సహకారం అందిస్తామన్నారు. టెలీ మెట్రీ స్టేషన్ల ఏర్పాటుకు ఏపీ ముందుకు రాకపోతే.. మేమే పూర్తి నిధులు వెచ్చిస్తామని కేంద్రమంత్రికి తెలిపా. ఏపీ టెలీమెట్రీ స్టేషన్ల ఏర్పాటుకు నిధులు ఇవ్వడం లేదు.' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోపాటు.. ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ డా.శశాంక్ గోయెల్, నీటిపారుదల శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## 2047 తెలంగాణ రైజింగ్ ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నాం




వార్తా 2 లో

## సబ్ జూనియర్ నేషనల్ జూడో ఛాంపియన్షిప్ పోటీలు ప్రారంభం




సబ్ జూనియర్ నేషనల్ జూడో ఛాంపియన్షిప్ పోటీలు ఎల్బీ స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి ఈరోజు నుండి మూడు రోజులపాటు ఎల్బీ ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలు జరుగుతున్నాయి తెలంగాణ జూడో అసోసియేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, జూడో అసోసియేషన్ అధ్యక్షుడు కైలేష్ యాదవ్ ప్రారంభించారు. ఈ పోటీలో కేంద్ర పాలిత ప్రాంతాలతో పాటు అన్నిరాష్ట్రాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు ,రోహిన్ రెడ్డి బహుమతి ప్రదానం చేయడం జరిగింది జూడో పోటీలు ప్రారంభించిన అనంతరం తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు బోనాల పాటతో




మహిళలల నృత్యాలు ఆకర్షణంగా నిలిచాయి జూడో అసోసియేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున యువ క్రీడాకారులకు మంచి అవకాశం కల్పిస్తున్నాము రానున్న రోజుల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో స్థాయిలో అన్ని గేమ్స్ తో పాటు జూడో క్రీడను కూడా గుర్తింపు తీసుకొస్తామని తెలిపారు .

ప్రజాబలం

19 నవంబర్ 2025 బుధవారం

# కమలం 1800 పై గురి....

భారతదేశ రాజకీయ సమీకరణంలో ఎగువ సభ పాత్ర ఎప్పుడూ నిర్ణాయకమైంది. లోకసభలో స్పష్టమైన ఆధిక్యంతో వరుసగా మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీకి రాజ్యసభలో మాత్రం ఇంకా సౌకర్యవంతమైన మెజారిటీ లేదు. కారణం, ఎక్కువ మంది సభ్యులు ఉన్న రాష్ట్రాలు ప్రత్యర్థి పార్టీల ఆధీనంలో ఉండటమే. బీజేపీ.. ఇటీవల బిహార్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిచి అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు 202 సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధం కాగా, అందులో బీజేపీ 89 సీట్లతో దుమ్ములేపింది. ఇక మరో ఎన్డీఏ పక్షం జేడీయూ 85 సీట్లను సాధించి.. బీజేపీ కంటే వెనుకబడింది. దాంతో బిహార్‌లో బీజేపీ ప్రతిష్ట మరింత పెరిగింది. ఇదిలా ఉంచితే, 2004 నాటికి బీజేపీ ఓవరాల్ ఎమ్మెల్యేల సంఖ్య 1035 ఉండగా, నేటికి ఆ సంఖ్య మరింత ముందుకెళ్లింది. 2025 నాటికి బీజేపీ ఎమ్మెల్యేల సంఖ్య 1654గా ఉంది. దేశవ్యాప్త అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ ఎలా తన ఉనికిని కాపాడుకుంటూ ముందుకెళుతుందనే విషయాన్ని ఆయన వెల్లడించారు. తాము ప్రస్తుతానికి సాధించిన సంఖ్య ఏదైతే ఉందో అది బీజేపీ రాజకీయ చరిత్రలో అత్యధికమన్నారు. మున్ముందు కూడా తమ పార్టీ వికాసం ఇలానే కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారాయన. రాబోయే రెండేళ్లలో తమ పార్టీ ఎమ్మెల్యేల సంఖ్య 1800కు చేరుతుందనే ధీమా వ్యక్తం చేశారు మాలవీయ. ప్రతిపక్ష ఇండియా కూటమికి వరుస ఎన్నికల్లో ఓటములతో ఎదురు దెబ్బలు తప్పడం లేదు. ఈ తరుణంలో నాయకత్వ మార్పు అంశం మరోసారి చర్చనీయాంశమైంది.రాజ్యసభ మొత్తం సీట్ల పంపిణీ రాష్ట్రాల జనాభా ప్రకారం ఉంటుంది. ఉత్తరప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, తమిళనాడుల వంటి రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు కేటాయించబడ్డాయి. వీటిలో ఎక్కువ రాష్ట్రాల్లో బీజేపీ ప్రత్యక్షంగా లేదా కూటమిగా పరిమిత బలం కలిగి ఉండటం వల్ల పార్లమెంటు పై సభలో ప్రత్యక్ష ప్రభావం తగ్గింది.గత ఏడాది మహారాష్ట్రలో, తాజాగా బిహార్‌లో జాతీయ జనతా దళం (జేడీయూ)తో సఖ్యత ద్వారా బీజేపీ తిరిగి అధికార భాజనమైందే కాక, ఎన్డీఏ కూటమి పాలన కొనసాగుతోంది. బిహార్‌లో 16 రాజ్యసభ స్థానాలు ఉండగా, ఈసారి కూటమి కలసి పోటీ చేస్తే అన్ని సీట్లు ఎన్డీఏ ఖాతాలో వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది బీజేపీకి ఎగువ సభలో బలం పెంచే కీలక అవకాశంగా నిలుస్తుంది. కూటమి రాష్ట్రాల్లో బీజేపీకి లభించే స్థానాలు మిత్ర పక్షాలతో పంచుకోవాల్సి వస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, జనసేనలతో కూటమిగా ఉండటంతో అక్కడి సీట్లలో భాగస్వామ్యం తప్పదు. ఇదే పరిస్థితి బిహార్‌లోనూ ఉంది. ఈక్రమంలో సీట్ల సంఖ్య పెరిగినా, పార్టీకి నేరుగా లభించే వాటా పరిమితంగానే ఉంటుంది.రానున్న నెలల్లో హరియాణా, ఒడిశా రాష్ట్రాల్లో బీజేపీ స్వతంత్ర అధికారాన్ని బలోపేతం చేసింది. ఈ రాష్ట్రాల నుంచి వచ్చే సీట్లు బీజేపీ బలాన్ని రాజ్యసభలో మరింత పెంచబోతున్నాయి. రాజ్యసభలో సంఖ్యాబలం తక్కువగా ఉన్నా రాజకీయ చాతుర్యంతో బీజేపీ కీలక బిల్లులను ముందుకు తీసుకెళ్లగలిగింది. బిహార్ మార్పు, కొత్త రాష్ట్రాల్లో విస్తరణతో ఎగువ సభలో స్థిరబలం సాధించే వ్యూహం స్పష్టమవుతోంది. కానీ దక్షిణ భారతదేశంలో.. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఆ పార్టీ పరిస్థితి ఎంత మాత్రం మెరుగుపడడం లేదు. మిత్రుల సాయంతో పర్వాలేదనిపిస్తోంది. కానీ సొంతంగా ఎదగాలన్న క్రమంలో చతికల పడుతోంది. బిజెపికి మాత్రమే ఎందుకు ఈ పరిస్థితి అనేది ఒక వాదన. నాయకుల మధ్య సమన్వయ లోపమే ఈ పరిస్థితికి కారణమన్నట్టు విశ్లేషణలు ఉన్నాయి. బీహార్లో బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించడంతోపాటు ఎన్డీఏ తిరుగులేని విజయం సాధించడంతో.. తెలుగు రాష్ట్రాల్లో సరికొత్త చర్చ ప్రారంభం అయింది. తెలుగు రాష్ట్రాల్లో ఇంకెప్పుడూ సంబరాలు అని ఎక్కువమంది పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నారు. బిజెపి అభివృద్ధి అనేది ఇప్పట్లో జరిగే పనిలా కనిపించడం లేదు. ఎందుకంటే క్షేత్రస్థాయిలో ఆ పార్టీ బలం పెరగడం లేదు. దీనికి అనేక రకాల కారణాలు ఉన్నాయి. ఇక్కడ బలమైన రెండు ప్రాంతీయ పార్టీలు హవా చూపిస్తున్నాయి. వాస్తవానికి టిడిపి ఆవిర్భావ సమయానికి ఏపీలో బిజెపి ఎంట్రీ ఇచ్చింది. విశాఖలో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 1982లోనే బిజెపి విజయం సాధించింది. కానీ తరువాత సొంతంగా ఎదిగే ప్రయత్నం చేయలేదు. బిజెపి విధానాలు ఏపీ ప్రజల్లోకి బలంగా వెళ్లలేదు. జాతీయస్థాయిలో బిజెపి అవసరార్థం ఏపీలో ఉన్న రాజకీయ పొత్తులతో బిజెపిని గెలిపించాయే తప్పించి.. బిజెపి సొంతంగా ఎదిగిన దాఖలాలు మాత్రం ఏపీలో లేవు. 2019 ఎన్నికల్లో కనీసం ఆ పార్టీకి డిపాజిట్లు కూడా రాలేదు. 2024లో తెలుగుదేశం, జనసేనతో జతకట్టడంతో 8 ఎమ్మెల్యే సీట్లు, మూడు ఎంపీ సీట్లను గెలుచుకున్న బీజేపీ ప్రాతినిధ్యం పెంచుకుంది. 2029 ఎన్నికల్లో ఇదే పొత్తు కొనసాగితే పరవాలేదు కానీ.. పొత్తు లేకుంటే మాత్రం ఒక్క సీటు కూడా బిజెపి గెలిచే అవకాశం లేదు.ఏపీతో పోల్చుకుంటే తెలంగాణలో బిజెపి అభివృద్ధికి చాలా రకాల అవకాశాలు వచ్చాయి. అక్కడి ప్రజలు బిజెపిని ఆదరించారు కూడా. 2014లో రాష్ట్ర విభజన జరిగింది. అప్పటినుంచి తెలంగాణలో బిజెపి అభివృద్ధి కావడం ప్రారంభం అయింది. క్రమేపీ తన ప్రాతినిధ్యాన్ని పెంచుకుంటూ వచ్చింది. అయితే 2023లో కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ పార్టీ ఓడిపోయిన నాటి నుంచి బిజెపి ఎదగడం ప్రారంభించింది. కాంగ్రెస్ అధికారంలో ఉండగా ప్రధాన ప్రతిపక్ష పాత్రను బిజెపి పోషించింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీతో సమానంగా ఎనిమిది పార్లమెంట్ సీట్లను కైవసం చేసుకుంది. బిఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవలేదు. చాలా చోట్ల డిపాజిట్లు కూడా దక్కలేదు. ఇటువంటి పరిస్థితుల్లో బిఆర్ఎస్ స్థానంలో బిజెపి వచ్చి చేరిందని విశ్లేషణలు మొదలయ్యాయి. కానీ తెలంగాణ బిజెపిలో నేతల మధ్య సమన్వయ లోపంతో పార్టీ బలహీన పడింది. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కనీసం డిపాజిట్లు కూడా బిజెపికి రాలేదు. అదే సమయంలో కెసిఆర్ పార్టీ తన బలాన్ని పెంచుకుంది. రెండో స్థానంలో నిలిచింది. అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో తెలంగాణ బిజెపి విఫలం అయింది.ఏపీలో ఎదిగే ప్రయత్నం జరగడం లేదు. తెలంగాణలో ఎదిగిన తరువాత పార్టీ బలహీనం అవుతోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏపీలో పార్టీ అభివృద్ధి అనేది కూడా జరగదు. ఎందుకంటే కేంద్రంలో ఎన్డీఏ లో టిడిపి కీలక భాగస్వామిగా ఉంది. ఆ కారణం చేత ఏపీలో టిడిపిని కాదని బిజెపిని మరింత బలపరిచే పరిస్థితి కనిపించడం లేదు. తెలంగాణలో కెసిఆర్ పార్టీని కాపాడేందుకు బిజెపి తనను తాను తగ్గించుకుంది అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనేందుకు బిఆర్ఎస్ తో బిజెపి చేతులు కలిపిందన్న మాటలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. బిజెపికి ఓటు వేస్తే బీఆర్ఎస్ కు వేసినట్టేనని ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి జై కొట్టారు. మొత్తానికి అయితే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ ఎదగడం అన్నది ఇప్పట్లో జరిగే పని మాత్రం కాదు.

# 2047 తెలంగాణ రైజింగ్ ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నాం

**పాలసీలు ప్రకటిస్తాం**

**ఆధునిక, సమగ్ర, భవిష్యత్తుకు సిద్ధమయ్యే తెలంగాణను నిర్మిద్దాం**

**ఎస్ హెచ్ జి లు, MSME లను పెద్ద ఎత్తున ప్రోత్సహించండి**

**సంపద, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి**

**HAM ద్వారా 13 వేల కిలోమీటర్ల అంతర్గత రహదారుల నిర్మాణంతో రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రం మారుతుంది**

**47వ ఎస్ ఎల్ బి సి త్రైమాసిక సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**







2047 తెలంగాణ రైజింగ్ ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఈనెల 8, 9 తేదీల్లో నిర్వహించబోతోంది, అన్ని రకాల పాలసీలను ప్రకటిస్తామని ఈ భారీ కార్యక్రమంలో బ్యాంకర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన బేగంపేటలోని ఓ ప్రైవేటు హోటల్లో నిర్వహించిన బ్యాంకర్స్ 47వ త్రైమాసిక సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మూడు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా 13 శాతం జీడీపీ పెరుగుదల టార్గెట్ గా 2047 రోడ్ మ్యాప్ ను విడుదల చేయబోతున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం 10 శాతం చొప్పున పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన విద్యుత్తు సరఫరా లక్ష్యాన్ని సాధిస్తామని తెలిపారు. మొదటి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ఏ కార్యక్రమాలు చేసిందో వివరించాం రెండవ సంవత్సరం చేసిన కార్యక్రమాలు వివరించడంతోపాటు తెలంగాణ రాష్ట్రం పట్ల మా కల ఏంటి, ఆ కలను సాధించేందుకు ఎలాంటి ప్రణాళికలతో ముందుకు పోతున్నాం అనేది తెలంగాణ రైజింగ్ ఉత్సవంలో వివరించబోతున్నామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్డు ఔటర్ రింగ్ రోడ్డును కలుపుతూ అనేక ఇండస్ట్రియల్ కారిడార్ల నిర్మాణం, మూసి పునర్జీవనం వంటి అంశాలను వివరించి ప్రపంచవ్యాప్తంగా వస్తున్న పెట్టుబడిదారులను పెద్ద ఎత్తున ఆకర్షించబోతున్నామని తెలిపారు. హైదరాబాద్ మహానగరం తో పాటు తెలంగాణ రాష్ట్రం ప్యూహాత్మకంగా, వాతావరణం, భాష, భూమి, తక్కువ ధరలకే నైపుణ్యంతో కూడిన మానవ వనరులు, బలమైన విద్యుత్ సరఫరా వ్యవస్థ వంటి అంశాలను వివరించి పెట్టుబడిదారులను ఆకర్షించనున్నట్టు తెలిపారు. బ్యాంకర్లు కార్పొరేట్ సంస్థలతోపాటు స్వయం సహాయక సంఘాలు, సూక్ష్మ మధ్యతరహా, చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం అందించాలని డిప్యూటీ సీఎం కోరారు. ఈ రెండు రంగాలను ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉపాధి లభించడంతోపాటు సంపద సృష్టించబడుతుంది అన్నారు, తద్వారా జిడిపి పెరుగుతుంది అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యం అంశాలపై ప్రధానంగా దృష్టి సారించిందని బ్యాంకర్లు సి ఎస్ ఆర్ నిధులను చీఫ్ సెక్రటరీ మొదలు కలెక్టర్ వరకు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నీ సంప్రదించి ఈ రంగాల్లో సిఎస్ఆర్ నిధులను ఖర్చు చేయాలని సూచించారు. విద్యను ప్రోత్సహించేందుకు మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు, డిజిటలైజ్ ఎడ్యుకేషన్ అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

తెలంగాణ ఇప్పుడు కీలకమైన అభివృద్ధి దశలో ప్రవేశిస్తోంది, ఈ పరివర్తనలో బ్యాంకింగ్ రంగం ముందు వరుసలో ఉండాలని డిప్యూటీ సీఎం కోరారు.

బ్యాంకులు ఈ ఏడాది తొలి అర్థభాగంలో 49.45% ప్రాధాన్య రంగ రుణాలను సాధించాయి. క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తి 130.18%గా ఉండటం తెలంగాణ ఆర్థిక ప్రయాణంపై ఉన్న విశ్వాసాన్ని స్పష్టంగా చూపిస్తుందని తెలిపారు. ఈ వేగం ప్రోత్సాహకరం, కానీ ఇదే సమయంలో మనం మరింత ఎత్తుకు చేరే బాధ్యత కూడా మనపై ఉందని గుర్తు చేశారు.

వ్యవసాయ మౌలిక వసతుల నిధి కింద మంచి పురోగతి సాధించాం, కానీ ఇది ప్రారంభం మాత్రమే. తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నిజంగా మార్పు చేయాలంటే పంట కోత తర్వాతి మౌలిక సదుపాయాలు, ప్రాసెసింగ్ యూనిట్లు, సూక్ష్మ పంట నీరు, మరియు అనుబంధ రంగాల్లో బ్యాంకు రుణాలను మరింతగా పెంచాలి అని బ్యాంకర్లకు సూచించారు.

పంట రుణాలు సమర్థవంతంగా అందుతున్నప్పటికీ, వ్యవసాయ టర్మ్ లెండింగ్ అవసరానికి తగ్గట్లు లేదు, ఇది రైతులు ఆధునీకరించుకోవడం, వైవిధ్యం చేర్చుకోవడం, ఆత్మనిర్భర స్థాయి నుంచి సంపన్న స్థాయికి చేరడం సహాయపడదని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. ఈ లోటును బ్యాంకులు అత్యవసరంగా భర్తీ చేయాలని కోరుతున్నాను అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే పలు కీలక చర్యలు తీసుకుంది రూ. 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, రైతు భరోసా, సాగునీటి ప్రాజెక్టులు, 24x7 ఉచిత విద్యుత్. వీటికి మీ భాగస్వామ్యం కలిస్తే, మరింత ప్రతిఘటనశీలమైన, వాతావరణ మార్పులకు సిద్ధమైన వ్యవసాయ రంగాన్ని నిర్మించగలం అని డిప్యూటీ సీఎం విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

తెలంగాణలో వరి ఉత్పత్తి అద్భుతం, కానీ ఇప్పుడు పరిమాణం నుంచి విలువ వైపు అడుగులు వేయాలి. భవిష్యత్ ఆదాయాలను భద్రపరచే ఫామ్ ఆయిల్ తో పాటు ఇతర విభిన్న పంటలకు బ్యాంకులు ఎక్కువ మద్దతు ఇవ్వాలని కోరుతున్నాను అన్నారు.

మన మహిళా సంఘాల సభ్యులు కేవలం లబ్ధిదారులు మాత్రమే కాదు వారు ఇప్పుడు వ్యాపారవేత్తలుగా, సంస్థల నాయకులుగా ఎదుగుతున్నారు అని అన్నారు. అయితే కొన్ని జిల్లాల్లో ఇంకా %గా+% రుణాలు తమ పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడం లేదు, మహిళలు తమ ఆర్థిక కార్యకలాపాలను విస్తరించేందుకు ఎక్కువ పరిమితులు, వేగవంతమైన రీపీట్ ఫైనాన్స్ అందించాలి అన్నారు.

ఇందిరా మహిళా శక్తి పథకం ఒక శక్తివంతమైన వేదిక. దీనిని పూర్తిస్థాయిలో వినియోగించి మహిళా ఆధారిత ఆర్థిక మార్పును వేగవంతం చేయాలని బ్యాంకులను కోరుతున్నాను అన్నారు. ఎంఎస్ఎంఈలు తెలంగాణలో ఉపాధి మరియు ఆవిష్కరణలకు వెన్నెముకగా నిలుస్తున్నాయి. ఇప్పటివరకు ఎంఎస్ఎంఈల కోసం ఏసీపీ లక్ష్యాలలో 50.23% సాధించినప్పటికీ, వర్కింగ్ క్యాపిటల్ కొరతలు, రుణాల ప్రక్రియలో ఆలస్యం అనేక సంస్థలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి అని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు.

సీజీటీఎంఎస్ఈ, డిజిటల్ అసెస్మెంట్ పద్ధతులను మరింతగా వినియోగించి, క్లస్టర్ ఆధారిత రుణ వ్యూహాలను అనుసరించాలని కోరుతున్నాను అన్నారు.

భరోసాతో కూడిన, బలమైన ఎంఎస్ఎంఈ వ్యవస్థ వచ్చే దశాబ్దం తెలంగాణ రైజింగ్‌కు పునాది అని బ్యాంకర్లకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు.

13,000 కిలోమీటర్ల అంతర్గత రహదారుల నిర్మాణం, ఒక రూపాంతరక కార్యక్రమం ప్రస్తుతం జరుగుతోంది. ఇది రాష్ట్ర ఆర్థిక పటాన్ని సమూలంగా మారుస్తుంది అన్నారు. దీనిని బ్యాంకులు ప్రాధాన్య రంగ రుణ అవకాశంగా చూడాలని కోరుతున్నానీ డిప్యూటీ సీఎం వివరించారు.

ప్రస్తుతం మౌలిక వసతుల ఫైనాన్సింగ్‌లో పాల్గొనడం రాష్ట్ర అవసరాలకు సరిపడడం లేదు. తెలంగాణ అభివృద్ధిలో తన నేతృత్వాన్ని కొనసాగించాలంటే బ్యాంకులు ఇక్కడ మరింత బలమైన పాత్ర వహించాలి అని సూచించారు.

ఇప్పటివరకు ఆర్థిక చేర్పు విస్తరణలో చేసిన కృషిని అభినందిస్తున్నాను. అయినప్పటికీ కొన్ని లోటు పాట్లు ఉన్నాయి, ప్రధానంగా పీఎంజేడీవై ఖాతా, బీమా కవరేజ్, ఇంకా కొందరు గ్రామ పంచాయతీల్లో బీసీల లభ్యత వంటి అంశాలను వివరించారు.ఈ లోటులను వేగంగా భర్తీ చేయాలనీ డిప్యూటీ సీఎం బ్యాంకర్లను కోరారు. డిజిటల్‌గా శక్తివంతమైన, ఆర్థికంగా భద్రత కలిగిన పౌర సమాజం సమగ్రంగా, భవిష్యత్తుకు సిద్ధమైన తెలంగాణ కోసం కీలకం అని వ్యాఖ్యానించారు. డిజిటల్ పేమెంట్ వ్యవస్థల్లో ఆన్‌బోర్డింగ్‌ను వేగవంతం చేసి, చివరి మైలు డెలివరీని బలోపేతం చేయాలని కోరుతున్నాను అన్నారు.

తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు రాష్ట్రం సిద్ధమవుతోంది, మన దృష్టి, రాబోయే దశాబ్దానికిగాను రోడ్‌మ్యాప్‌ను ప్రపంచానికి పరిచయం చేయబోతున్నాం అన్నారు. గ్రామీణ పరివర్తనం, బలమైన ఎంఎస్ఎంఈ క్లస్టర్లు, అధిక విలువ కలిగిన తయారీ, డిజిటల్ పరిపాలన, గ్రీన్ గ్రోత్ ఇవి తదుపరి దశకు దారితీసే రంగాలు అని డిప్యూటీ సీఎం వివరించారు.

దీనికోసం బ్యాంకులు లావాదేవీ విధానం నుంచి రూపాంతరక భాగస్వామ్యం వైపు మారాలి. తెలంగాణ స్థిరత్వం, ఆశయం, అవకాశాలను అందిస్తోంది అని వివరించారు. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే

ఈ ఆశయానికి తగినంత ధైర్యవంతమైన క్రెడిట్ విస్తరణ, నవీన ఆర్థిక పరిష్కారాలతో మనం సిద్ధంగా ఉన్నామా అనేది ప్రధానం అన్నారు.

ఆత్మవిశ్వాసం, సమిష్టి కర్తవ్యంతో ఒక ఆధునిక, సమగ్ర, భవిష్యత్ సిద్ధ తెలంగాణను నిర్మిద్దాం అని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు.

తదుపరి దశాబ్దాన్ని తెలంగాణ చరిత్రలో అత్యంత రూపాంతరక కాలంగా మలుద్దాం అన్నారు.

## పత్తి రైతులను రక్షించండి: కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ

పెద్దపల్లి ఎంపీ శ్రీ గడ్డం వంశీ కృష్ణ గారు తెలంగాణ పత్తి రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లారు. 2025%-%26 పత్తి కొనుగోలు సీజన్ నేపథ్యంలో, కేంద్ర టెక్స్టైల్స్ యూనియన్ మంత్రి శ్రీ గిరిరాజ్ సింగ్ జీ గారికి ఎంపీ గారు అధికారిక లేఖ పంపి పలు కీలక సూచనలు చేశారు.

సీసీఐ ప్రతిపాదించినట్టు రాష్ట్ర సగటు పత్తి దిగుబడిని 11.74 క్వింటాళ్ల నుండి 7 క్వింటాళ్లకు తగ్గించడం తప్పు నిర్ణయం అని ఎంపీ గారు పేర్కొన్నారు. ఈ అంచనా రాష్ట్రంలోని 33 జిల్లా కలెక్టర్లు మరియు వ్యవసాయ శాఖ డైరెక్టర్ సమర్పించిన ధృవీకరించిన డేటాకి విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు.ఈ సీజన్‌లో ఇప్పటి వరకు మొత్తం 6,680 ఎంఎటిలు పత్తి కొనుగోలు కాగా, 3,175 మంది రైతులు లబ్ధి పొందారు. పత్తి కొనుగోలు మొత్తం విలువ ?52.25 కోట్లు, అందులో ?15.04 కోట్లు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమయ్యాయి.



ఇవ్వటికే ... విభజన సమస్య, వాతావరణం ... కారణంగా నష్టపోయిన రైతుల పరిస్థితి మరింత దెబ్బతింటుందని, దిగుబడి అంచనాలను తగ్గించే నిర్ణయాన్ని పునర్విమర్శించాలని ఎంపీ వంశీ కృష్ణ కోరారు. అదేవిధంగా, పత్తి మిల్లర్లు %c% ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సూచించిన మాయిశ్చర్ నార్మ్స్, %a1/a%2 విభజన సమస్య, స్టాట్ బుకింగ్ కష్టాలు, జిన్నింగ్ మిల్లుల కార్యకలాపాల సమస్యలు వంటి అంశాలను కూడా కేంద్రం దృష్టికి తీసుకువెళ్లారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సానుకూల చర్యలను ఎంపీ ప్రశంసించారు. టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్, 176 మార్కెట్ యార్డుల్లో ప్రత్యేక సహాయ కేంద్రాలు, సీసీఐతో కలిసి జిన్నింగ్ మిల్లుల మ్యాపింగ్, అవగాహన కార్యక్రమాలు రైతులకు మేలు చేస్తాయని తెలిపారు.

ఎంపీ వంశీ కృష్ణ ప్రధాన డిమాండ్లు:

1. రాష్ట్ర సగటు పత్తి దిగుబడి 11.74 క్వింటాళ్లుగా కొనసాగించాలి
2. మాయిశ్చర్ పరిమితిని 20% వరకు సడలించాలి
3. మిల్లర్లు %c% ట్రేడర్స్ అసోసియేషన్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

ఈ చర్యలతోనే రైతులకు న్యాయమైన ధరలు మరియు సాఫీ కొనుగోలు ప్రక్రియ సాధ్యమవుతుందని ఎంపీ గడ్డం వంశీ కృష్ణ స్పష్టం చేశారు.

# మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచిన రేవంత్ రెడ్డి

**కోటి మహిళలను కోటీశ్వరులుగ చేసే ప్రభుత్వ సంకల్పానికి మరో ముందడుగు**

**"దేశంలోనే తొలిసారి ప్రతి మహిళా సంఘానికి ఒక్కో బస్సు"**

**"ఒక్కో బస్సుకు నెలకు 69,000 అద్దె మహిళా సంఘాలకు స్థిర ఆదాయం హామీ"**

**"మహిళలకు ఉచిత ప్రయాణం నుంచి బస్సు ఓనర్‌షిప్ వరకు - తెలంగాణ ప్రభుత్వ దూరదృష్టి**



తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ కొలువు తీరిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలకు శ్రీకారం చుట్టింది. అందులో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహాయం పరిమితి పెంపు ఒకటి కాగా రెండవది మహిళలకు మేలు చేసే మహాలక్ష్మి పథకం. మహాలక్ష్మి పథకం ద్వారా ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి మహిళా సాధికారత దిశగా తొలి అడుగు వేసింది. తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో మహిళలభాగస్వామ్యం పెంచడానికి అనేక కార్యక్రమాలను ప్రారంభించింది.

ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి, ఆర్థికంగా నిలదొక్కుకునేలా పలు పథకాలను అమలు చేస్తున్నది. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరురాలను చేయాలనే సంకల్పంతో స్వయం సహాయక సంఘాలకు విరివిగా రుణాలను అందిస్తోంది.

క్రమశిక్షణకు, నమ్మకానికి ప్రతీకలుగా నిలిచిన మహిళా సంఘాలకు ఒకపక్క రుణాలను అందిస్తూ వారి ఆర్థిక స్వావలంబన కోసం పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ యూనిట్ల ఏర్పాటుతోపాటు మండల మహిళా సమాఖ్యల ఆదాయం పెంపు కోసం SERP ద్వారా దేశంలోనే మొదటి సారిగా 600 బస్సులు కొనుగోలు చేసి TGSRTC కి అద్దెకి ఇచ్చేలా పథకాన్ని రూపొందించింది. మహిళా సంఘాలు తీసుకునే రుణాలకు ప్రభుత్వం గ్యారెంటీని అందిస్తుంది.

ఈ పథకం అమలుకు TGSRTC మరియుసెర్ప్ (SERP) ల మధ్య ఒప్పందం కుదుర్చుకున్నాయి.దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రజా రవాణాలోస్వయం సహాయక సంఘాలు కీలకపాత్ర పోషించడంలో ముందడుగు పడింది. మొదటి దశలో సెర్ప్ (SERP) ఐడెంటిఫై చేసిన 17 జిల్లాలలోని 151 మండల మహిళా సమాఖ్యలను ఒక్కొక్కటి చొప్పున 151 బస్సులు కొనుగోలుకు ఆర్థిక సహాయం అందించింది.

రెండవ దశలో 449 బస్సులను కొనుగోలు చేస్తారు. ఒక్కొక్క బస్సుకు 36 లక్షల వ్యయం కాగా అందులో 6లక్షలను మండల మహిళా సమాఖ్య తన సొంత నిధులను ఖర్చు చేస్తుంది. మిగతా 30 లక్షలను కమ్యూనిటీ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ గా అందించారు. TGSRTC ప్రతి బస్సుకు నెలకు రూ.69,648 అద్దెని చెల్లిస్తుంది. ఇందులో రూ.19,648ఆపరేషన్ ఎక్స్పెండీచర్ గా ఖర్చు చేసుకొంటున్నారు.మిగతా 50 వేలను రుణ వాయిదాగా చెల్లిస్తుంది.ఇప్పటివరకు TGSRTC పథకంతో మహిళా సంఘాలు లాభాలు గడిస్తున్నాయి.TGSRTC ఇప్పటివరకు 151 మహిళా సమాఖ్యలకు అయిదు కోట్లకు పైగా నిధులను విడుదల చేసింది.

మహాలక్ష్మి పథకం ద్వారా బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికుల సంఖ్య పెరిగింది. TGSRTC కి మహిళా సంఘాలు బస్సులను అద్దెకిచ్చే పథకంతో గ్రామీణ ప్రాంతాలకు మరిన్ని బస్సులు అందుబాటులోకి వచ్చాయి. గతంలో ప్రైవేటు వ్యక్తుల బస్సులను ఆర్టీసీ అద్దెకు తీసుకొని నిర్వహించేది.నేడు మహిళా సంఘాలు RTC కి అద్దె బస్సులను అందజేస్తున్నాయి. ఈ పథకం మహిళా సాధికారతకు, సామాజిక భద్రతకు అండగా నిలుస్తుంది.వారికి స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుంది.

ప్రజా ప్రభుత్వ అమలు చేస్తున్న వినూత్న పథకాలతో రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా మరింత బలోపేతం అవుతున్నారు. వివిధ రంగాలలో రాణించి తమ ప్రతిభను చాటుకుంటున్నారు. ప్రభుత్వంఅందించిన సహకారంతో ముందడుగు వేస్తున్నారు.





అయిదు వాయిదాలు విడుదల చేసింది.

మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఏ రేవంత్ రెడ్డి గారి చేతుల మీదగా ప్రారంభమైన ఈ

మహిళలకు ఉచిత బస్సు సౌకర్యమే కాక ఆ బస్సులకు ఓనర్లను చేయడం చాలా సంతోషకరమైన విషయం బస్సుల పైన ఇందిరా మహిళా శక్తి మండల సమైక్య పేరు



చూసినప్పుడల్లా అది మా బస్సు అనే భావం ఆ బస్సుకు మేము ఓనర్లము అనే భావం మాకు చాలా గౌరవంగా అనిపిస్తుంది.

దీనికిగాను మా మంత్రి సీతక్క కి మరియు ముఖ్యమంత్రి గారికి మా మండల సమైక్య మహిళలందరి తరఫున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

ఇవ్వడం వలన నెలకి 69 వేల రూపాయలు ప్రతి నెల అద్దె ఛార్జీలు రావడం జరుగుతుంది.ఈ విధంగా ఏడు సంవత్సరాలు మా మండల సమైక్య కి ఆదాయం రావడం జరుగుతుంది. ఇలా మా మండల సమైక్యకి ప్రతి నెల ఆదాయం వచ్చే విధంగా కార్యక్రమాన్ని రూపకల్పన చేసి మాకు సహకరించిన అధికారులకు కృతజ్ఞత తెలియజేస్తూ






<u>పి. పద్మ,</u>
<u>మండల సమాఖ్య అధ్యక్షురాలు,</u>
<u>ఏటూరునాగారం మండలం.</u>
ములుగు జిల్లా.

మా మండల సమైక్య ద్వారా ఆర్టీసీకి బస్సు అద్దెకు

మమ్మల్ని ఆఫీసర్ బస్సు ఓనర్ లను చేసిన మా గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కి మరియు ముఖ్యమంత్రి కి మహిళలందరి తరఫున ధన్యవాదాలు తెలియజేసు కుంటున్నాను.

# రైతులకు రేవంత్ రెడ్డి పై నమ్మకం లేక దళారులకు అమ్ముకుంటున్నారు

## కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో మాజీ మంత్రి హరీష్ రావు



కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో మాజీ మంత్రి హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ..

నెల్లికుదురు గ్రామం నుండి వచ్చిన రైతు గగులోత్ మీనా 2,525 రూపాయలకు వడ్లు దళారులకు అమ్ముకున్నానని వాపోయారు.

రేవంత్ రెడ్డి బోనస్ ఇస్తాడు కదా అంటే పోయిన యాసంగికి బోనస్ ఇవ్వలేదు కాబట్టే ప్రైవేట్లో అమ్ముకున్న అని ఆ రైతు చెప్పాడు.

బుక్య రామకోటి అనే మరో రైతు గొట్లగూడ తండా. 2,581 రూపాయలకు వడ్లు అమ్మానని చెప్పాడు.

యూరియా బస్తా దొరకక 1500 రూపాయలకు ఒక బస్తా చొప్పున మూడు బస్తాలు కొనుక్కున్నానని చెప్పాడు.

300 రూపాయలకు సంచి బ దలు బ్లాక్లో 1500కు ఒక సంచి చొప్పున మూడు సంచులు కొనాల్సి వచ్చిందని వాపోయారు.

వరంగల్ తర్వాత అతిపెద్ద మార్కెట్ కేసముద్రం మార్కెట్. ఇవాల్టికి కూడా ప్రభుత్వ కొనుగోలు కేంద్రం ప్రారంభం కాలేదు.

ఇక్కడ వడ్లన్నీ దళారుల పాలవుతున్నాయి.

ప్రభుత్వం మద్దతు ధరకు కొని ఉంటే 2,800 రూపాయలు రావాలి.

మరో రైతు వెంకన్న 2,400కు సన్న రకం వడ్లను దళారులకు అమ్ముకున్నానని చెప్పాడు.

400 రూపాయలు క్వింటాలపై ఒక రైతు నష్టపోతున్నాడు.

రేవంత్ రెడ్డి . జూబ్లీహిల్స్ ప్యాలెస్ వదిలి వ్యవసాయ మార్కెట్లకు రండి.

ఇక్కడ రైతుల కన్నీళ్లు, వాళ్ళ కష్టాలు మీకు అర్థమవుతాయి.

రైతులకు రేవంత్ రెడ్డి పై నమ్మకం లేక దళారులకు అమ్ముకుంటున్నారు.

మరొక రైతు గుగులోతు తేజ యూరియా దొరకలేదని 20: 20 తెచ్చి వేసాను అని చెప్పాడు.

1150 రూపాయలకు ఒక సంచి 20-20 తెచ్చి వేసాను అని అన్నాడు.

గూగులోతు తేజ అనే రైతు కూడా 2,311 రూపాయలకు క్వింటల్ చొప్పున వడ్లు అమ్ముకున్నాడు.

బోడ హలియా అనే మరో రైతు పది రోజుల కిందట మక్కలు కేసముద్రం మార్కెట్ కి తెచ్చి ఇక్కడే ఉన్నానని తన ఆవేదనను వెల్లబుచ్చారు.

బానోతు యాకోబు మక్కలు మార్కెడ్ కు అమ్మి 15 రోజులు అవుతున్నా డబ్బులు పడలేదని ఆవేదన చెందుతున్నాడు.

రాష్ట్రంలో ఇంకా 2000 వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు.

కేసముద్రం మార్కెట్ యార్డ్ లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

ఉన్న వడ్లకు 1400 కోట్ల బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

ప్రభుత్వం కొనుగోలు చేసిన మక్కకు ఒక రూపాయి కూడా ప్రభుత్వం చెల్లించలేదు. తక్షణమే వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం.

పోయిన యాసంగికి సంబంధించిన బోనస్ 1100 కోట్లు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా.

రైతుబంధు ఇవ్వలేదు. రుణమాఫీ పూర్తి చేయలేదు, పంట బీమా లేదు. కరెంటు లేదు. నీళ్లు లేవు.

కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నామని, రోజుల తరబడి ఇక్కడే వేచి ఉంటున్నా కనీస సౌకర్యాలు లేవని వారు బాధపడుతున్నారు.

పత్తి రైతుల గురించి ప్రతిపక్షం కదిలినంకనే ప్రభుత్వానికి చలనం వచ్చింది.

ఈరోజు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హడావిడిగా జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులతో మీటింగ్ పెట్టి సమస్య పరిష్కరించి రేపటి నుంచి పత్తి కొంటామని అన్నారు.

ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కదులుతే తప్ప అధికార పార్టీలో కదలిక రాలేదు.

బీఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షంగా రైతుల పక్షాన పోరాడుతుంది కాబట్టే కాంగ్రెస్ కి కదలిక వచ్చింది.

బీఆర్ఎస్ కొట్లాడింది కాబట్టే జూబ్లీహిల్స్ ఎన్నికల ముందు మైనార్టీకి మంత్రి పదవి ఇచ్చారు.

వరదలో వల్ల జిల్లాలో అనేక రోడ్లు తెగిపోయాయి.

మహబూబాబాద్ సీతారామ తండాలో కొత్త ఇండ్లు కట్టిస్తామని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పాడు.

ఇప్పటివరకు ఒక ఇల్లు కట్టలేదు. తెగిపోయిన రోడ్లకు మరమ్మతులు చేయలేదు.

మహబూబాబాద్ లో కాంగ్రెస్ నాయకులు ఇసుక మాఫియాకి తెగబడ్డారు.

బీఆర్ఎస్ ఉన్నప్పుడు 1000 రూపాయలకు ఉన్న టన్ను ఇసుక ఈరోజు 3 వేలకు కాంగ్రెస్ పెంచింది.

అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటకు ఎకరానికి 10,000 ఇస్తానని వరంగల్ జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి చెప్పాడు.

పంటల బీమా అమలు చేస్తామన్న వరంగల్ డిక్లరేషన్ హామీ ఏమైంది రేవంత్ రెడ్డి?

అకాల వర్షాల కారణంగా పంట దెబ్బతిన్న రైతులకు వెంటనే నష్టపరిహారం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

దయాకర్ రావు గారు, రెడ్యా నాయక్ గారు కోరినందుకు మహబూబాబాద్ లో వంద పడకల ప్రభుత్వాసుపత్రిని బీఆర్ఎస్ సమయంలో మంజూరు చేశారు.

కాంగ్రెస్ పాలనలో వాటి పురోగతి లేదు.

రేవంత్ రెడ్డి డోర్నకల్ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం కొబ్బరికాయ కొట్టారు. ఇప్పటివరకు ఇటుక కట్టింది లేదు మట్టి తవ్వింది లేదు.

బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన మన ఊరు మన బడి కింద ఇక్కడ పాఠశాలలను డిజిటల్ పాఠశాలలుగా మార్చాము.

ఈరోజు ప్రభుత్వ పాఠశాలలను రేవంత్ రెడ్డి నిర్వీర్యం చేస్తున్నారు.

రేవంత్ రెడ్డి పాలనలలో 67000 మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గారు.

వైద్యం అటకెక్కింది రైతులకు యూరియా దొరకదు గుంతలు లేని రోడ్డు లేదు.

రాష్ట్రంలో ఎక్కడైనా ఒక గుంత లేకుండా రోడ్డు ఉందా మంత్రి వెంకట్ రెడ్డి

మల్యాలలో వెంటనే హార్టికల్చర్ కాలేజీ పనులను ప్రారంభించాలి. హార్టికల్చర్ కాలేజీని తరలించే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోం అని హెచ్చరిస్తున్నాం.

కనీసం మున్సిపల్ బిల్డింగులను పూర్తిచేసే పరిస్థితి లేదు. ఈ ప్రభుత్వంలో లంబాడీలకు మంత్రి పదవి లేదు. డిప్యూటీ స్పీకర్ పదవి లేదు.

అసెంబ్లీ పెట్టే దమ్ము లేదు. రేవంత్ రెడ్డికి ప్రతిపక్షాలు ప్రశ్నిస్తాయేమో అని అసెంబ్లీ పెట్టే ధైర్యం లేదు.

అసెంబ్లీ పెట్టి డిప్యూటీ స్పీకర్ ని ఎన్నిక చేసే ధైర్యం రేవంత్ రెడ్డికి లేదు.

ప్రతిపక్షాలు నిలదీస్తాయి అని భయపడి అసెంబ్లీ పెట్టడం లేదా రేవంత్ రెడ్డి ?

తక్షణమే అసెంబ్లీ సమావేశాలు పెట్టండి. డిప్యూటీ స్పీకర్ ఎన్నిక పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

వెంటనేగిరిజనులకు, లంబాడీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం.

కేసీఆర్ గారు బంజారాహిల్స్ లో బంజారా భవన్, కొమురం భీమ్ భవన్ కట్టి గిరిజనులను లంబాడీలను గౌరవించుకున్నారు.

వెంటనే మక్కలు, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని, వెంటనే పంటలు కొనుగోలు చేయాలని, పత్తి రైతులకు అన్యాయం చేయకూడదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా.

## లారీని ఢీ కొన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు

నందిగామ శివారు అనాసాగరం బైపాస్ వద్ద లారీని ఓవర్టేక్ చేసిన కావేరి ట్రావెల్స్ బస్సు ఆదే లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో నలుగురికి తీవ్ర గాయాలు కాగా మిగిలిన వారికి స్వల్ప గాయాలు అయ్యాయి. హైదరాబాద్ నుండి విజయవాడ వైపు కావేరి ట్రావెల్స్ బస్సు, లారీ వస్తున్నాయి. బస్సులో 20 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు.. వెంటనే క్షతగాత్రులను నందిగామ ప్రభుత్వ హాస్పిటల్ కి హైవే మొబైల్ సిబ్బంది తరలించారు.

## వరి కోత మిషన్ లో పడి రైతు మృతి

వనపర్తి ప్రమాదవశాత్తు వరి కోత మిషన్ లో పడి రైతు మృతి చెందినట్లు ఎస్సై శివ కుమార్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం వనపర్తి మండలం అంకూర్ గ్రామానికి చెందిన రాకాసి శ్రీనివాస్ రెడ్డి (45) పెద్దమందడి మండల శివారులోని తన వ్యవసాయ పొలంలో వరి కోత మిషన్ తో వరి కోస్తుండగా ప్రమాదవశాత్తు మిషన్ లో పడి అక్కడికక్కడే మృతి చెందాడని ఆయన తెలిపారు.

# వంగవీటి ఫ్యామిలీకి కాపు కాస్తారా...

కాకినాడ, నవంబర్ 18, ఏపీ రాజకీయాల్లో కాపులు ఎప్పుడు ప్రత్యేక స్థానమే. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి వారి ప్రస్తావన ప్రత్యేకంగా ఉంటుంది. వారి ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ ప్రకటనలు కూడా వస్తాయి. ఎందుకంటే ఏపీలో సంఖ్యా బలంగా కాపులు అధికం కాబట్టి. అందుకే వారిపై ప్రభావం చూపే ఏ అవకాశాన్ని రాజకీయ పార్టీలు విడుచుకోవు. కాపులు ఏ పార్టీకి వెన్నుదన్నుగా ఉంటే ఆ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం. చాలా సందర్భాల్లో కూడా ఇది చూసాం. మిగతా సామాజిక వర్గాలకు భిన్నంగా ఉంటుంది కాపుల వైఖరి. సీఎం వంటి పోస్టులు దక్కలేదన్న ఆందోళన, ఆవేదన ఆ సామాజిక వర్గంలో ఉంది. అయితే దానిని కొంతవరకు నెరవేర్చారు పవన్ కళ్యాణ్. ఏపీ రాజకీయాల్లో తనకంటూ ఒక ముద్ర చాటుకొని డిప్యూటీ సీఎం హోదా వరకు వెళ్లారు. ఈ రాష్ట్రానికి ఏకైక డిప్యూటీ సీఎం గా ఉంటూ చంద్రబాబుతో సమానంగా తన పవర్ను వాడుతున్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ టిడిపి తో కలిసి వెళ్తారు. బిజెపిని కలుపుకొని పోటీ చేస్తారు. దీంతో కాపు సామాజిక వర్గం కూటమి వైపు తప్పకుండా ఉంటుంది. అయితే దానికి విరుగుడు చర్యలుగా జగన్మోహన్ రెడ్డి దిగ్గజ కాపు నేతల కుటుంబాలను తన వైపు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా వంగవీటి మోహన్ రంగ కుమార్తె ఆశా కిరణ్ రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఆమె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ప్రచారం ప్రారంభం అయింది. కాపులు అంటే ముందుగా గుర్తొచ్చే పేరు ముద్రగడ పద్మనాభం. ఎందుకంటే ఆయన రాజకీయ నాయకుడిగానే కాకుండా కాపు రిజర్వేషన్ ఉద్యమ నేతగా గుర్తింపు పొందారు. కాపులకు రాజకీయంగా ప్రాతినిధ్యం దక్కడంతో పాటు రిజర్వేషన్లు సైతం కల్పించాలని పోరాడారు. ఈ క్రమంలో ఆయన పోరాటం పక్కకు వెళ్ళింది. ఇప్పుడు ప్రత్యేక పరిస్థితుల్లో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి గా చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని ప్రకటించారు. అయితే కాపుల్లో ముద్రగడ పద్మనాభం ప్రభావం క్రమేపి తగ్గింది అన్నది వాస్తవం. ఎందుకంటే 2024 ఎన్నికల్లో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపడమే కాదు.. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ను ఓడిస్తానని శపథం చేశారు. పవన్ ఓడిపోకుంటే తాను పేరు మార్చుకుంటానని కూడా ప్రకటించారు. వైసీపీ దారుణంగా ఓడిపోవడంతో తన పేరు మార్చుకున్నారు. ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో రాజకీయాల్లో యాక్టివ్ తగ్గించారు. అయితే ముద్రగడ ప్రయోగం విఫలం కావడంతో జగన్మోహన్ రెడ్డిపునరాలోచనలో పడ్డారు. టిడిపిలో ఉన్న వంగవీటి మోహన్ రంగా కుమారుడు రాధాకృష్ణను వైసీపీలోకి రప్పించేందుకు ప్రయత్నించాడు. అవి వర్క్ అవుట్ కాకపోయేసరికి మోహన్ రంగ కుమార్తె ఆశాకిరణ్ వైపు చూసినట్లు తెలుస్తోంది. రాజకీయంగా సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ సీటును కానీ.. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో వంగవీటి కుటుంబ అవసరం జగన్మోహన్ రెడ్డికి ఉంది. అందుకే ఈ ఓపెన్ ఆఫర్ చేసినట్లు సమాచారం. అయితే ప్రస్తుతానికి రంగా రాధా మిత్రమండలి ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టి.. 2029 ఎన్నికలకు ముందు వైసీపీలో చేరాలని అంగీకారం కుదిరినట్లు సమాచారం. ఇప్పుడున్న పరిస్థితుల్లో కాపు సామాజిక వర్గం మద్దతు జగన్మోహన్ రెడ్డికి చాలా అవసరం. ఎందుకంటే కాపులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ను తమ ఐకానిక్ లీడర్ గా భావిస్తున్నారు. పవన్ కళ్యాణ్ లో తమ సామాజిక వర్గ విజయాన్ని చూసుకుంటున్నారు. 2019 నుంచి 2024 మధ్య వైసీపీ పాలనలో తమకు ఎదురైన పరిణామాలు కాపు సామాజిక వర్గానికి తెలుసు. అందుకే జగన్ ప్రయత్నాలు వర్క్ అవుట్ అయ్యే అవకాశం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు కానీ వంగవీటి మోహన్ రంగ కుమార్తె ఆశాకిరణ్ వైసీపీలో చేరితే మాత్రం అది కుటుంబాన్ని చీల్చినట్టే. వంగవీటి కుటుంబాన్ని చీల్చడం ద్వారా కొత్త విమర్శను ఆయన ఎదుర్కోవడం ఖాయం. చూడాలి మరి ఏం జరుగుతుందో..?

# మళ్లీ తెరపైకి విశాఖ స్టీల్ ప్లాంట్

విశాఖపట్టణం, నవంబర్ 18,విశాఖ స్టీల్ ప్లాంట్ వ్యవహారం మరోసారి హాట్ టాపిక్ అవుతోంది. పనిచేస్తున్న ఉద్యోగుల విషయంలో టార్గెట్లు ఇచ్చింది యాజమాన్యం. చెప్పిన పనికి, ఆదేశించిన లక్ష్యానికి మేరకు జీతాల చెల్లింపు ఉంటుందని తేల్చి చెప్పింది. ఒక విధంగా చెప్పాలంటే ప్రైవేట్ సంస్థల ఫార్ములాను తెరపైకి తెచ్చింది. దీనిపై స్టీల్ ప్లాంట్ ఉద్యోగ సంఘాలు మండిపడుతున్నాయి. ఇది ప్రైవేటీకరణకు ఉద్దేశించిన నిర్ణయమని తప్పుపడుతున్నాయి. అయితే అందులో తప్పేముందని.. ఉత్పత్తి పెరగాలంటే ప్రతి ఉద్యోగి పని చేయాల్సి ఉంటుందని తేల్చి చెప్పినట్లు అయింది. ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు స్టీల్ ప్లాంట్ ఉద్యోగులపై అసహనం వ్యక్తం చేసినట్లు ప్రచారం నడిచింది. ఇప్పుడు ఉత్పత్తి పెంపునకు సంబంధించి లక్ష్యాలు విధించడం సైతం అనుమానాలకు తావిస్తోంది. అయితే ఇది కంపెనీ వృద్ధి కోసమేనని.. స్టీల్ ప్లాంట్ ఉన్న పరిస్థితిని అధిగమించేందుకేనని విశ్లేషణలు వస్తున్నాయి. అయితే ఇప్పటివరకు విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో అనేక ప్రయోగాలు చేసింది యాజమాన్యం. అయితే ఉత్పత్తి పెరగకపోవడానికి మానవ తప్పిదాలు ఉన్నాయని భావించి ఈ లక్ష్యాలను విధించినట్లు తెలుస్తోంది.ప్రపంచంలోనే విశాఖ స్టీల్ ప్లాంట్ చాలా గుర్తింపు ఉంది.. ఇక్కడ స్టీల్ నాణ్యమైనదిగా గుర్తించి ఎక్కువగా అమ్మకాలు జరుగుతుంటాయి. అమ్మకాలకు తగ్గట్టు ఇక్కడ ఉత్పత్తి జరగడం లేదు. కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసిన ఉత్పత్తి పెరగడం లేదు. ఎన్నో రకాల ఉత్పత్తి ప్రయోగాలు చేస్తున్న ఫలితం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో యాజమాన్యం ఉద్యోగులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఉత్పత్తి పెంపుదలకు సంబంధించి లక్ష్యాలను విధించింది. అయితే దీనిని వ్యతిరేకిస్తున్నాయి ఉద్యోగ సంఘాలు. కానీ కేంద్ర ప్రభుత్వ ఆలోచన వేరేలా ఉంది.కేంద్రంలో మోదీ నేతృత్వంలోని బిజెపి అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు అవుతోంది. దేశంలో ప్రైవేటు స్టీల్ ప్లాంట్లకు గనుల కేటాయింపు జరుగుతోంది. కానీ విశాఖ స్టీల్ ప్లాంట్ కు గనుల కేటాయింపు జరగకపోవడంపై ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ విషయంలో ప్రభుత్వ వాదన వేరేలా ఉంది. సమయానుకూలంగా స్టీల్ ఉత్పత్తులు ఇవ్వలేకపోతున్నామని.. ఇప్పుడు పని చేస్తున్న వారిలో కాంట్రాక్టు సిబ్బంది మాత్రమే మెరుగైన సేవలందిస్తున్నారని.. శాశ్వత ఉద్యోగులు సక్రమంగా పనిచేయడం లేదని.. వారు పనిచేస్తే ఉత్పత్తి ఎక్కడికో వెళ్లేదని కేంద్ర ప్రభుత్వం వాదిస్తోంది.

అందుకే పనిచేసి విశాఖ స్టీల్ ప్లాంట్ ను నిలబెట్టుకోవాలని ఉద్యోగులకు సూచిస్తుంది. అయితే సొంత గనులు లేకుండా అభివృద్ధి ఎలా అని కార్మికులు, ఉద్యోగులు ప్రశ్నిస్తుండగా.. ఉన్న వనరులతోనే ఉత్పత్తి అందించలేకపోతున్నారని.. కనులు కేటాయిస్తే ఏం చేస్తారులే అన్నట్టు మాట్లాడుతోంది కేంద్ర ప్రభుత్వం. మొత్తానికి అయితే విశాఖ స్టీల్ ప్లాంట్ అంశం ఎప్పుడు వార్తల్లో నిలిచేదే..!

# పరాకాష్టకు చేరిన ప్రతీకారం...

న్యూఢిల్లీ నవంబర్ 18, మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా కు బంగ్లాదేశ్ కోర్టు మరణశిక్ష విధించింది. అక్కడ జరిగిన అల్లర్లకు హసీనా ప్రధాన కారణమని భావిస్తూ కోర్టు ఈ శిక్ష విధించింది. అంతేకాదు భారతదేశంలో తలదాచుకున్న ఆమెను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం కోరింది. సోమవారం జరిగిన ఈ పరిణామాలు ఒక్కసారిగా చర్చకు దారి తీసాయి.

వాస్తవానికి గత ఆగస్టు నుంచి హసీనా మన దేశంలో ఉంటున్నారు.. ఇంగ్లాండ్ దేశానికి శరణార్థిగా వెళ్లడానికి ఆమె దరఖాస్తు చేసుకున్నారు. అయినప్పటికీ అక్కడి ప్రభుత్వం ఒప్పుకోవడం లేదు. దీంతో ఆమె భారత దేశంలోనే ఉండిపోవాల్సి వస్తోంది.ప్రస్తుతం బంగ్లాదేశ్ లో విపరీతంగా అల్లర్లు చోటుచేసుకుంటున్నాయి. తాత్కాలిక యూనస్ ప్రభుత్వం మీద అక్కడి ప్రజలతో నమ్మకం పోయింది.. అక్కడి పోలీసులకు విస్తృతమైన అధికారాలు ఇవ్వడం ప్రజలకు నచ్చడం లేదు. దీనికి తోడు అవినీతి పెరిగిపోయింది.. అంతర్జాతీయ నోబెల్ బహుమతి సాధించిన యూనస్ పరిపాలన విషయంలో ఆ స్థాయిలో పట్టు సాధించలేకపోతున్నారు. దీంతో ప్రజలకు ఉన్న ఆశలు అడియాసలు అవుతున్నాయి. అక్కడి ప్రజలు వీధులలోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా హింసాత్మక ఘటనలకు పాల్పడుతున్నారు. పాలనలో వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి యూనస్ ప్రభుత్వం చేయని పని అంటూ లేదు. అమెరికా చేతిలో కీలుబొమ్మగా మారిపోయిన బంగ్లాదేశ్.. పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తోంది. ముఖ్యంగా అమెరికాకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటోంది. అయితే ఇది అక్కడి ప్రజలకు ఏమాత్రం నచ్చడం లేదు. దీంతో హసీనా ప్రస్తావన మళ్ళీ అక్కడ వస్తోంది.

ఆమె ఎక్కడ జనాల్లో సానుభూతి పెంచుకుంటారేమోనని.. ప్రజలకు ఆమె వైపు దృష్టి మరలుతుందోనని భావించి.. యునస్ ప్రభుత్వం హసీనాకు వ్యతిరేకంగా అభియోగాలను మోపిందని.. కోర్టులో ప్రభుత్వం తరఫున బలంగా వాదించిందని.. దీంతో కోర్టు కూడా ఆమెకు మరణశిక్ష విధించిందని అంతర్జాతీయ మీడియా ద్వారా తెలుస్తోంది.హసీనా మన దేశంలో ఉండడం బంగ్లాదేశ్ ప్రభుత్వానికి ఏమాత్రం నచ్చడం లేదు. పైగా ఇప్పుడు బంగ్లాదేశ్ అమెరికా కు అనుకూలంగా మారిపోయింది. ఈ నేపథ్యంలో కొంతకాలంగా భారత్ అమెరికాకు దూరంగా జరగడం మొదలుపెట్టింది. ఈ పరిణామాలను దృష్టిలో పెట్టుకున్న అక్కడి తాత్కాలిక ప్రభుత్వం అమెరికా మెప్పును మరింత పొందడానికి రకరకాలుగా ప్రయత్నాలు చేస్తోంది.. ఈ క్రమంలోనే హసీనా కు మరణశిక్ష విధించేలా అక్కడి ప్రభుత్వం పావులు కదిపినట్టు వార్తలు వస్తున్నాయి. హసీనాకు మరణశిక్ష విధించిన తర్వాత ఆమెను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం కోరింది. అయితే బంగ్లాదేశ్ విన్నపాన్ని భారత్ తిరస్కరించింది.

బంగ్లాదేశ్లో ప్రజాస్వామ్యం, శాంతి, సామరస్యం ఏర్పాటుకు తాము కృషి చేస్తామని.. హసీనాను అప్పగించే విషయంలో తాము తొందరపాటు నిర్ణయం తీసుకోబోమని భారత్ స్పష్టం చేసింది. మరోవైపు 1967లో హసీనాకు సరిగా నవంబర్ 17న వివాహం జరిగింది. అదేరోజు బంగ్లాదేశ్ కోర్టు ఆమెకు మరణశిక్ష విధించడం విశేషం. అయితే ఇందులో కుట్ర కోణం ఉందని.. కావాలని ఇలా చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# వారణాసి మూవీ చిన్న మస్తాదేవి...

## దశమహావిద్యలలో ప్రస్తావన

హైదరాబాద్, నవంబర్ 18, దర్శక ధీరుడు రాజమౌళి సూపర్ స్టార్ మహేష్ బాబు కలయిక లో వస్తున్న వారణాసి సినిమా పై అంచనాలు స్కై లెవెల్ లో ఉన్నాయి. ఇటీవల ఆ సినిమా టైటిల్ అనౌన్స్ మెంట్ సందర్భంగా చూపించిన విజువల్ లో ఒక దేవత విగ్రహం ఇప్పుడు వైరల్ అవుతోంది. చాలామంది ఆ దేవతను కాళీ మాత అనుకుంటున్నారు కానీ అది నిజం కాదు. ఆమె పేరు 'చినమస్తాదేవి'. చాలా ప్రాచీన గ్రంథాల్లో నిక్షిప్తమై ఉన్న ఆ దేవత తనలో చాలా రహస్యాలు దాచుకుంది.

భయంకరమైన యోగినీ రూపం.. 'చినమస్తాదేవి 'చిన మస్త' అనే మాటకు అర్థం 'శిరస్సు తెగిన స్త్రీ 'అని అర్థం. ఆమెను రకరకాల గ్రంథాల్లో రకరకాల పేర్లతో పిలిచారు. చిన మస్త, చిన్న మస్తా, ప్రచండ చండిక, జోగని మా లాంటి పేర్లు ఆమెకు ఉన్నాయి. సాధారణంగా నగ్నంగా ఉన్న స్త్రీ మూర్తి తన తలను తానే నరుక్కుని ఆ తలను ఒక చేత్తో పట్టుకుని ఉన్నట్టు ఆమె రూపం ఉంటుంది. మరో చేతిలో రక్తం ఓడుతున్న కత్తి ఉండగా ఆమె మెడలో పుర్రెలతో వేలాడుతున్న దండ, నాగుపాము ఉంటాయి. ఆమె కంఠం నుంచి మూడు రక్తపు ధారలు పైకి చిమ్ముతూ ఉండగా రెండు ధారలను నగ్నం గా ఉన్న ఇద్దరు స్త్రీలు తాగుతుండగా మూడో రక్తపు ధారను ఆ స్త్రీ దేవత తెగిన శిరస్సు స్వయంగా తాగుతుంటుంది. ఆమె కాళ్ల దగ్గర ఒక స్త్రీ పురుషుడు సృష్టి కార్యం లో మునిగిఉంటారు. చూడగానే గగ్గుర్పాటు కలిగించే అ దేవత నే 'చిన మస్త దేవి.'టిబెటన్ తాంత్రిక ఆరాధనల్లో చిన్న మస్త దేవి పూజ ఉంటుంది ఆమెనుఅక్కడ త్రికాయ యోగిని అని పిలుస్తారు..అలాగే పురాతన వైదిక గ్రంథాల్లో ఆమెను జీవాన్ని ఇచ్చే దేవతగా అలాగే జీవాన్ని తీసేసే దేవతగా వర్ణించారు. వైదిక గ్రంథాల్లో ఆమెను కుండలినే శక్తి ని ఉత్తేజ పరిచే దేవత అని చెప్పారు. విధ్వంసం, శృంగారం, త్యాగం లాంటి గుణాలకు ఆమె ప్రతీక అని చెప్పారు. యోగ ప్రక్రియల్లో ఆమెను కుండలినీ శక్తి ఉత్తేజ పరిచడం కోసం ధ్యానిస్తారని చెప్పబడింది. కొన్ని గ్రంథాల్లో శైవమతం లో ఆమె గురించిన ప్రస్తావన ఉంది. హిందూ పురాణాల్లో చిన్న మస్త ప్రస్తావన తొలిసారిగా 9వ శతాబ్దం నాటి" శక్త మహా భాగవత పురాణ ", 9వ శతాబ్దం నాటి దేవి భ గవత పురాణాల్లో ఉంది.తాంత్రిక బౌద్ధ గ్రంథాల్లో కనిపించే చిన్న ముండిక, హిందూ పురాణాల్లో కనిపించే చిన్న మస్త దేవి ఇద్దరూ ఒకరేనని 20వ శతాబ్దపు ప్రముఖ రీసెర్చర్ ఓరియంటల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బరోడా డైరెక్టర్ బినయ్ తోష్ బట్టాచార్య తెలిపారు.హిందూ ఆరాధన విధానాల్లో ఒకటైన తాంత్రిక పూజల్లో ఆరాధించే రౌద్ర రూప దేవతలను 'మహా విద్య' లు అంటారు. ఆ దేవతల్లో చిన మస్తా కూడా ఉంది.19 వ శతాబ్దం నాటి 'ప్రాణ తోషిణి తంత్ర" ప్రకారం ఒకసారి పార్వతి దేవి మరో అవతారం చిన మస్తా దేవి మందాకిని నదిలో స్నానం చేసి వస్తుండగా ఆమె చెలికత్తె లైన డాకిని,వామిని (వీరినే జయ, విజయ అని కూడా అంటారు) ఆకలి అంటూ అరవడం తో వారికోసం చినమస్తాదేవి తన తలను తానే నరుక్కొని తన రక్తాన్ని వారికి ఆహారంగా ఇచ్చి ఆకలి తీర్చింది. మరో రక్తపు ధార నేలపై పడితే అది సృష్టి నే నాశనం చేసే ప్రమాదం ఉందని మూడో ధారను తన తెగిన తలతో తాగేసింది. ఆమె తల తిరిగి అతుక్కున్నాక వాళ్ళు తిరిగి హిమాలయాలకు వెళ్ళారు. చిన మస్తా దేవి గురించి ఇంకా చాలా వెర్షన్స్, కథలు ఉన్నాయి. మరో వెర్షన్ లో క్షీర సాగర మథనం సమయం లో రాక్షసులకు అమృతం దక్క కూడదని చిన మస్తా దేవి దానవుల వంతు అమృతాన్ని రాక్షస రూపం లో తాగేసి తన గొంతు దిగే లోపులోనే తల నరికేసుకుందని ఒక కథనం ఉంది.ఎలా చూసినా చిన మస్త దేవి చరిత్ర అమృతం, శృంగారం, బలి, త్యాగం, అద్భుత శక్తులు, విధ్వంసం, మందాకిని,తాంత్రిక శక్తులతో నిండి ఉంది. మరి "వారణాసి" టైటిల్ టీజర్ లో రాజమౌళి ఉగ్రబట్టి గుహలో చిన మస్త దేవి విగ్రహాన్ని పై నుంచి పడుతున్న ప్రియాంక చోప్రా లాంటి అమ్మాయిని ఆమెను కాపాడడానికి ప్రయత్నిస్తున్న మహేష్ బాబు లాంటి వ్యక్తినీ చూపించారు. మరి ఇంతటి అద్భుతం వీరోచిత కథాంశంతో రాజమౌళి ఎలాంటి గ్రేట్ మూవీని మన ముందు ఉంచుతారో చూడాలి.

# రాజకీయాలకు అక్బరుద్దీన్ గుడ్ బై

హైదరాబాద్, నవంబర్ 18, ఎంఐఎం శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ రాజకీయాల నుంచి విరమించుకోవాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఆయన బలమైన సంకేతాలు ఇచ్చారు. అయితే ఆయన తన రాజకీయ వారసత్వాన్ని కుమారుడు నూరుద్దీన్ కు అప్పగించాలని దాదాపుగా నిర్ణయం తీసుకున్నట్లు కనపడుతుంది. ఇటీవల ఆయన ఒక కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలు ఇందుకు అద్దం పడుతున్నాయి. ఆరోగ్య కారణాల రీత్యానే రాజకీయాల నుంచి ఆయన తప్పుకుని పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని భావిస్తున్నారు. ఇప్పటికే ఆయన తన కుమారుడు నురద్దీన్ ఒవైసీని తన వెంట తిప్పుకుంటున్నారు. అతనికే రాజకీయ వారసత్వ బాధ్యతలను అప్పగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో చాంద్రాయణ గుట్ట నుంచి నురుద్దీన్ ఒవైసీని పోటీ చేయించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే స్థానానికి ఆయన బ్యాకప్ నామినీగా ఉన్నాడు.అక్బరుద్దీన్ చాంద్రాయణగుట్ట శాసనసభ నియోజకవర్గం నుంచి ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయనకు మంచి నాయకుడిగా



పేరుంది. అసెంబ్లీలో, బయట ఆయన ప్రసంగాలకు పిచ్చి ఫ్యాన్స్ ఉన్నారు. అయితే 2011లో అక్బరుద్దీన్ ఒవైసీపై జరిగిన దాడి తర్వాత ఆయనకు తరచూ ఆరోగ్యకరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. శరీరంలో ఉన్నబుల్లెట్ అలాగే ఉంది. దీంతో ఆయన తరచూ ఆసుపత్రులకు వెళ్లి ఆరోగ్య పరీక్షలతోపాటు చికిత్స చేయించుకోవాల్సి వస్తుంది. 2011 ఏప్రిల్ 30న బర్కాస్లో కత్తులు, తుపాకులతో దాడిచేసిన దుండగులు అక్బరుద్దీన్కు తీవ్ర గాయాలు చేశారు. కడుపు, చేతికి బుల్లెట్ గాయాలు అయ్యాయి. చాలావాటిని వైద్యులు తొలగించినా, ఒక బుల్లెట్ కీలక అవయవాల దగ్గర ఇరుక్కుపోవడంతో అలాగే ఉంచాల్సివచ్చింది. అప్పటి నుంచి ఆయనకు నిరంతర నొప్పి, ఆరోగ్య సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి. కొన్నిసార్లు ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అక్బరుద్దీన్ ఒవైసీ విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయించుకున్నారని తెలిసింది. ఈ మేరకు క్యాడర్ తో పాటు పార్టీ నేతలకు కూడా బలమైన సంకేతాలు అందచేశారు. ఆయన కుమారుడు నురుద్దీన్ ఒవైసీకి రాజకీయ బాధ్యతలను అప్పగించనున్నారు.

# కలలో కనిపించిన శ్రీనివాసరావు

## నీలోఫర్ బాబురావు అమలు చేశాడు

హైదరాబాద్, నవంబర్ 18, హైదరాబాద్ లో చార్మినార్, హైటెక్ సిటీ, బుద్ధుడి విగ్రహం, రామోజీ ఫిలిం సిటీ .. ఇవన్నీ కూడా ఐకానిక్ సింబల్స్. ఇంకా వీటి జాబితా పెరుగుతూనే ఉంది. అయితే తొలిసారిగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ లో ఓ సామాన్యుడు చేసిన అద్భుతం చేరింది. అది కాస్త దేశ వ్యాప్తంగా చర్చకు దారి తీసింది. ఆ అద్భుతాన్ని ఆవిష్కరించిన వ్యక్తి పేరు బాబురావు. హైదరాబాద్ నగరంలో ముఖ్యంగా ఐటీ పరిశ్రమలు అధికంగా ఉండే ప్రాంతంలో కొన్ని నెలల క్రితం నీలోఫర్ కేఫ్ ఏర్పాటయింది. ఇందులో లభించే టీ, మస్కా బన్ అత్యంత ముఖ్యమైనవి. కేవలం ఇవి మాత్రమే కాకుండా.. ఇంకా చాలా ఉత్పత్తులను నిలోఫర్ కేఫ్ లో విక్రయించడం మొదలుపెట్టారు. ఇక్కడ విక్రయించే టీ ధర కూడా ?1000 దాకా ఉంటుంది. అదే కాదు నిలోఫర్ కేఫ్ ఏర్పాటుచేసిన భవనం అద్దె కూడా లక్షల్లో ఉంటుంది. ఈ అద్దె చెల్లింపుకు సంబంధించిన వార్త కూడా అప్పట్లో సంచలనం సృష్టించింది. ఇలా చెప్పుకుంటూ పోతే నిలోఫర్ కేఫ్ గురించి రాయడానికి చాలా ఉంది.నిలోఫర్ కేఫ్ ను బాబురావు ప్రారంభించారు.. ఈయన ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చారు. ఒక బట్టల షాపులో పనిచేసే.. ఆ తర్వాత హోటల్ పెట్టారు. క్రమక్రమంగా ఎదిగారు. హైదరాబాదులో ఐకానిక్ సింబల్స్ జాబితాలో తన నిలోఫర్ కేఫ్ కూడా ఉండడం బాబురావు సాధించిన విజయానికి ఒక ప్రతీక. అటువంటి బాబురావు ఇప్పుడు మళ్లీ వార్తలలో నిలిచారు. అలాగని ఈసారి ఆయన కొత్త కేఫ్ ఏర్పాటు చేయలేదు. హోటల్ కూడా నిర్మించలేదు.. ఈసారి ఆయన ఆధ్యాత్మిక కోణంలో వార్తల్లోకి ఎక్కారు. ఎక్కడం మాత్రమే కాదు, రాష్ట్రవ్యాప్తంగా తన గురించి చర్చ జరిగేలా చూసుకున్నారు.బాబురావు వెంకటేశ్వర స్వామికి పరమ భక్తుడు.. ఇటీవల బాబు రావుకు ఓ కల వచ్చింది. అందులో వెంకటేశ్వర స్వామి ఆయనకు కనిపించారు. తనకోసం ఒక యజ్ఞోపవీతం తయారు చేయించాలని స్వామివారు బాబురావును కోరారు. దీంతో బాబురావు వెంటనే యజ్ఞోపవీతం తయారు చేయించారు. దీనికోసం మేలిమి బంగారు, వజ్రాలను ఉపయోగించారు. నాలుగున్నర కోట్లు ఖర్చుపెట్టి దీనిని తయారు చేయించారు. దీనిని తయారు చేయడానికి దాదాపు నెల రోజుల వరకు సమయం పట్టింది. గత నెలలో కుటుంబంతో కలిసి బాబురావు తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. ఆ తర్వాత ఆయనకు కలలో స్వామి వారు వచ్చి ఇలా యజ్ఞోపవీతం అడిగినట్టు అనిపించింది. అందుకే నాలుగున్నర కోట్లు ఖర్చుపెట్టి వెంకటేశ్వర స్వామికి బాబురావు యజ్ఞోపవీతం తయారు చేయించారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలు మాత్రమే కాకుండా.. సేవ విషయంలోనూ బాబురావు ముందుంటారు. తన కేఫ్ లో తయారు చేసే ఉత్పత్తులను పేద పిల్లలకు అందిస్తుంటారు. వారి చదువుకు కూడా సహాయం చేస్తుంటారు. బాబురావు ఆర్థిక సహాయం చేసిన చాలా మంది పిల్లలు జీవితంలో స్థిరపడ్డారు. ఇప్పటికీ తన సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది పిల్లల చదువులకు బాబురావు ఆర్థికంగా సహాయం చేస్తూనే ఉంటారు. భవిష్యత్తు కాలంలో ఒక స్కూలును ఏర్పాటు చేయాలని బాబురావు లక్ష్యంగా పెట్టుకున్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలి ఆరుగురికి తీవ్ర గాయాలు ఇల్లు దగ్ధం

సిద్దిపేట గ్యాస్ సిలిండర్ పేలి కుటుంబ సభ్యుల ఆరుగురికి తీవ్ర గాయాలై ఇల్లు దగ్ధమైన సంఘటన సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో తెల్లవారుజామున చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన శెట్టె భాస్కర్ గ్యాస్ ముట్టించగా లీకై ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పేలింది. ఇంట్లో ఉన్న భాస్కర్ తో సహా తండ్రి అయ్యల్లం, భార్య కావ్య ముగ్గురు పిల్లలలకు తీవ్ర గాయాలు అయ్యాయి. మంటలు చెలరేగుతూ ఇల్లు దగ్ధమైంది. స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు.

## ఏనుమాముల మార్కెట్ ను పరిశీలించిన హరీష్ రావు

వరంగల్ మాజీ మంత్రి హరీష్ రావు మంగళవారం నాడు ఎనుమాముల వ్యవసాయ కేంద్రాన్ని సందర్శించి పత్తిని పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ అడ్డగోలు నిబంధనలు, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని పత్తి రైతులు ఆవేదన వ్యక్తం చేసారు.

# బీసీలను ఎన్నాళ్లు... చట్టబద్ధత సాధ్యమేనా

హైదరాబాద్, నవంబర్ 18, బీసీ రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాత స్థానిక ఎన్నికలకు వెళ్తామని గతంలో చాలెంజ్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అవి సాధ్యం కాకపోవడంతో ఎలా ముందుకెళ్లాలా అన్నదానిపై కిందా మీదా పడుతోంది. సాధ్యం కావడం లేదు అని ప్రజలు చెప్పడానికి మొహమాట పడుతోంది. అలాగే మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తోంది. తెలంగాణలో బ్యాక్‌వర్డ్ క్లాసెస్లకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేసిన కాంగ్రెస్ హామీ, ఇప్పుడు తీవ్ర వివాదాస్పదమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ హామీని "కామారెడ్డి డిక్లరేషన్"గా ప్రకటించి, ఃఅల ఓటు బ్యాంకును సృష్టించుకుంది. కానీ, తాజా హైకోర్టు స్టే, సుప్రీంకోర్టు తిరస్కారాలు, ఆర్థిక-చట్టపరమైన సమస్యల మధ్య, "ఇది సాధ్యమే కాదని " క్లారిటీ వస్తోంది. తెలంగాణలో ఃఅలు 56 శాతం జనాభా ఉన్నారు. కులగణనలో ఇది తేల్చారు. కానీ 29 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. ఇవి ఉద్యోగ, విద్య అవకాశాల్లో. రాజకీయంగా అయితే స్థానిక ఎన్నికల్లో 25 శాతం రిజర్వేషన్ మాత్రమే ఉంది. కాంగ్రెస్ 'కామారెడ్డి ఃఅ డిక్లరేషన్'లో ఃఅలకు 42% రిజర్వేషన్లు, కులగణన చేస్తామని ప్రకటించారు. కులగణన చేశారు. హౌస్-టు-హౌస్ డేటా కలెక్షన్ చేశారు. ఃఅలు 56.33% అని రిపోర్ట్ వచ్చింది. ఈ డేటా ఆధారంగా అసెంబ్లీలో రెండు బిల్లులు పాస్ చేశారు. విద్య, ఉద్యోగ లోకల్ బాడీల్లో 42% ఃఅ కోటా కల్పించారు. కానీ సుప్రీంకోర్టు పెట్టిన 50% కోటాను దాటిపోతుంది. బిల్లులు ఆమోదించాలని ఆగస్టులో రేవంత్ ఢిల్లీలో ధర్నా కూడా చేశారు. చివరికి జీవో ఇచ్చారు. ? జీవోపై హైకోర్టు స్టే ఇచ్చింది. ప్రభుత్వం సుప్రీంకోర్టులో ాఒఖ ఫైల్ చేసింది. ఆ ఎస్ఎల్పీని సుప్రీంకోర్టు కొట్టి ఢిల్లీలో ధర్నా చేసినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి రాహుల్ ను ప్రధానిని చేసుకుని బిల్లును ఆమోదించుకుంటామని ప్రకటించారు. అంటే ఆయనకు ఇప్పుడల్లా లీగల్ గా రిజర్వేషన్లు రావని క్లారిటీ ఉన్నట్లే. అయితే బిల్లులు ఆమోదించడం లేదని కేంద్రాన్ని నిందిస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "42% కోటా సైంటిఫిక్, ఃఅల హక్కు. బిజేపీ కేంద్రం బిల్లులు పెండింగ్‌లో పెట్టి ఃఅలను మోసం చేస్తోంది" అని ఆరోపిస్తున్నారు. కానీ న్యాయపరంగా ఊరట లభించలేదు. ప్రభుత్వం సుప్రీంకోర్టులో ాఒఖ ఫైల్ చేసింది, కానీ ాఅ "హైకోర్టు స్టే సరైనది" అని తిరస్కరించింది. సుప్రీం కోర్టు 1992 ఇంద్రా సాహ్ని జడ్జ్‌మెంట్ ప్రకారం 50% రిజర్వేషన్ క్యాప్ పెట్టింది. కానీ తమిళనాడు 69 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. రాజ్యాంగంలో తొమ్మిదో షెడ్యూల్‌లో పెట్టారు. కానీ తెలంగాణకు అది సాధ్యం కాదు. రాజ్యాంగసవరణ అవసరం. అది ఇప్పుడల్లా సాధ్యం కాదు. అందుకే సీఎం రేవంత్ బీసీ రిజర్వేషన్ల అంశంపై.. ప్రజలకు నిజాలు చెప్పి.. పార్ట ?పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాల్సిన అవసరం కనిపిస్తోంది. లేకపోతే ప్రజలు ముఖ్యంగా బీసీలు తమను మోసం చేశారని అనుకునే ప్రమాదం ఉంది.

# ఇక గులాబీకి కొత్త నాయకత్వం

హైదరాబాద్, నవంబర్ 18, జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో జరిగిన ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఊహించని ఓటమిని ఎదుర్కొంది.. ఈ నియోజకవర్గంలో ఉప ఎన్నికకు నోటిఫికేషన్ వచ్చిన నాటి నుంచి మొదలుపెడితే పోలింగ్ వరకు గులాబీ పార్టీ అన్ని శక్తులను ఉపయోగించింది. ప్రచారాన్ని కొత్త విధంగా కొనసాగించింది. విమర్శలు చేయడంలో.. ప్రభుత్వ విధానాలను ఎండబెట్టడంలో విభిన్నమైన ధోరణి ప్రదర్శించింది.. అయినప్పటికీ చివరి దశలో వెనుకంజ వేసి ఓటమిపాలైంది..కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం మొత్తం కూడా కాలికి బలపం కట్టుకుని తిరిగారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు ప్రచార పర్వంలో ముందుండి నడిచారు.. పోలింగ్ చివరి వరకు కూడా నిత్యం పర్యవేక్షించారు. తద్వారా చేయి జారిపోయిందనుకున్న జూబ్లీహిల్స్ స్థానాన్ని దక్కించుకున్నారు. వాస్తవానికి ఈ స్థానంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన ఓటు బ్యాంకు లేదు. 2009లో పిజిఆర్ కొడుకు విష్ణువర్ధన్ రెడ్డి గెలిచిన తర్వాత.. దాదాపు 16 సంవత్సరాల వరకు ఇక్కడ కాంగ్రెస్ పార్టీ గెలవలేదు.. అయితే ఇక్కడ ఈసారి మాత్రం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ వినూత్నంగా ప్రచారం చేసి అద్భుతమైన గెలుపును సాధించుకున్నారు. తద్వారా ప్రభుత్వానికి ప్రజల్లో పరపతిని పెంచారు. రేవంత్ నాయకత్వం మీద ప్రజల్లో ఇంకా నమ్మకం ఉందని భరోసా కలిగించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఓటమి ఎదురైన నేపథ్యంలో గులాబీ పార్టీ మీద తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. కేటీఆర్ నాయకత్వం పై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జూబ్లీహిల్స్ లో ఓడిపోయిన తర్వాత కేసీఆర్ కుమార్ కవిత ట్విట్టర్లో కర్మ హిట్స్ బ్యాక్ అని ఒక ట్వీట్ చేశారు. దీనిని బట్టి గులాబీ పార్టీలో.. కెసిఆర్ కుటుంబంలో ఎంతటి అంతర్గత కలహాలు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.. పార్టీ ఇలానే ఉంటే ఇబ్బంది తప్పదని భావించిన గులాబీ సుప్రీం కెసిఆర్ కీలక నిర్ణయం తీసుకున్నట్టు మీడియాలో వార్తలు వస్తున్నాయి.. 2023 అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలుపెడితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వరకు గులాబీ పార్టీ వరుసగా కూటములు ఎదుర్కొంటూనే ఉంది. ఈ నేపథ్యంలో గులాబీ దళపతి రంగంలోకి దిగినట్టు తెలుస్తోంది. అందువల్లే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఇబ్బంది ఎదురు కాకముందే.. పార్టీ పుట్టి మునగక ముందే.. సమూలంగా ప్రక్షాళన చేయాలని కెసిఆర్ నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది.ఇప్పటివరకు అడ్ హక్ కమిటీలతో పార్టీని నడిపించిన కేసీఆర్.. రాష్ట్ర స్థాయి వరకు కొత్త నాయకత్వాన్ని నియమిస్తారని తెలుస్తోంది. ఆ నాయకత్వాన్ని బలోపేతం చేయాలని భావిస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే క్షేత్రస్థాయిలో పార్టీకి ఆదరణ అంతంతమాత్రంగానే ఉంది. అలాంటప్పుడు పరిస్థితి ఇలానే కొనసాగితే పార్టీ మనుగడ కష్టం అవుతుంది అని భావించిన కెసిఆర్.. ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రచారానికి కెసిఆర్ రావలసి ఉండేది. పార్టీ కార్యకర్తలు కూడా ఆయన ప్రచారం కోసం ఆసక్తిగా ఎదురు చూశారు. అయినప్పటికీ ఆయన దర్శన భాగ్యం కలగలేదు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో సునీతకు గెలిచే అవకాశం దక్కలేదు.

# ఆ నాలుగు ప్రాంతాలకు మహర్ధశ

నిజామాబాద్, నవంబర్ 18,: హైదరాబాద్: తెలంగాణలో రోడ్లకు మహర్ధశ పట్టనుంది. తెలంగాణలో ఈ ఆర్థిక సంవత్సరానికిగాను జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ చేపట్టాల్సిన 4 జాతీయ రహదారులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తాజాగా ఆర్మూర్- జగిత్యాల, జగిత్యాల-కరీంనగర్, జగిత్యాల- మంచిర్యాల జాతీయ రహదారులకు సంబంధించి టెండర్లను ఆహ్వానించింది. అంతకుముందు మహబూబ్‌నగర్-గూడెబల్లూర్ హైవేకి సంబంధించిన టెండర్లను గత నెలలోనే ఆహ్వానించింది. ఈ నాలుగు రహదారులను ఎన్‌హెచ్ఏఐ మొత్తం 271 కి.మీ. మేర రూ. 10,034 కోట్లతో నిర్మించనుందని సమాచారం.ఈ డిసెంబరులో రోడ్ల నిర్మాణానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ ముగిసిన అనంతరం, జనవరి, ఫిబ్రవరి నెలల్లో ఈ పనులు ప్రారంభించేలా ఎన్‌హెచ్ఏఐ చర్యలు చేపట్టనుంది. ఇందులో జగిత్యాల- మంచిర్యాల హైవేని ఈపీసీ (ఇంజినీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ కన్‌స్ట్రక్షన్) పద్ధతిలో నిర్మించనున్నారు. మిగతా మూడింటిని హ్యామ్ విధానంలో వేయనున్నారు. ఈ నాలుగు రహదారులకు పర్యావరణ, అటవీ, రైల్వే అనుమతులు పూర్తయ్యాయి. త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేస్తే వెంటనే పనులు మొదలవుతాయి.

జాతీయ రహదారుల వివరాలు..

- మహబూబ్‌నగర్- గూడెబల్లూర్ జాతీయ రహదారి: 80 కి.మీ. మేర రూ. 2,662 కోట్లతో జాతీయ రహదారిని నిర్మించనున్నారు. దీని కోసం 465.7 హెక్టార్ల భూమి సేకరించాల్సి ఉంది.
- ఆర్మూర్- జగిత్యాల జాతీయ రహదారి: 64 కి.మీ. మేర రూ. 2,338 కోట్లతో నిర్మించనున్నారు. ఇందుకు 288.3 హెక్టార్ల భూమి సేకరించనున్నారు.
- జగిత్యాల- కరీంనగర్: 59 కి.మీ. నేషనల్ హైవేను రూ. 2,484 కోట్లతో నిర్మిస్తారు. ఇందుకు 306.7 హెక్టార్ల భూసేకరణ చేయాలి.
- జగిత్యాల- మంచిర్యాల రహదారి: 68 కి.మీ. నేషనల్ హైవేను రూ. 2,550 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. ఇందుకుగానూ 317 హెక్టార్ల భూమి సేకరించాలి.

6 లేన్లలో ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం పనులు

ప్రాంతీయ వలయ రహదారి ఉత్తరభాగం పనుల సవరణ టెండర్లకు ఎన్‌హెచ్ఏఐ సిద్ధంగా ఉంది. ఈ ఆర్థిక సంవత్సరంలోనే దానిపై చర్యలు వేగవంతం చేయనుంది. గతంలో ఈపీసీ పద్ధతిలో ఈ పనుల కోసం టెండర్లు పిలవగా, ఈసారి హ్యామ్ విధానంలో రోడ్ల నిర్మాణం చేపట్టేలా టెండర్లు పిలుస్తారు. 2024 డిసెంబరులో సంగారెడ్డి జిల్లాలోని గిర్మాపూర్ నుంచి యాదాద్రి జిల్లాలోని తంగడ్‌పల్లి వరకు మొత్తం 161 కి.మీ. మేర 4 లేన్ల రహదారిని రూ. 7,104 కోట్లతో నిర్మించేందుకు టెండర్లు ఆహ్వానించింది. అయితే ట్రాఫిక్ సర్వే, వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని దీనిని ఆరు వరుసలుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించగా కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఊపింది. మొత్తం రూ. 15,627 కోట్లతో ఆరు లేన్లుగా ఆర్ఆర్ ఉత్తర భాగం అభివృద్ధి చేయనున్నారు.

# ఆదాయం ఉన్నా... అన్నీ సున్నానే అబ్కారీ శాఖ పనితీరు

హైదరాబాద్, నవంబర్ 18, వాణిజ్య పన్నుల శాఖ తర్వాత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధిక ఆదాయాన్ని తెచ్చిపెట్టేశాఖ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ. 'పేరు గొప్ప.. ఊరు దిబ్బ' అన్న చందంగా శాఖను రకరకాల సమస్యలు వెంటాడుతున్నాయి. ఆ శాఖ ఉన్నతాధికారుల అలసత్వం, నిర్లక్ష్యం ఉద్యోగులు, సిబ్బందికి శాపంగా మారింది. శాఖ నుంచి లెక్కలేనంత ఆదాయం వస్తున్నప్పటికీ శాఖ పనితీరు, నిర్వహణపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డ్రగ్స్, నార్కోటిక్స్ నిర్మూలన వంటి కీలక విధులుండేశాఖను సిబ్బంది కొరత వేధిస్తున్నది. ల్యాబ్‌ల్లో సుశిక్షితులైన టెక్నీషియన్లు లేక కేసుల పరిష్కారం ఆలస్య మవుతున్నది. 2017 నుంచి ఇప్పటివరకు సాధారణ బదిలీలు లేకపోవడం, 70 శాతం స్టేషన్లు అద్దె భవనాల్లో కొనసాగుతుండటం విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా ఏ ప్రభుత్వశాఖలోనైనా రెండేళ్లకోసారి బదిలీల ప్రక్రియ చేపట్టాల్సి ఉండగా, ఎక్సైజ్‌శాఖ మాత్రం ఎనిమిదేళ్ల నుంచి బదిలీల గురించి పట్టించుకోకపోవడం గమనార్హం.ప్రభుత్వశాఖల్లో ఎంత చిన్నశాఖలోనైనా బదిలీలు, ఉద్యోగోన్నతుల ప్రక్రియ జరుగుతుంది. కానీ, ఎక్సైజ్ శాఖలో 2017 నుంచి ఎస్సై నుంచి ఆపై క్యాడర్లకు ఇప్పటివరకు సాధారణ బదిలీలు జరగలేదు. ఎనిమిది సంవత్సరాలుగా బదిలీల ప్రక్రియ పెండింగ్‌లోనే ఉంది. దీంతో ఎంతోమంది ఉద్యోగులు, అధికారులు ఒకేచోట తిష్ఠ వేసుకుని కూర్చున్నారు. ఈ పరిస్థితి అధికార వికేంద్రీకరణ, పాలనా పారదర్శకతకు ఆటంకం కలిగిస్తోంది.పార్లమెంట్ ఎన్నికల ముందు తూతూమంత్రంగా కొన్ని బదిలీలు చేసినప్పటికీ, అవి పూర్తిస్థాయిలో జరగకపోవడం గమనార్హం. ఇప్పటికీ సిబ్బంది బదిలీలు, ఉద్యోగోన్నతులు విషయం ప్రశ్నార్థకంగానే ఉంది. ఎక్సైజ్‌శాఖ 2014 నుంచి ప్యానల్ ఇయర్‌ను రూపొందించకపోవ డం, సీనియారిటీ జాబితాను సిద్ధం చేయకపోవడం వల్ల ఉద్యోగులు సుదీర్ఘకాలం నుంచి ఒకే పోస్టింగ్‌లో ఎదుగూబొదుగూ లేకుండా ఉంటున్నారు.పదోన్నతుల కోసం డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ (డీపీసీ) ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫైల్‌పై సంతకం సైతం చేశారు. అయినప్పటికీ, ఇప్పటివరకు ఆ దస్త్రం వెలుగు చూడలేదు. దానిపై ఎలాం టి కసరత్తు లేకపోవడంపై ఉద్యోగులు విస్మయం వక్త్యం చేస్తున్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఏర్పాటైన కొత్త ప్రభుత్వం ఎక్సైజ్ శాఖను పునర్వ్యవస్థీకరించినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనాలు ఒనగూరలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్‌శాఖకు 139 స్టేషన్లు ఉండగా వీటిలో 70శాతం వరకు స్టేషన్లు అద్దెభవనాల్లోనే కొనసాగుతున్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అలాగే కొత్తగా నిర్మించాల్సిన 14 స్టేషన్ల సంగతి కూడా ఎటూ తేలడం లేదు. సొంత భవనాల గురించి ఉన్నతాధికారుల ప్రశ్నిస్తే దశాబ్దాల నుంచీ'ప్రభుత్వం సొంత భవనాలకు నిధులివ్వడం లేదు' అని చెప్తుండటం గమనార్హం.అద్దె భవనాల్లో అరకొర వసతుల మధ్య సిబ్బంది పని చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 22 ఎక్సైజ్ శాఖ చెక్‌పోస్టుల పరిస్థితి కూడా అంతంతమాత్రంగానే ఉంది. చెక్‌పోస్టుల్లో పనిచేసే సిబ్బందికి సరైన శిక్షణ ఇవ్వలేదు. ఆ చెక్‌పోస్టుల్లో వారికి మౌలిక సదుపాయాలు లేవు. కొన్నిచోట్ల గుడారాలు వేసుకు ని, మరికొన్ని చోట్ల కంటెయినర్లను కార్యాలయాలుగా మార్చుకుని విధులు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది.డగ్స్, నార్కోటిక్స్, నకిలీ మద్యానికి సంబంధించి కేసులను ఎక్సైజ్‌శాఖ సత్వరం పరిష్కరించాలంటే రాష్ట్రవ్యాప్తంగా పదుల సంఖ్యలో ల్యాబ్‌లు ఉండాలి. కానీ, ఆ శాఖకు రాష్ట్రవ్యాప్తంగా కేవలం మూడంటే మూడే ల్యాబ్‌లు అందుబాటులో ఉన్నాయి. అవి కూడా అప్‌డేట్ అయినవి, అత్యాధునిక యంత్రపరికరాలతో ఉన్నవి కాకపోవడంతో కేసుల పరిష్కారం మరింత ఆలస్యమవుతున్నది.ప్రస్తుతం అందుబాటులో ఉన్న ల్యాబ్‌లు ద్వారా కేవలం గుడుంబా కేసులకు సరిపోతాయని, గంజాయి, మెఫెడ్రోన్, హాషిష్ ఆయిల్, ఎండీఎంఏ, కొకైన్, ఎల్ఎస్‌డీ, హెరాయిన్ వంటి పరీక్షలకు పెద్దగా ఉపయోగపడవని సొంతశాఖ సిబ్బందే వాపోతుండటం గమనార్హం. అలాగే ఆయా ల్యాబ్‌ల్లో సుశిక్షితులైన సిబ్బంది లేరనేది వాస్తవం. ఎక్సైజ్‌శాఖ ముఖ్యమైన కేసులు ఉన్నప్పుడు పోలీస్ శాఖకు చెందిన ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబరేటరీ (ఎఫ్ఎస్ఎల్)పైనా ఆధారపడాల్సి వస్తుంది. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం తక్షణం స్పందించి ఎక్సైజ్ శాఖపై దృష్టి సారించాలని ఆశాఖ సిబ్బంది కోరుతున్నారు. ఉద్యోగుల బదిలీలు చేపట్టాలని, ప్రతిచోట సొంత భవనాలు నిర్మించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# అర్థం కానీ కవిత వ్యూహం...



హైదరాబాద్, నవంబర్ 18, అవే ప్రశ్నలు.. వేదిక మాత్రమే మారుతుంది.. కవిత సంధించే తీరు మాత్రం మారడం లేదు.. ప్రతి విషయంలో కూడా ఆమె గులాబీ పార్టీ తప్పులను వేలెత్తి చూపిస్తోంది.. ప్రాజెక్టుల నుంచి మొదలుపెడితే రోడ్ల వరకు ప్రతి విషయంలోనూ ఆమె స్పష్టంగా మాట్లాడగలుగుతుంది. జూబ్లీహిల్స్ ఓటమి తర్వాత కవిత మరింత ఘాటుగా స్పందిస్తోంది. గులాబీ పార్టీ మీద విమర్శలు చేస్తోంది. వాస్తవానికి ఈ విమర్శలకు సమాధానం చెప్పాల్సిన స్థితి నుంచి గులాబీ పార్టీ నేతలు కవితను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుంటున్నారు.. ఓ గులాబీ పార్టీ నాయకుడు అయితే ఏకంగా కవితను రాక్షసి అని సంబోధించాడు.. వాస్తవానికి కేసీఆర్ బతికి ఉండగానే కెసిఆర్ కుమార్తెను సొంత పార్టీ వాళ్లు తిడుతుండడం.. ఇంతకంటే దారుణం మరొక నాయకుడికి ఉండదు.కవిత పదేపదే హరీష్ రావును లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేస్తోంది.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ పార్టీ ఓడిపోవడం కంటే పెద్ద అభిమానం కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఉండదని కవిత ఆరోపించింది.. హరీష్ రావును మోసగాడు అని చెబుతున్న కవిత.. అతడు రేవంత్ రెడ్డికి టచ్ లో ఉన్నాడని ఆరోపిస్తోంది.. పార్టీలో ఉంటూ పార్టీని నిండా ముంచేస్తున్నాడని విమర్శిస్తోంది.. అంతేకాదు కేటీఆర్, హరీష్ రావు తమ భుజాల మీద గులాబీ పార్టీని మోస్తున్నట్టు.. కెసిఆర్ ను కాపాడుకుంటున్నట్టు బిల్డప్ ఇస్తున్నారని.. కానీ కెసిఆర్ ముందు తూగలేరనే విషయాన్ని వారిద్దరు మర్చిపోతున్నారని కవిత ఆరోపించారు.. కృష్ణార్జునల మని ఇద్దరు చెప్పుకుంటున్నారు.. వాస్తవానికి క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదని.. ఒకరి మీద మరొకరు బాణాలు వేసుకుంటున్నారని.. ఫలితంగా క్యాడర్ మొత్తాన్ని నాశనం చేస్తున్నారని కవిత ఆరోపిస్తున్నారుగులాబీ పార్టీ బలం మొత్తం సోషల్ మీడియాలో మాత్రమే కనిపిస్తోందని.. క్షేత్రస్థాయిలో అంత సన్నివేశం లేదని కవిత మండిపడుతున్నారు. రీజినల్ రింగ్ రోడ్డు చుట్టుపక్కల హరీష్ రావు, గంగుల కమలాకర్, నవీన్ రావ్ కు భూములు ఉన్నాయని.. వాటిని కాపాడుకోవడం కోసం రోడ్డు అలైన్మెంట్ మార్చేశారని కవిత ఆరోపించారు. అంతేకాదు రీజినల్ రింగ్ రోడ్ వల్ల రెడ్డిపల్లి గ్రామంలో సుమారు 56 మంది రైతులు తమ 59 ఎకరాల భూములను కోల్పోయారని.. ఈ విషయాలు కేసీఆర్ కు తెలియకుండా హరీష్, ఇతర నేతలు చూశారని.. అందువల్ల మెదక్ జిల్లాలో గులాబీ పార్టీ దారుణంగా ఓడిపోయిందని కవిత సంచలన ఆరోపణలు చేశారు.కవిత ఇంటిపేరు కల్వకుంట్ల కాబట్టి.. కెసిఆర్ కుమార్తె కాబట్టి ఆమె చేస్తున్న ఆరోపణలన్నీ కూడా తెలంగాణ వ్యాప్తంగా చర్చకు దారి తీస్తున్నాయి. వాస్తవానికి ఆమె మాట్లాడుతున్న మాటలు సంచలనంగా ఉన్నాయి. ఇప్పటికే చాలామంది బాధితులు కవితని కాలుస్తున్నారు.. కవిత చేస్తున్న ఆరోపణలపై గులాబీ పార్టీ నాయకులు కేవలం వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకొని కౌంటర్ ఇస్తున్నారు. అంతేతప్ప కవిత చేసిన విమర్శలకు సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారు. కవిత గులాబీ పార్టీ చేసిన తప్పులను మొత్తం బయటపెడుతున్న నేపథ్యంలో కేడర్ మొత్తం అయోమయంలో ఉంది. తీవ్ర నిరాశ నిస్పృహల మధ్య వారంతా కూడా తనవైపు వస్తున్నారని కవిత చెబుతున్నారు.. కవిత చేస్తున్న ఆరోపణలు గులాబీ పార్టీలో ఉన్న అసలు బాగోతాన్ని బయటపెడుతున్నాయి. వీటికి కౌంటర్ కాదు కదా కనీసం సరైన స్థాయిలో సమాధానం ఇచ్చే స్థితిలో కూడా గులాబీ పార్టీ లేకపోవడం అత్యంత బాధాకరం.

# రైతులు, సీసీఐ మధ్య ప్రతిష్టంబన నిలిచిన పత్తి కొనుగోళ్లు

అదిలాబాద్, నవంబర్ 18, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) నిబంధనలను నిరసిస్తూ సోమవారం నుంచి జిన్నింగ్ మిల్లులు బంద్‌ను పాటిస్తున్నాయి. బంద్ మొదటి రోజు సంపూర్ణంగా ముగిసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు నిలిచిపోవడంతో పత్తి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సీసీఐతో పాటు ప్రభుత్వం ఈ ఏడాది కొత్తగా అమలు చేస్తున్న నిబంధనలను జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.పత్తిని సీసీఐ కొనుగోలు చేసిన ప్పటికి.. దూది నుంచి గింజలను వేరు చేసి బేళ్లుగా మార్చేందుకు ప్రయివేటు జిన్నింగ్ మిల్లులను లీజుకు తీసుకుంటుంది. కొనుగోలు చేసిన పత్తి కేటాయింపులో గతంలో ఎలాంటి నిబంధనలు ఉండేవి కావు. ఆయా జిన్నింగుల సామర్థ్యం మేర పత్తిని కేటాయించేవారు. అయితే ఈ ఏడాది సీసీఐ ఎల్-1, ఎల్-2, ఎల్-3 అనే మూడు విభాగాలుగా జిన్నింగులను విభజించింది. నాణ్యతా ప్రమాణాల ఆధారంగా జిన్నింగులను విభజించి పత్తిని కేటాయిస్తున్నారు.ఈ విధానాన్ని జిన్నింగ్ వ్యాపారులు వ్యతిరేకిస్తూ.. మార్కెట్ ప్రారంభంలోనే బంద్ కు సిద్ధమవగా.. ప్రభుత్వం జిన్నింగ్ మిల్లుల యాజ మాన్యాలతో పలు మార్లు చర్చలు జరిపి.. సడలింపుకు హామి ఇచ్చింది. దీనికి సంబంధించి ఇంత వరకు ఎలాంటి ఉత్తర్వులు రాకపోవడంతో సోమవారం నుంచి బంద్ కు నిర్ణయించాయి. ఒక వైపు తేమ శాతం ఎక్కువగా ఉందని ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తినే సీసీఐ కొనుగోలు చేస్తుండటం, మరో వైపు జన్నింగ్ మిల్లులు బంద్‌కు పిలుపు ఇవ్వడంతో పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు.రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో పత్తి రైతులు సీసీఐ స్థానిక కార్యాలయాల ముం దు ఆందోళనలు నిర్వహించారు. రాష్ట్రంలో 325 జిన్నింగ్ మిల్లులు ఉండగా 242 మిల్లులు మాత్రమే రైతులకు కేటాయించారు. ఇంకా 82 మిల్లులు తెరవకపోవ డంతో ఈ ప్రాంతాల్లోని పత్తి రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి పత్తిని అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. దీంతో పత్తి రైతులపై రవాణా చార్జీలు భారం పడుతుంది. ఇలాంటి సమయంలో జిన్నింగ్ మిల్లులు బంద్ చేపట్టడం వల్ల రైతులు మరింత ఆందోళనకు గురవుతున్నారు.

## మెట్ పల్లిలో కేటీఆర్ కు ఘనస్వాగతం

కరీంనగర్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం సిరిసిల్ల నుంచి ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు బయలుదేరారు. అయన పార్టీ శ్రేణులు మెట్ పల్లిలో ఘనస్వాగతం పలికారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు. కేటిఆర్ వెంట ఆదిలాబాద్ కు బిఆర్ఎస్ నాయకులు బయలుదేరారు.

## గులాబీకి బలం... బలగం సోషల్ మీడియానేనా...

### మెయిన్ స్ట్రీమ్ కు పక్కన పడేశారా...

హైదరాబాద్, నవంబర్ 18, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ రాకముందు నుంచే గులాబీ పార్టీ విస్తృతంగా ప్రచారం మొదలు పెట్టింది. ఓటర్ల జాబితా నుంచి మొదలు పెడితే ప్రజల సమస్యల వరకు అన్నింటినీ వ్యూహంతో వెలుగులోకి తెచ్చింది. ఆటో కార్మికుల సమస్యల నుంచి మొదలు పెడితే ఆరు గ్యారెంటీ ల వరకు ప్రతి సమస్యను గులాబీ పార్టీ ప్రధానంగా ప్రస్తావించింది. వాస్తవానికి గులాబీ పార్టీ దూకుడు ముందు కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందని అందరూ అనుకున్నారు. పైగా కేటీఆర్ ఎన్నికల ప్రచారంలో ముందుండి నడిచారు. అధికార పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.వాస్తవానికి గులాబీ పార్టీ దూకుడు చూస్తే చాలామంది జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో జరిగే పోయింది ఉప ఎన్నికల్లో గెలుస్తుందని అందరూ అనుకున్నారు. కొన్ని సర్వే సంస్థలు కూడా ప్రారంభంలో ఇదే విషయాన్ని ప్రకటించాయి.. కానీ ఆ తర్వాత ఒక్కసారిగా సీన్ మారిపోయింది.. మొదటినుంచి కూడా ముందు వరుసలో ఉన్న గులాబీ పార్టీ అనూహ్యంగా వెనక్కి వెళ్ళిపోయింది.. దీంతో ఊహించని విధంగా అధికార పార్టీ రేసులోకి వచ్చింది. ప్రతిపక్ష గులాబీ పార్టీని డిఫెన్స్ లో పడేసి .. తిరుగులేని స్థాయిలో విజయాన్ని అందుకుంది. వాస్తవానికి గులాబీ పార్టీ ఇలా కావడానికి ప్రధాన కారణం సోషల్ మీడియానే.2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత గులాబీ పార్టీ కొన్ని పెయిడ్ సోషల్ మీడియా గ్రూపులను హైర్ చేసుకుంది. అందులో పని చేసేవారు పక్కా గులాబీ పార్టీ కార్యకర్తలుగా వ్యవహరించడం మొదలుపెట్టారు.. కాంగ్రెస్ పార్టీ మీద లేనిపోని విమర్శలు చేయడం ప్రారంభించారు. ఇవి కాస్త వ్యక్తిగతంగా ఉండడంతో జనాల్లో ఆలోచన మొదలైంది. ఇదే సమయంలో గులాబీ పార్టీ ప్రధాన మీడియాను దూరం పెట్టింది. వెబ్ సైట్ లను పట్టించుకోకుండా యూట్యూబ్ ఛానల్స్ ను నమ్ముకుంది. పోనీ అందులోనైనా వాస్తవాలు ప్రజలకు తెలిశాయా అంటే లేదు అని చెప్పాలి.. వాస్తవానికి ఈ సోషల్ మీడియాలో జరిగిన విష ప్రచారం వల్లే ప్రజలు ఆలోచించారు.. పైగా రెండు సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో జూబ్లీహిల్స్ మొత్తం నాశనమైనట్టు.. గులాబీ పార్టీ ప్రచారం చేసుకుంది. హైడ్రా మీద.. ఇతర గవర్నమెంట్ స్కీమ్స్ మీద అడ్డగోలుగా నెగిటివ్ ప్రచారం చేసింది. ఇవన్నీ కూడా జనాలను ఆలోచింపజేశాయి.గులాబీ పార్టీ సోషల్ మీడియా గ్రూపులు పిచ్చిపిచ్చిగా కథనాలను.. ఇతర వ్యవహారాలను ప్రసారం చేయడంతో పరిస్థితి చేయి దాటిపోయింది. కేవలం సోషల్ మీడియాను మాత్రమే నమ్ముకోవడం వల్ల జూబ్లీహిల్స్ లో గెలవాల్సిన చోట.. గులాబీ పార్టీ పుట్టి మునిగింది.. వాస్తవానికి ప్రధాన మీడియాను ప్రజలు నమ్ముతుంటారు.. సోషల్ మీడియా ద్వారా కృత్రిమమైన హైప్ వస్తుంది. అది ప్రజలను ఓటు వేసేలా చేయదు. కానీ ఈ విషయం గులాబీ పార్టీకి ముఖ్యంగా కేటీఆర్ కు అర్థం కావడం లేదు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన మీడియాను నమ్ముకుంది. వివిధ వెబ్సైట్ ల ద్వారా జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో తమ గెలిస్తే ఏం చేస్తామో చెప్పగలిగింది. తద్వారా కాంగ్రెస్ పరిస్థితి మారిపోయింది. చివరికి ఊహించని విజయం దక్కి. భారీ మెజారిటీ లభించింది

## బీసీలం మేమెంతో, మాకంతా వాటా-కోట ఇవ్వాల్సిందే.

### పొలాస నరేందర్ బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ నెలలో పంచాయతీ ఎన్నికలను పార్టీ పరంగా రిజర్వేషన్లతో ఎన్నికల నిర్వహించుటకు సోమవారం రోజు జరిగిన తెలంగాణ క్యాబినెట్లో తీసుకున్న నిర్ణయాన్ని బీసీ సాధికారిత సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తూ మంగళవారం రోజు ఉదయం వేములవాడ బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య నేతలతో అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశంలో పొలాస నరేందర్ మాట్లాడుతూ బీసీలకు రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా 42% రిజర్వేషన్లు కల్పిస్తూ స్థానిక ఎన్నికలు జరిపిస్తామని, కేంద్ర మెడలు వంచైనా బిసి రిజర్వేషన్లు సాధించి తీరుతామని పదే పదే పలు ప్రసంగాలలో గంటపతంగా స్పష్టం చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పి, పార్టీ పర రిజర్వేషన్లతో ఎన్నికల జరపాలని క్యాబినెట్లో నిర్ణయం తీసుకోవడం బీసీలను మోసం చేసినట్లే అని ఆయన అన్నారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగానే మాట తప్పి పార్టీ రిజర్వేషన్లతో ఎన్నికలు జరిపిస్తామనడం ఎంతవరకు సమంజసం అని, పార్టీ పరంగా ఎన్నికల ఆలోచన విరమించుకోవాలని, లేదంటే ఎన్నికల్లో బొక్క బోర్ల పడటం ఖాయమని, డిసెంబర్ ఒకటవ తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రభుత్వం చేపట్టనున్న ప్రజాపాలన వేడుకలలో బీసీల నిరసన తప్పదని, బీసీ రిజర్వేషన్లు బిల్లుల అమలు జరిగేంత వరకు తమిళనాడు తరహాలో ఎన్నికలు జరప వద్దని, కేంద్రంపై ఒత్తిడి పెంచి, పార్లమెంట్ను స్తంభింపజేసి, ఢిల్లీని దిగ్బందించి రాజ్యాంగబద్ధంగా, శాస్త్రీయంగా రిజర్వేషన్లను సాధించి, షెడ్యూల్ తొమ్మిదిలో చేర్పించి ఎన్నికలు జరిపి ఇచ్చిన మాట నిలుపుకోవాలని బీసీలకు న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని పొలాస నరేందర్ కోరారు.

ఈ సమావేశంలో జిల్లా బీసీ సాధికారిత సంఘం నేతలు చింతలకోటి రామస్వామి గౌడ్, బుర్ర దశ గౌడ్, ఉయ్యాల భూమయ్య, చేను హేళపతి, లింగంపల్లి దేవయ్య, ఉన్నారపు దేవయ్య, ముద్రకొల గణేష్, కూరగాయల తిరుపతి, కత్రోజు ప్రభాకర్, కుంభం రవీందర్, మ్యాన రాజేష్, ముద్రకొల నరసయ్య, ముధం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాదులో జరగనున్న రాష్ట్ర స్థాయి బాలికల కన్వెన్షన్ ను జయప్రదం చేయండి.

### ఎస్ఎఫ్ఐ జిల్లా బాలికల కన్వీనర్ శ్రీరాముల సంజన.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** మంగళవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ బాలికల కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈనెల 26వ తేదీ నుండి 28వ తేదీ వరకు నిజామాబాద్ లో జరగనున్న రాష్ట్రస్థాయి బాలికల కన్వెన్షన్ జయప్రదం చేయాలని సంకల్పంతో బెలూన్స్ ఎగరవేత కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బాలికల కన్వీనర్ శ్రీరాముల సంజన మాట్లాడుతూ రాష్ట్ర బాలికల కన్వెన్షన్ మహిళా విద్యార్థినీల హక్కులు, భద్రత, విద్యా అవకాశాలు, నాయకత్వ వికాసం వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించే వేదికగా నిలుస్తుంది అని ఆమె తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని విద్యార్థినిలు ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను ధైర్యంగా వినిపించాలని ఆమె పిలుపునిచ్చారు.

అదేవిధంగా విద్యార్థినీలు చదువులోనే కాకుండా సామాజిక రంగంలో కూడా ముందడుగు వేయాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎస్ఎఫ్ఐ బాలికల కమిటీ నాయకులు దీక్షిత, వైష్ణవి, సన, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## పత్తి మార్కెట్ లో బీఆర్ఎస్ నేతల అందోళన

ఖమ్మం.... వ్యవసాయ పత్తి మార్కెట్ లో ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. పత్తి రైతుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వివక్షతను నిరసిస్తూ ఆందోళన చేసారు. రాష్ట్రవ్యాప్తంగా పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పై ఆందోళన కార్యక్రమలు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఈ కార్యక్రమం జరిగింది. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, చంద్రావతి తదితరులు పాల్గోన్నారు.

కేంద్రం ప్రకటించిన మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేస్తున్నారా అన్ని రైతులను బీఆర్ఎస్ నేతలు అడిగి తెలుసుకున్నారు. తేమశాతం పేరుతో సరైన ధర ఇవ్వడం లేదని బీఆర్ఎస్ నాయకుల దృష్టి కీ పత్తి రైతులు తెచ్చారు. మార్కెట్లో సరైన ధర రాక నిలువు దోపిడీకి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేసారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కిసాన్ యాప్ రైతులకు అవగాహన లేదని.. రైతులకు అవగాహన కల్పించారా లేదా అని మార్కెటింగ్ శాఖ అధికారులను బీఆర్ఎస్ నేతలు ప్రశ్నించారు,. రైతులు పండించిన పత్తికీ తేమ శాతంతో సంబంధం లేకుండా తక్షణమే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు.

## రాహుల్ గాంధీ రాజ్యాంగ సంరక్షకుడినని చెప్పుకుంటూ దేశం మొత్తం తిరుగుతున్నారు

### ఇక్కడ తెలంగాణ లో మాత్రం రాజ్యాంగాన్ని తుంగలోకి తొక్కుతోంది కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్




స్పీకర్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజ్యాంగ ద్రోహానికి పాల్పడుతోంది
రేవంత్ రెడ్డి చిల్లర డ్రామా నడిపిస్తున్నారు
రాహుల్ గాంధీ ఎందుకు
సైలెంట్ గా ఉన్నారు
పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని కాపాడుతామని కాంగ్రెస్ లోక్ సభ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టింది

కోర్టులు,రాజ్యాంగం అంటే ప్రభుత్వానికి నమ్మకం లేదు
రాష్ట్రంలో అనుముల
రాజ్యాంగం నడుస్తోంది
రీజనబుల్ టైమ్ అంటే
ఎప్పటి వరకు ఉంటుందో చెప్పాలి
గడ్డం ప్రసాద్ కుమార్
ధర్మాత్ముడు,మంచి వ్యక్తి
రేవంత్ రెడ్డి స్పీకర్ పై అజమాయిషీ చేస్తున్నట్లుగా కనిపిస్తోంది
స్పీకర్ సరైన నిర్ణయం తీసుకోకుండా రేవంత్ రెడ్డి అడ్డం పడుతున్నారు
సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ వారం రోజుల్లో చర్యలు తీసుకోకపోతే కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని అన్నారు
కొత్త సంవత్సరం జైల్లో గడుపుతారా అని చీఫ్ జస్టిస్ అడిగారు
బీహార్ లో ఓట్ చోరీ అంటూ
రాహూల్ గాంధీ గగ్గోలు పెట్టారు
తెలంగాణలో ఎమ్మెల్యే
చోరీ జరుగుతోంది
వెస్ట్ బెంగాల్ లో ముకుల్ రాయ్ బీజేపీ నుంచి గెలిచి తృణాముల్ కాంగ్రెస్ పార్టీలో చేరితే హైకోర్టు అనర్హత వేటు వేసింది
స్పీకర్ అంటే శాసనసభకు ప్రతినిధి
చీఫ్ జస్టిస్ మాటలు తెలంగాణ ఎమ్మెల్యేలకు అవమానం
రేవంత్ రెడ్డి చిల్లర
రాజకీయాలు చేస్తున్నారు
జూబ్లీహిల్స్ లో బోగస్ ఓట్లతో గెలిచి సంబురాలు చేసుకుంటున్నారు
పార్టీ మారిన ఎమ్మెల్యేలపై దమ్ముంటే అనర్హత వేటు వేయించండి
ఒక్క స్థానంలో కాంగ్రెస్
పార్టీకి డిపాజిట్ రాదు
మణిపూర్ లో సుప్రీంకోర్టు తీర్పుతో ఆరుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడింది
రేవంత్ రెడ్డి ఆధిపత్యానికి
దళిత స్పీకర్ బలి అవుతున్నారు
స్పీకర్ రేవంత్ రెడ్డి ఒత్తిడికి తలొగ్గదు
మౌలంకార్ అనే స్పీకర్ సభలో ప్రధానమంత్రులను హెచ్చరించేవారు
స్పీకర్ పవిత్రతను మంటకలపొద్దు
పార్టీ ఫిరాయింపులపై 10వ షెడ్యూల్ ను సవరిస్తామని చెప్పిన కాంగ్రెస్ తెలంగాణలో ఏం చేసింది
పార్టీ మారిన ఎమ్మెల్యేలపై
అనర్హత వేటు వేయక తప్పదు
పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సిగ్గు లేదు
రేవంత్ రెడ్డిని చూసుకుని 8 మంది ఎమ్మెల్యేలకు ధైర్యం వచ్చింది
బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్
పార్టీలో చేరతారని రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయ వంటకాలు చేస్తున్నారు
పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు వస్తే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటాను

## మిడ్ మానేరు బ్యాక్ వాటర్ చేరి పట్టా భూములలో పంటలు మునిగి రైతులకు భారీ నష్టం.

### ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల విజ్ఞప్తి.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శ్రీ రాజరాజేశ్వరి (మిడ్ మానేరు) రిజర్వాయర్ దాదాపుగా పూర్తిస్థాయికి నీటి నిలువ చేరుకోవడంతో వేములవాడ అర్బన్ మండలంలో రిజర్వాయర్ను ఆనుకొని ఉన్న గ్రామాలైన ఆరేపల్లి, సంకపల్లి గ్రామాల్లోని పట్టా భూములలో వ్యవసాయం చేసుకున్న రైతులకు చెందిన వరి పంట మరియు పత్తి పంట నీటిలో మునిగి రైతులకు తీవ్ర నష్టం ఏర్పడింది అని చేతికి వచ్చిన పంట నీటిపాలైందని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వపరంగా నష్టపరిహారం అందించాలని క్షేత్రస్థాయిలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించాలని రెండు గ్రామాల రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి కొల్లు రవీంద్ర

అవనిగడ్డ కార్తిక మాసాన్ని పురస్కరించుకుని కృష్ణాజిల్లా మోపిదేవి లో వేంచేసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయాన్ని మంగళవారం ఉదయం రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆచరించారు. ఈ సందర్భంగా దేవాలయ వేదపండితులు పాలకవర్గ సభ్యులు ఆయనకు స్వాగతం పలికి పూజా కార్యక్రమాలు ఆచరింప చేశారు. దేవాలయంలో గల నాగేంద్ర స్వామి పుట్ట లో పాలు పోసి మంత్రి రవీంద్ర ప్రత్యేక ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర దేవాలయం రోజు రోజుకు భక్తుల విశ్వాసాన్ని పెంపొందించుకుంటుందన్నారు. ఈ దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రతి మంగళవారం శుక్రవారం తో పాటు ఆదివారం ఈ దేవాలయానికి భక్తులు పోటెత్తుతున్నారని అందుకనుగుణంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. కార్తీకమాసంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

# కమలానికి తెలుగు రాష్ట్రాల్లో.. పట్టని చిక్కు

విశాఖపట్టణం, నవంబర్ 18, ఊరంతా ఆనందం.. కానీ మన ఇంట్లో లేదు అన్నట్టు ఉంది తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ వ్యవహారం. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఆ పార్టీ హవా చాటుతోంది. ముఖ్యంగా ఉత్తర భారతదేశంతో పాటు ఈశాన్య రాష్ట్రాల్లో సైతం అధికారంలోకి రాగలుగుతోంది. కానీ దక్షిణ భారతదేశంలో.. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఆ పార్టీ పరిస్థితి ఎంత మాత్రం మెరుగుపడడం లేదు. మిత్రుల సాయంతో పర్వాలేదనిపిస్తోంది. కానీ సొంతంగా ఎదగాలన్న క్రమంలో చతికల పడుతోంది. బిజెపికి మాత్రమే ఎందుకు ఈ పరిస్థితి అనేది ఒక వాదన. నాయకుల మధ్య సమన్వయ లోపమే ఈ పరిస్థితికి కారణమన్నట్టు విశ్లేషణలు ఉన్నాయి. బీహార్లో బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించడంతోపాటు ఎన్డీఏ తిరుగులేని విజయం సాధించడంతో.. తెలుగు రాష్ట్రాల్లో సరికొత్త చర్చ ప్రారంభం అయింది. తెలుగు రాష్ట్రాల్లో ఇంకెప్పుడూ సంబరాలు అని ఎక్కువమంది పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నారు.ఏపీలో బిజెపి అభివృద్ధి అనేది ఇప్పట్లో జరిగే పనిలా కనిపించడం లేదు. ఎందుకంటే క్షేత్రస్థాయిలో ఆ పార్టీ బలం పెరగడం లేదు. దీనికి అనేక రకాల కారణాలు ఉన్నాయి. ఇక్కడ బలమైన రెండు ప్రాంతీయ పార్టీలు హవా చూపిస్తున్నాయి. వాస్తవానికి టిడిపి ఆవిర్భావ సమయానికి ఏపీలో బిజెపి ఎంట్రీ ఇచ్చింది. విశాఖలో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 1982లోనే బిజెపి విజయం సాధించింది. కానీ తరువాత సొంతంగా ఎదిగే ప్రయత్నం చేయలేదు. బిజెపి విధానాలు ఏపీ ప్రజల్లోకి బలంగా వెళ్లలేదు. జాతీయస్థాయిలో బిజెపి అవసరార్థం ఏపీలో ఉన్న రాజకీయ పొత్తులతో బిజెపిని గెలిపించాయే తప్పించి.. బిజెపి సొంతంగా ఎదిగిన దాఖలాలు మాత్రం ఏపీలో లేవు. 2019 ఎన్నికల్లో కనీసం ఆ పార్టీకి డిపాజిట్లు కూడా రాలేదు. 2024లో తెలుగుదేశం, జనసేనతో జతకట్టడంతో 8 ఎమ్మెల్యే సీట్లు, మూడు ఎంపీ సీట్లను గెలుచుకున్న బీజేపీ ప్రాతినిధ్యం పెంచుకుంది. 2029 ఎన్నికల్లో ఇదే పొత్తు కొనసాగితే పరవాలేదు కానీ.. పొత్తు లేకుంటే మాత్రం ఒక్క సీటు కూడా బిజెపి గెలిచే అవకాశం లేదు.ఏపీతో పోల్చుకుంటే తెలంగాణలో బిజెపి అభివృద్ధికి చాలా రకాల అవకాశాలు వచ్చాయి. అక్కడి ప్రజలు బిజెపిని ఆదరించారు కూడా. 2014లో రాష్ట్ర విభజన జరిగింది. అప్పటినుంచి తెలంగాణలో బిజెపి అభివృద్ధి కావడం ప్రారంభం అయింది. క్రమేపీ తన ప్రాతినిధ్యాన్ని పెంచుకుంటూ వచ్చింది. అయితే 2023లో కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ పార్టీ ఓడిపోయిన నాటి నుంచి బిజెపి ఎదగడం ప్రారంభించింది. కాంగ్రెస్ అధికారంలో ఉండగా ప్రధాన ప్రతిపక్ష పాత్రను బిజెపి పోషించింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీతో సమానంగా ఎనిమిది పార్లమెంట్ సీట్లను కైవసం చేసుకుంది. బిఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవలేదు. చాలా చోట్ల డిపాజిట్లు కూడా దక్కలేదు. ఇటువంటి పరిస్థితుల్లో బిఆర్ఎస్ స్థానంలో బిజెపి వచ్చి చేరిందని విశ్లేషణలు మొదలయ్యాయి. కానీ తెలంగాణ బిజెపిలో నేతల మధ్య సమన్వయ లోపంతో పార్టీ బలహీన పడింది. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కనీసం డిపాజిట్లు కూడా బిజెపికి రాలేదు. అదే సమయంలో కెసిఆర్ పార్టీ తన బలాన్ని పెంచుకుంది. రెండో స్థానంలో నిలిచింది. అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో తెలంగాణ బిజెపి విఫలం అయింది.ఏపీలో ఎదిగే ప్రయత్నం జరగడం లేదు. తెలంగాణలో ఎదిగిన తరువాత పార్టీ బలహీనం అవుతోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏపీలో పార్టీ అభివృద్ధి అనేది కూడా జరగదు. ఎందుకంటే కేంద్రంలో ఎన్డీఏ లో టిడిపి కీలక భాగస్వామిగా ఉంది. ఆ కారణం చేత ఏపీలో టిడిపిని కాదని బిజెపిని మరింత బలపరిచే పరిస్థితి కనిపించడం లేదు. తెలంగాణలో కెసిఆర్ పార్టీని కాపాడేందుకు బిజెపి తనను తాను తగ్గించుకుంది అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనేందుకు బిఆర్ఎస్ తో బిజెపి చేతులు కలిపిందన్న మాటలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. బిజెపికి ఓటు వేస్తే బీఆర్ఎస్ కు వేసినట్టేనని ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి జై కొట్టారు. మొత్తానికి అయితే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ ఎదగడం అన్నది ఇప్పట్లో జరిగే పని మాత్రం కాదు.

# కొత్త నేతలపై దృష్టి...

విజయవాడ, నవంబర్ 18,వైసీపీ అధినేత జగన్ కు ఒక అభిప్రాయం మాత్రం మైండ్ లో నుంచి ఇంకా పోలేదు. దారుణమైన ఓటమి తర్వాత కూడా జగన్ మాత్రం ఆ మైండ్ సెట్ ను మార్చుకోవడం లేదు. అదే తన బొమ్మతోనే గెలుస్తారనుకోవడం. అది జగన్ భ్రమ. 2019లో గెలిచింది తనవల్లనేనన్న భ్రాంతి నుంచి జగన్ ఇంకా బయటపడటం లేదు. నాడు జగన్ పార్టీ గెలుపునకు అనేక కారణాలున్నాయి. తెలుగుదేశం పార్టీ ఒంటరిగా పోటీ చేయడం, జనసేన మరో కూటమితో జట్టు కట్టడం, బీజేపీ సొంతంగా పోటీ చేయడం ఇలా జగన్ కు 2019 ఎన్నికలు అలా కలసి వచ్చాయి. జగన్ పాదయాత్ర కొంత మేరకు పనిచేసి ఉండవచ్చు. కానీ నియోజకవర్గాల్లో అభ్యర్థులే జయాపజయాలకు కీలకమని ఎన్నో ఎన్నికలు తేల్చి చెప్పాయి.ఆంధ్రప్రదేశ్ అందులోనూ విభజన తర్వాత పూర్తిగా కులాల వారీగా చీలిపోయింది. సామాజికవర్గాల వారీగా ఓటర్లు చీలిపోయి ఉన్నారు. అలాగని ప్రతి సామాజికవర్గంలో గంపగుత్తగా ఓటర్లు జగన్ కే పట్టం కట్టరు. చంద్రబాబుకు కూడా జై కొట్టరు. కానీ స్థానికంగా వారికి అందుబాటులో ఉండే ఎమ్మెల్యే అభ్యర్థులే కీలకమవుతారు. మొన్నటి ఎన్నికల్లో కేవలం పదకొండు సీట్లు మాత్రమే రావడానికి జగన్ ప్రభుత్వ పరంగా తీసుకున్న నిర్ణయాలు యాభై శాతం ఉంటే.. మిగిలిన యాభై శాతం ఓటమి స్థానిక ఎమ్మెల్యేల పనితీరుపైనే ఉందన్నది కూడా వాస్తవం. అందుకే ఎమ్మెల్యే అభ్యర్థులే కీలకం. పార్టీ, పార్టీ అధినేత పది శాతం వరకూ మాత్రమే విజయానికి ప్లస్ గా మారతారు. .. అందకుంటే ఇలా చేయండి పాదయాత్ర చేసినందున... మిగిలిన విషయాల్లో మాత్రం స్థానిక రాజకీయాలే ప్రభావితం చేస్తాయి. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించడం, స్థానికంగా ఉండే సమస్యలపై గళం విప్పడం, వారి వ్యక్తిగత సమస్యలను సత్వరమే పరిష్కరించడం, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ లంచాల బారిన పడటం వంటివి ఎక్కువగా ఎన్నికల్లో ప్రభావితం చేస్తాయి. అందుకే వైసీపీ అధినేత జగన్ కూడా తాను మళ్లీ పాదయాత్ర చేస్తే అధికారంలోకి వస్తామని అనుకోవడం ఒక రకంగా పార్టీకి తన బొమ్మే ఫైనల్ అని తేల్చి చెప్పడమేనంటున్నారు. పాదయాత్ర వల్లనే గతంలో కొందరు అధికారంలోకి ఉండివచ్చు. కానీ కేవలం పాదయాత్ర వల్లనే అధికారంలోకి రారన్నది కూడా అనేక రాష్ట్రాల్లో స్పష్టమయింది. బీహార్ లో ప్రశాంత్ కిషోర్, మధ్యప్రదేశ్ లో నాడు దిగ్విజయ్ సింగ్ పాదయాత్రలు చేసినా అధికారంలోకి రాలేకపోయిన విషయాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ స్థాయిలో మంచి నాయకత్వాన్ని ఎంపిక చేయడమే విజయానికి అసలు మార్గమని పలువురు సూచిస్తున్నారు.

# అడగడుగునా అడ్డంకులు...

అమరావతి, నవంబర్ 18, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయంగా అనుభవం ఉన్న నాయకుడు. అందులో ఏమాత్రం సందేహం లేదు. విజన్ ఉన్న లీడర్ కూడా. అయితే విడిపోయిన ఆంధ్రప్రదేశ్ ను ఆయన ఎంతవరకూ గట్టున పడేయగలరన్నదే ఇప్పుడు ఆ పార్టీ నేతల్లో కలుగుతున్న అనుమానం. హైదరాబాద్ వేరు. ఒక నిర్ణయం తీసుకున్నా.. అప్పటికే హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందడంతో పాటు అన్ని ప్రాంతాల ప్రజలకు అది అనుకూలమైన నివాసయోగ్య ప్రాంతంగా ఉండటం, వాతావరణం అనుకూలత ఇన్ని ప్లస్ పాయింట్ల మధ్య చంద్రబాబు సక్సెస్ సాధించి ఉండవచ్చు. కానీ అమరావతి విషయంలో సక్సెస్ సాధించడం అంత సులువు కాదన్నది వాస్తవం పొలాల్లో రాజధాని నిర్మాణాలను చేపట్టడమే ఒక సాహసోపేతమైన నిర్ణయం. రాజధాని నిర్మాణానికే ఏళ్లు పడుతుంది. భవన నిర్మాణాలకు తరచూ వచ్చే వానలు, సంభవించే పనులు వంటివి సహకరించకపోవచ్చు. ప్రకృతి కూడా రాజధాని నిర్మాణానికి అంత అనుకూలంగా ఉండదు. అదే సమయంలో ఎ నుంచి మొదలుపెట్టి ఎక్కడ వరకూ వెళ్లాలన్నదిఎవరికీ తెలియని పరిస్థితి. రాజధాని నిర్మాణం పూర్తి అంటే కేవలం నాలుగు భవనాలు నిర్మించితే సరిపోదు. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కూడా కావాలి. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం సహకరిస్తుంది కాబట్టి గుడ్డిలో మెల్ల. కానీ ఎన్ని కోట్లని అప్పులు తెచ్చి అక్కడ అభివృద్ధి చేస్తారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నఅందకుంటే ఇలా చేయండి మరో మూడేళ్లలో ఎన్నికలు... ఎందుకంటే మరో మూడేళ్లలో మళ్లీ ఎన్నికలు వస్తాయి. అప్పుడు కూటమిలో ఉన్నప్పటికీ ఈసారి రాజకీయ అవసరం బీజేపీకి వచ్చే ఎన్నికల్లో ఉండొచ్చు. ఉండకపోవచ్చు. రాజకీయ అవసరం, టీడీపీ మద్దతు అవసరమైతేనే రాజధాని నిర్మాణానికి కేంద్రం సహకరిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అదీ నిధులు ఇచ్చి కాదు.. రుణాలు తీసుకోవడంలో వెసులుబాటు మాత్రమే. కానీ వచ్చే ఎన్నికల్లో మోదీ పార్టీకి బంపర్ మెజారిటీ వచ్చి ఏపీ పార్టీల రాజకీయ అవసరం లేకపోతే మాత్రం రాజధాని కాదు కదా.. ఏపీ వైపు కూడా కేంద్ర ప్రభుత్వం చూసే అవకాశముండదు.అందుకే రాజధాని నిర్మాణం మాత్రం చంద్రబాబుకు ఒక సవాల్ అని చెప్పాలి. చెప్పినంత సులువు కాదు. ఆదేశాలు ఇచ్చినంత ఈజీ కాదు.అన్నీ సహకరించాలంటే అందుకు చాలా సమయం కావాలి. కావాల్సిన నిధులు కావాలి. మరి ఇవన్నీ దక్కాలంటే ఎన్నేళ్లన్నది మాత్రం ఎవరికీ తెలియదు.

# కోటంరెడ్డి హత్య కుట్రకు.. కుట్రదారులు ఎవరు,,,,

నెల్లూరు, నవంబర్ 18, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్యకు రౌడీషీటర్లు ప్లాన్ చేసిన విషయం బయటపడి దాదాపు మూడు నెలలవుతుంది. అయితే తనపై ఒక రాజకీయ పార్టీకి చెందిన వారు తన హత్యకు కుట్ర చేశారని అప్పట్లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆరోపించారు. రౌడీషీటర్ శ్రీకాంత్ కు ప్రధాన అనుచరుడైన జగదీష్ అనే వ్యక్తి సహచర మిత్రులతో మాట్లాడుతున్న వీడియో అప్పట్లో వైరల్ గా మారింది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేను చంపేస్తే డబ్బే డబ్బు అంటూ వారు మద్యం మత్తులో మాట్లాడుకుంటున్న వీడియో వైరల్ అయింది. దీంతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్యకు కుట్ర జరిగినట్లు తేలిందని పోలీసులు భావించారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేశారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని చంపించాలనుకుంటున్నదెవరు? వారికి డబ్బులు ఇస్తామన్నది ఎవరు? అన్నది పోలీసుల విచారణ చేపట్టారు. కోటంరెడ్డి అనుచరులు మాత్రం తమ ఎమ్మెల్యే ను హత్య చేయడానికి వైసీపీ ముఖ్యనేత ఒకరు ప్లాన్ చేశారని చెబుతున్నారు.. అయితే మూడు నెలలవుతున్నా ఆ వైసీపీ ముఖ్య నేత ఎవరన్నది బయటకు రాలేదు. సింహపురి రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారిన ఈ ఘటన పై ఆ వైసీపీ నేతలు ఎవరన్నది ఇప్పటికీ తేలలేదు. కోటంరెడ్డి అనుచరులు చేసిన ఆరోపణల్లో నిజం లేదా? లేకపోతే పోలీసులు ఎందుకు ఇంతవరకూ ఆ నేతను బయటకు తీసుకురాలేకపోయారన్న ప్రశ్న వినపడుతుంది. అయితే పోలీసుల విచారణలో మాత్రం రౌడీషీటర్లు మాత్రమే స్కెచ్ వేసినట్లు తేలిందని చెబుతున్నారు.. అందకుంటే ఇలా చేయండి వైసీపీ ముఖ్య నేత అంటూ... తనను చంపేందుకు వైసీపీ నేతలు కొందరు కుట్ర చేశారన్న అనుమానాలు కలుగుతున్నాయని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మీడియాతో చెప్పారు. దీనిపై నెల్లూరు జిల్లా ఎస్పీకూడా స్పందించారు. తాము కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వీడియోను చూశామని, రౌడీ షీటర్ శ్రీకాంత్ అనుచరుడు జగదీష్ ఈ వ్యాఖ్యలు చేయడం వెనక ఎవరున్నారన్న దానిపై తాము దర్యాప్తు చేస్తామని చెప్పారు. కానీ నెలలు గడుస్తున్నా తేలకపోవడంతో వైసీపీ నేత హస్తం ఉన్నది ఉత్తదేనని తేలిపోయిందని ఫ్యాన్ పార్టీ నేతలు అంటున్నారు. కేవలం రాజకీయ లబ్ది కోసమే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి ఆ వీడియోను ఉపయోగించుకున్నారంటూ వైసీపీ నేతలు అంటున్నారు. మొత్తం మీద కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పై హత్యకు స్కెచ్ రౌడీషీటర్ల పనేనని అనుకోవాల్సి ఉంటుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# కారావాన్ టూరిజానికి రెడి

విశాఖపట్టణం, నవంబర్ 18, రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా కారవాన్ టూరిజం ప్రోత్సహిస్తోంది. అల్లూరి జిల్లాలో కారవాన్ టూరిజం, కారవాన్ పార్కులు ఏర్పాటు చేయనున్నారు. ఈ క్రమంలోనే ట్రయల్ రన్‌లో భాగంగా హైదరాబాద్ నుంచి ఆదివారం లంబసింగికి కారవాన్ వాహనం చేరుకుంది. కారవాన్ ట్రయల్ రన్ సక్సెస్ అయితే భవిష్యత్తులో లంబసింగి, తాజంగిలో వీటిని ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధి కోసం సరికొత్త ప్రణాళికలు రచిస్తోంది. హోంస్టేలు, కారవాన్లు వంటి వినూత్న విధానాల ద్వారా సందర్శకులను కట్టిపడేయాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే అల్లూరి సీతారామరాజు జిల్లాలోనే హోంస్టేలు, కారవాన్ టూరిజాన్ని అధికారులు ప్రోత్సహిస్తున్నారు. ఇందులో భాగంగా అల్లూరి జిల్లాలో కారవాన్ టూరిజం ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు . హైదరాబాద్ నుంచి వచ్చిన ఓ కారవాన్ ఆదివారం లంబసింగి చేరుకుంది. ఈ కారవాన్ వాహనంలో మూడు కుటుంబాలు ఉండేలా ఏర్పాట్లు చేశారు. అన్ని సౌకర్యాలు కల్పించారు. ట్రయల్ రన్‌లో భాగంగా కారవాన్ వాహనాన్ని హరిత రిసార్టు అధికారులు పరిశీలించారు. అలాగే అల్లూరి జిల్లాలో కారవాన్ టూరిజానికి ఉన్న అవకాశాలు, ప్రదేశాలు, వనరులను కారవాన్ నిర్వాహకులకు వివరించారు. ఈ ట్రయల్ రన్ విజయవంతమైతే.. వచ్చే రోజుల్లో ఇలాంటి వాహనాలను లంబసింగి, తాజంగిలోనూ అందుబాటులోకి తేనున్నారు.మరోవైపు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని లంబసింగి, తాజంగి ప్రాంతాల్లో కారవాన్ టూరిజ ప్రాజెక్టులు అమలుచేయాలని ప్రభుత్వం ప్రాథమికంగా గుర్తించింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ప్రాంతాల్లో అవసరమైన ప్రదేశాలను కూడా ఇప్పటికే ఎంపిక చేశారు. రెవెన్యూశాఖ కూడా అవసరమైన స్థలాలను గుర్తించారు. మరోవైపు కారవాన్ టూరిజాన్ని ప్రోత్సహించేందుకు ఏపీ ప్రభుత్వం ప్రైవేట్ ఆపరేటర్లకు ప్రోత్సాహకాలు కూడా అందించనుంది. 2029 నాటికి ఏపీలో 150 కారవాన్ వాహనాలు, 25 వరకూ కారవాన్ పార్కులు ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. అందుకు అనుగుణంగా కారవాన్ పాలసీని కూడా తీసుకొచ్చింది. ఇందులో భాగంగా ఏపీలో రిజిస్ట్రేషన్ చేసుకునేకారవాన్ వాహనాలకు లైఫ్ ట్యాక్స్ మినహాయింపుకూడా ఇవ్వనున్నారు.రిజిస్ట్రేషన్ చేసుకున్న మొదటి 25 వాహనాలకు వంద శాతం లైఫ్‌టాక్స్ మినహాయింపు ఉంటుంది. మూడు లక్షల రూపాయల వరకూ లైఫ్ ట్యాక్స్ మినహాయిస్తారు ఆ తర్వాత 13 వాహనాలకు 50 శాతం.. అనంతరం రిజిస్ట్రేషన్ చేసుకునే 12 వాహనాలకు 25 శాతం లైఫ్ టాక్స్ మినహాయింపు ఉంటుంది. అలాగే ఏడేళ్లపాటు రాష్ట్ర జీఎస్టీ వెనక్కి చెల్లిస్తారు.మరోవైపు కారవాన్ పార్కుల అభివృద్ధి కోసం పర్యాటకాభివృద్ధి సంస్థకు చెందిన స్థలాలను కూడా కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కారవాన్ వాహనాలను పార్కింగ్ చేసుకోవటంతో పాటుగా వసతి, భోజన సదుపాయాన్ని కారవాన్ పార్కులలో ఏర్పాటు చేయనున్నారు. రవాణా సౌకర్యం లేని మారుమూలల్లో ఉన్న ప్రకృతి అందాలను కూడా ఆస్వాదించేలా పర్యాటకుల కోసం ఈ కారవాన్ టూరిజం ఆలోచన చేశారు.

# ఏపీలోభారీగా ఉద్యోగాలు.. జాబ్ క్యాలెండర్ రెడీ

విజయవాడ, నవంబర్ 18,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయనుంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను గుర్తించి, ఊఖీఓూ పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. దాదాపు 99 వేల వరకు నేరుగా నియామకాలకు ఖాళీలున్నాయని అంచనా. రెవెన్యూ, ఉన్నత విద్య, పురపాలక, పంచాయతీరాజ్ వంటి శాఖల్లో వేలాది ఉద్యోగాలు భర్తీ కానున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను గుర్తించి, వాటి వివరాలను సేకరిస్తోంది. ఈ ప్రక్రియలో భాగంగా, మంజూరైన పోస్టులు, ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్థానాలు, కాంట్రాక్టు ఉద్యోగుల వివరాలను సేకరించి, ఆర్థిక శాఖ ఆధ్వర్యంలోని నిధి హెచ్‌ఆర్ఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. కొన్ని ప్రభుత్వ విభాగాలు తమ వివరాలను ఇప్పటికే ఈ పోర్టల్‌లో నమోదు చేశాయి. మరికొన్ని విభాగాలు ఇంకా ఈ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంది. మంజూరైన పోస్టులు, ఖాళీల వివరాలను పోర్టల్‌లో పొందుపరిచారు. ఈ వివరాలను ఆయా శాఖల అధిపతులు ధృవీకరించాల్సి ఉంటుంది.ఏపీ ప్రభుత్వ శాఖల్లో ప్రాథమికంగా దాదాపు 30 శాతం వరకు ఉద్యోగ ఖాళీలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఖాళీలలో కొన్నింటిలో ప్రస్తుతం కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇప్పటివరకు, 157 ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన మంజూరైన పోస్టులు, ఖాళీల వివరాలను నిర్ధారించారు. ఈ సమాచారం ఆధారంగానే ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను రూపొందించనుంది. దాదాపు 99వేల వరకు ఖాళీలు నేరుగా నియామకాల (డీఆర్)కు వచ్చేవి ఉన్నాయి. 24 విభాగాల్లో ఖాళీలకు సంబంధించిన వివరాలపై క్లారిటీ రావాల్సి ఉంది. మరో 21 శాఖల వివరాలు నమోదు చేయడం ప్రాసెస్‌లో ఉంది. ఈ ప్రక్రియ పూర్తయితేనే ఖాళీల లెక్క తేలుతుందంటున్నారు. నిరుద్యోగ యువతతో నేరుగా నియామకాలకు వచ్చే వాటిని చేస్తారు.. కొన్ని పోస్టులను నిబంధనల ప్రకారం ఇన్ సర్వీసు పదోన్నతులతో నింపుతారు.రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో వేలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. రెవెన్యూ శాఖలో మొత్తం 13 వేల ఖాళీలుంటే, ఏడు హెచ్ఓడీలు 4,787 ఖాళీలను గుర్తించారు. వీటిలో 2,552 నేరుగా నియామకాలకు కేటాయించారు. ఉన్నత విద్యా శాఖలో 7 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విశ్వవిద్యాలయాల్లో 3 వేలకు పైగా ఉన్న ఖాళీలను కోర్టు కేసుల సమస్యలు తొలగించి భర్తీ చేయడానికి చర్యలు మొదలుపెట్టారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో ఉన్న 27 వేల ఖాళీల్లో దాదాపు 23 వేల ఉద్యోగాలను నేరుగా నియామకాల ద్వారా భర్తీ చేయాల్సి ఉంది. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగంలో 4 వేలకు పైగా ఖాళీలు గుర్తించగా, వాటిలో 2,600 నేరుగా నియామకాలకు వస్తాయి. వ్యవసాయ శాఖలో 3 వేలకు పైగా ఖాళీలుంటే, వాటిలో 2,400 డీఆర్ పోస్టులు. పంచాయతీరాజ్ శాఖలో నేరుగా నియామకాలకు 26 వేల వరకు పోస్టులు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. మరో మూడు వేల పోస్టులను ఇప్పటికే ఉద్యోగాలు చేస్తున్నవారికి పదోన్నతుల ద్వారా భర్తీ చేస్తారు. మహిళ, శిశు, విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్స్ విభాగంలో 2,400 ఖాళీలున్నాయి. వీటిలో 1,820 నేరుగా నియామకాలకు కేటాయించారు.24 ప్రభుత్వ విభాగాలు, ముఖ్యంగా పాఠశాల విద్యా శాఖ, తమ వద్ద ఉన్న మంజూరు పోస్టులు, ఖాళీల వివరాలను ఇంకా ఖరారు చేయలేదు. దీనివల్ల దాదాపు 30 వేల వరకు పాఠశాల విద్యలో బోధన, బోధనేతర ఖాళీలు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ విభాగంలో నేరుగా నియామకాలకు 10 వేల పోస్టులు సిద్ధంగా ఉన్నాయి. ఏపీఎస్పీ, ఇంటర్మీడియట్ విద్య, డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్, కర్నూలు జలవనరుల ప్రాజెక్టులు, దేవాదాయ, కడప జలవనరుల శాఖ ప్రాజెక్టులు, ప్రజా గ్రంథాలయాలు, ఏపీ భవన్, ఎన్‌సీసీ, ప్రింటింగ్ స్టేషనరీ, స్టోర్స్ పర్చేజ్ వంటి అనేక విభాగాలు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదు.

# ఆదిలాబాద్ జిల్లాలో సీసీఐ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా

ఆదిలాబాద్‌లోని సీసీఐ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. తేమ శాతం నిబంధన లేకుండా పత్తి సోయా కొనుగోలు చేయాలంటూ ఆందోళనకు దిగారు. మరోవైపు సీసీఐ సంస్థ నిబంధనల కారణంగా ప్రైవేట్ జిన్నింగ్ ఫ్యాక్టరీ యాజమాన్యాలు పత్తి కొనుగోలు నిలిపివేస్తూ నిర్ణయం తీసుకోవడంతో, ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో నిలిచిపో యాయి. జిల్లా వ్యాప్తంగా 34 జిన్నింగులు బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొన్నాయి.రైతులకు ఈ విషయాన్ని ముందుగానే తెలియ జేయడంతో వారు కూడా మార్కెట్ కు పత్తి తీసుకురాలేదు. పత్తి కొనుగోళ్లలో సీసీఐ కొత్త నిబంధనలతో రైతులతో పాటు ట్రేడర్స్ కూడా నష్టపోతారని జిన్నింగ్ మిల్లుల యాజమన్యాల అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్ కుమార్ చింతవార్ అన్నారు. అన్ని మిల్లులకు కిసాన్ యాప్ లో కేటాగిరిలు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. కేంద్ర జౌళి శాఖ అధికారులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. జిన్నింగ్ మిల్లులు బంద్ చేపట్టడంతో పత్తి రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పత్తికి సంబంధించిన 12 శాతం తేమ, ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తినే కొనుగోలు పరిమితిపై మరోసారి సమీక్ష చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. రైతులు రేయింబవళ్లు కష్టపడి సాగు చేసిన పంటలు , వాతావరణ మార్పులు, అకాల వర్షాలు, తుపాన్‌లాంటి ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఇలాంటి సమయంలో సీసీఐ పెట్టిన నిబంధనలతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారుఇక పెసళ్లు, కందులు, పొద్దుతిరుగుడు వంటి పంటలపై 25 శాతం వరకే కొనుగోలు పరిమితి విధించడంతో.. మిగతా పంటను ప్రయివేట్‌కు అమ్ముకోవాల్సి వస్తుందని మంత్రి తుమ్మల తెలిపారు. సోయాబిన్ రంగు మారిందని కొనుగోలు చేయడం లేదన్నారు. జిన్నింగ్ మిల్లులు చేపట్టిన బంద్‌ను విరమించుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

## శక్తి కేంద్రాల బలోపేతమే లక్ష్యం
## దిశానిర్దేశం చేసిన బిజెపి జిల్లా నేతలు
## ఖమ్మం బీజేపీ అసెంబ్లీ స్థాయి సమావేశం.



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 18 (ప్రజాబలం)** భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే లక్ష్యంతో కార్యకర్తలు నాయకులు శక్తి వంచన లేకుండా పని చేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వర్లు,నల్లగట్టు ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఖమ్మం అసెంబ్లీ స్థాయి కీలక సమావేశం జరిగింది ఈ సందర్భంగా వారు ముఖ్య అతిథిగా పాల్గొని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు క్షేత్రస్థాయిలో ప్రతి కార్యకర్తనూ శక్తివంతం చేస్తేనే పార్టీ అఖండ విజయం సాధిస్తుందని ఉద్ఘాటించారు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మండల, బూత్ స్థాయి నాయకత్వం కీలకపాత్ర వహించాలని కోరారు.



జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ మిశ్రా, జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావులు బూత్ కమిటీల నిర్మాణం, వాటిని మరింత పటిష్టం చేసే అంశం, అలాగే శక్తి కేంద్రాల నిర్మాణం మరియు సమర్థవంతమైన కార్యాచరణ గురించి నాయకులకు దిశానిర్దేశం చేశారు. మండల కమిటీలు, పదాధికారుల నియామకం, వారి క్రియాశీలక పాత్రకు సంబంధించిన అంశాలపైనా లోతుగా చర్చించారుఈ సమావేశంలో సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు వక్కలంక సుబ్రహ్మణ్యం జిల్లా ఆఫీస్ సెక్రటరీ నక్క రవి జిల్లా ఐటీ కన్వీనర్ బోయినపల్లి సురేష్ జిల్లా నాయకులు తాజ్నోత్ భద్రం తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్యాలయంలో నిషా ముక్త్ భారత్ అభియాన్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 18:** నిషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ - 2025 ను మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ మాదాకా ద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, నాతోపాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్ అమ్మకం, కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని కార్యాలయ సిబ్బంది మెప్మా సిబ్బంది అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ ఏం. సుమతి, రెవెన్యూ ఆఫీసర్ పి. కృష్ణ ప్రసాద్, మేనేజర్ టి. రాజేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ ఏ. రాణి, ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ ఈ. వసంత్, హెల్త్ అసిస్టెంట్ యం. ఏ సమీర్, జూనియర్ అసిస్టెంట్లు విమల రాణి, పున్నం చందర్, వినయ్ శామ్యూల్, బి ప్రదీప్ ఆయుర్వేదిక్ డాక్టర్ జి. నీరజ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం. గోపికృష్ణ, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి. శ్యాంబాబు, సిస్టం మేనేజర్ సిస్టమ్ అసిస్టెంట్ వి. ప్రభాకర్ రెడ్డి, ఎం.ఐ.ఎస్. ఆపరేటర్ ఈ. కుమార్ మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


## పిస్తా హౌజ్ కార్యాలయలపై ఐటీ దాడులు

హైదరాబాదులో మరోసారి ఐటీ దాడులు కలకలం చేపాయి. పిస్తా హౌస్ షాగౌస్ హోటల్లో యజమానుల ఇళ్లలో ఐటీ అధికారులు తనిఖీలు జరిపారు. పిస్తా హౌస్, షాగౌస్ హోటల్స్ ప్రతి ఏటా వందల కోట్లు వ్యాపారం చేస్తున్నాయి. ఈ నేపధ్యంలో పిస్తా హౌజ్ ప్రధాన కార్యాలయంలో ఐటీ తనిఖీలు కొనసాగాయి. రాజేంద్రనగర్ లోని పిస్తా హౌస్ ఓనర్ మహమ్మద్ మజీద్ ,మహమ్మద్ ముస్తాన్ ఇళ్లల్లో ఐటి అధికారులు సోదాలు జరిపారు. రికార్డుల్లో చూపిన ఆదాయం నిజమైన ఆదాయం మధ్య వ్యత్యాసం గుర్తించినట్లు సమాచారం. హావాలా, నకిలీ లావాదేవులు, అనుమానాస్పద ట్రాన్సాక్షన్ ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. ట్యాక్స్ చెల్లింపులో వ్యత్యాశం గుర్తించారు. మొత్తం నాలుగు టీమ్స్ గా ఏర్పడి సోదాలు చేస్తున్నారు.

# అర్బన్ నక్సల్స్ మాటలు నమ్మి ప్రాణాలు కోల్పోవద్దు.

**అర్బన్ నక్సల్స్ పట్టణాల్లో జల్సా చేస్తున్నారు.**
**ఏ పార్టీ అధికారంలో ఉన్న పైరవీలు చేసుకుంటూ ఆస్తులు పోగేసుకుంటున్నారు.**
**మావోయిస్టుల చావుకు అర్బన్ నక్సల్స్ కారకులు.**
**నక్సల్స్ కు సపోర్టు చేసిన అర్బన్ నక్సల్స్ ద్రోహులు.**
**తక్షణమే తుపాకి వీడి జనజీవన స్రవంతిలో కలవండి.**
**మీకు మరో నాలుగు నెలలు మాత్రమే గడువు.**
**వచ్చే మార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతాం.**
**వేములవాడలో కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు.**





**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** అర్బన్ నక్సల్స్ మాయలో పడి మావోయిస్టులు మోసపోయి ప్రాణాలు కోల్పోవద్దని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. అర్బన్ నక్సల్స్ పట్టణంలో కుటుంబ సభ్యులతో కలిసి జల్సా చేస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న పైరవీలు చేసుకుంటూ ఆస్తులు కూడగట్టుకుని కార్లలో తిరుగుతున్నారు. వాళ్ల మాటలు నమ్మిన అమాయకులు తుపాకులు పట్టుకొని అడవుల్లో తిరుగుతూ తిండి తిప్పలు లేక ప్రాణాలు కోల్పోతున్నారు. అర్బన్ నక్సల్స్ చెప్పేదొకటి, చేసేదొకటి. వారి మాటలు నమ్మి మోసపోవద్దు. మంచి ఆలోచనలతో సమాజంలోకి రండి. ప్రజలకు సేవ చేయండి అని పిలుపునిచ్చారు. మావోయిస్టు జనజీవన స్రవంతిలో కలవడానికి మరో నాలుగు నెలల సమయం మాత్రమే ఉందని, 2026 మార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతామని ఆయన పునరుద్ఘాటించారు.

మంగళవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్ ఎం డి సి) సహకారంతో సిఎస్ఆర్ నిధులతో కొనుగోలు చేసిన 1.5 కోట్ల విలువైన వైద్య పరికరాలను ఆస్పత్రికి అందజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ తో పాటు వైద్యశాఖ అధికారులతో కలిసి ఆ పరికరాలను కేంద్ర మంత్రి బండి సంజయ్ పరిశీలించారు. ఆస్పత్రి అంత కలియతిరిగి రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ అధికారులతో కొద్దిసేపు సమావేశమై ఆసుపత్రి అభివృద్ధి, పేదలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో నా సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని బండి సంజయ్ భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

కేంద్ర ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ పేరుతో దేశంలోని అన్ని ఆసుపత్రులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుంది. ఆ నిధులతోనే ఆసుపత్రిలు నడుస్తున్నాయి. ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్యం ఖరీదైన నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు యత్నిస్తుంది. చాలా ఆసుపత్రులలో సూదులు, మందులు, కాటన్ కూడా లేని పరిస్థితి ఉంటే కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ఆసుపత్రిలో పేదలకు పూర్తిగా వైద్య సేవలు అందించేందుకు ప్రయత్నిస్తున్న. అందులో భాగంగా ఆల్ట్రా సౌండ్, ఈసీజీ మిషన్ వంటి ముఖ్యమైన 16 వైద్య పరికరాలను అందించానని అన్నారు. వేములవాడ ఆసుపత్రిలో మొత్తం 1.5 కోట్ల వ్యయంతో ఈ పరికరాలను కొనుగోలు చేశాం. దీంతో పాటు హుజురాబాద్, హుస్నాబాద్, ఇదే స్థాయిలో వైద్య పరికరాలు అందిస్తున్నాం. ఇందుకోసం నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో ఐదు కోట్ల సి ఎస్ ఆర్ నిధులను సేకరించి ఈ వైద్య పరికరాలను కొనుగోలు చేసి ఆయా ఆసుపత్రులకు అందించాం. భవిష్యత్తులో ఈ ఆస్పత్రిలోకి అన్ని రకాల సహాయం అందిస్తానన్నారు.

యువ డాక్టర్లకు నా సూచన ఒక్కటే, డాక్టర్ల రిక్రూట్మెంట్ కోసం కలెక్టర్ 89 వైద్య పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇచ్చారు. యువ డాక్టర్లంతా దరఖాస్తు చేసుకొని ఉద్యోగాలు పొందాలని కోరుతున్నా. కరీంనగర్ నుండి వేములవాడ ఎంతో దూరం కూడా లేదు, ఉద్యోగాలలో చేరి ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు సేవ చేయాలని కోరుతున్నాం. మీ చదువుకు సార్థకత, నీ తల్లిదండ్రుల రుణం తీర్చాలంటే పేదలకు సేవ చేయాలని కోరుతున్నా. కరీంనగర్ సహా ప్రభుత్వ ఆసుపత్రిలోని పేదలను ఆదుకుంటామన్నారు.

మావోయిస్టు అగ్రనేత హెడ్మా ఎన్కౌంటర్ పై స్పందిస్తూ.

తుపాకి ద్వారా రాజ్యాధికారం సాధ్యం కాదు, తుపాకీ పట్టుకొని అమాయకులైన దళిత, గిరిజనులను చంపారు. పోలీసులను చంపారు. మా వేములవాడ బిజెపి సీనియర్ నాయకుడైన ప్రతాప రామకృష్ణ ను కూడా కాల్చి చంపేందుకు యత్నించారు. చావు దాక వెళ్లొచ్చారు. జాతీయ జెండా ఎగురవేయ వద్దని నక్సలైట్లు బిజెపి నేతలను ఎంతోమందిని కాల్చి చంపారు. జాతీయ జెండా ఎగిరేసేటోడు భారతీయుడా, నల్ల జెండా ఎగిరేసేటోడు భారతీయుడా, నక్సలైట్లది ఏ సిద్ధాంతం, తుపాకి ద్వారా మీరు సాధించింది ఏమిటి, మీరు సాధించిందల్లా అమాయకులను పొట్టన పెట్టుకున్నారు. మీరు బలైపోయారు అన్నారు.

మేము బ్యాలెట్ను నమ్ముకొని ముచ్చటగా మూడోసారి దేశ ప్రజల ఆశీర్వాదంతో మోడీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగలిగాం, మీరు తుపాకీ పట్టుకొని పోలీసులను, దళితులను, గిరిజనులను చంపడం, మీరు చనిపోవడం మినహా మీరు సాధించింది ఏమిటి అని, ఈరోజు దేశంలో ఉన్నది ఆశామాషి ప్రభుత్వం కాదు, మోడీ ప్రభుత్వం. దేశ సరిహద్దుల వద్ద, పోలీసుల వద్ద మాత్రమే తుపాకీ ఉండాలి. మావోయిస్టులు తుపాకులు వదిలి జనజీవన స్రవంతిలో కలవాలి అని అమిత్ షా అవకాశమిచ్చిన వినకుండా ప్రాణాలు కోల్పోతున్నారు. తుపాకితో అసలు మీరు సాధించేది ఏమిటి, తుపాకీ పట్టుకుంటే క్షమించే ప్రసక్తే లేదు, కలం పట్టి చదువుకునే అమ్మాయిలకు మాయమాటలు చెప్పి తుపాకులు పట్టి అడవుల్లోకి పంపితే, తిండి తిప్పలు లేక తిరుగుతున్నారు. చనిపోతున్నారు. ఎవరైనా లొంగిపోతే వాళ్లపై లేనిపోని దుష్ప్రచారం చేస్తున్నారు.

మావోయిస్టుల్లారా.. నాలుగు నెలల సమయం మాత్రమే మీకు ఉంది, 2026 మార్చి నెలలోపు మావోయిస్టులను అంతం చేయడమే మా లక్ష్యం అమిత్ షా మాట ఇస్తే నిలబెట్టుకునే నాయకుడు, మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మ ఆయన భార్య సాధించింది ఏమిటి, అర్బన్ ఎక్సల్స్ మాయలో పడి మీ ప్రాణాలు తీసుకోవద్దు. అర్బన్ ఎక్సల్స్ ఏసీల్లో విలాసమంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. తుపాకీ పట్టుకొని చర్చలు జరుపుతామంటే ఒప్పుకునే ప్రసక్తి లేదు, తుపాకి వీడాల్సిందే జనజీవన స్రవంతిలో కలవాల్సిందే, తుపాకి వీడి జనంలోకి వచ్చే వారికి కేంద్రం పూర్తిగా సహకరిస్తుంది. బుల్లెట్ ను నమ్ముకుంటే ప్రాణాలు తీసుకోవడం మినహా మీరు సాధించింది ఏమీ లేదు. బ్యాలెట్ ను నమ్ముకుంటే అధికారంలోకి రాగలమని విషయాన్ని గుర్తుంచుకోండి అని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ బిజెపి సీనియర్ నాయకుడు ప్రతాప రామకృష్ణ, వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, బచ్చు వంశీకృష్ణ, బిల్లా కృష్ణ హరి, రేగుల మల్లికార్జున్, తదితర నాయకులు పాల్గొన్నారు.





## అల్లూరి జిల్లాలో ఎదురుకాల్పులు.. ,ఆరుగురు మావోయిస్టుల మృతి
## మృతుల్లో మావోయిస్టు అగ్రనేత హిడ్మా, భార్య రాజీ

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు-మావోయిస్టుల మధ్య ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో మోస్ట్వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు మద్వి హిడ్మా, ఆయన భార్య రాజీ, అనుచరులు ఉన్నారు. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి ఆ ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతున్నట్లు ఏపీ డీజీపీ హరీశ్కుమార్ గుప్తా తెలిపారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై సమాచారం నేపథ్యంలో కూంబింగ్ నిర్వహించినట్లు చెప్పారు.ఛత్తీస్గఢ్లోని సుక్మా జిల్లా పూర్వాటి గ్రామంలో జన్మించిన మద్వి హిడ్మా.. బస్తర్ ప్రాంతంలో దళంలో కీలక సభ్యుడిగా ఎదిగారు. చిన్నవయసులోనే మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడయ్యారు. గెరిల్లా దాడుల వ్యూహకర్తగా పేరుపొందారు. పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమాండర్గా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగానూ వున్నాడు.హెడ్మాపై కోటి,ఆయన భార్యపై 50 లక్షల రూపాయల రివార్డు వుంది. చత్తీస్గడ్ లో కగార్ ఆపరేషన్ తీవ్రతరం కావడంతో చత్తీస్గడ్ ప్రాంతం నుండి ఏపీలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో అయన తలదాచుకుంటున్నాడు. హిడ్మాకు హిందీ, గోండి, కోయ, తెలుగు, బెంగాలీ వంటి భాషలపై పట్టు వేంది. 2010 ఏప్రిల్ 6న అప్పటి ఉమ్మడి దంతేవాడ జిల్లా తాడిమెట్ల,చింతల్ నార్ అటవీ ప్రాంతంలో సిఆర్పిఎఫ్ బలగాలపై అంబుష్, అదే ఘటన ఒకే ఎటాక్ లో 76 మంది,2017లో 25 మంది,2021వ సంవత్సరంలో బీజాపూర్ జిల్లాలో 23 మంది జవాన్ల మృతి చెందిన ఘటనలో హిడ్మా కీలక పాత్ర పోషించాడు.

# యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలి

## అరోరా ఇంజనీరింగ్ కళాశాలలో
## నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహనా కార్యక్రమం
## శ్రీమతి రాధికా గుప్తా, అదనపు కలెక్టర్







మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లాలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం భాగంగా, యువతలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ మెడ్చల్ మండలంలోని పార్వతీపూర్ గ్రామం, ఔరోరా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి రాధికా గుప్తా, (అదనపు కలెక్టర్) హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మత్తు పదార్థాల వ్యసనం సమాజంపై చూపే ప్రభావం, యువతలో సురక్షిత జీవన విధానాలపై అవగాహన పెంపు పై దృష్టి పెట్టారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు:
నవీన్ కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ (మల్కాజిగిరి)
బి. ముకుంద రెడ్డి, ఎ సి బి ఎక్సైజ్ సూపరింటెండెంట్
డాక్టర్ చంద్రకళ, ప్రోగ్రాం ఆఫీసర్ (శ్రావణి, మహిళ, బాలలు, దివ్యాంగ మరియు సీనియర్ విభాగం)
జి. రవి, ప్రొహిబిషన్ %-% ఎక్సైజ్ ఇన్స్పెక్టర్
డి. సంపత్‌రావు, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ (రాచకొండ)
కృష్ణవేణి కుమార్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ (రాచకొండ)
సాయికేత, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్



వి.వి. అన్నారెడ్డి, డోప్ ప్రాజెక్ట్ మేనేజర్
టి. వెంకటాచారి, డోప్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్
ఇమ్తియాజ్ రహీమ్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్
మహిళా, బాలల, దివ్యాంగ మరియు సీనియర్ సిటిజన్స్ శాఖ సిబ్బంది సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన 600 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో మత్తు పదార్థాల వ్యసన నివారణ, న్యాయపరమైన అవగాహన, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సమాచారాన్ని అందించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖతో పాటు ఎక్సైజ్ శాఖ, మహిళా%-%బాలల శాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీ పాండురంగ స్వామి దేవాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 18 (ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా:** మునిపల్లి మండలం అంతారం గ్రామంలోని, శ్రీ శ్రీ శ్రీ జీవన్ముక్త మహారాజు గారి, ఉత్సవాల సందర్భంగా, ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం, శ్రీ పాండురంగ స్వామి దేవాలయంలో, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పీఠాధిపతి, శ్రీ జ్ఞానేశ్వర్ (బాలరాజు) మహారాజ్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామ్ రెడ్డి, అంతారం నరసింహ గౌడ్, సతీష్, కంభంపల్లి సంగమేశ్వర్,



పాండు,మైపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, ఇతర నాయకులు యువజన సంఘాల నాయకులు, పాల్గొన్నారు...

# కోలాహలంగా నాయి బ్రాహ్మణుల వనసమారాధన

## మామిడితోటలో చిన్నారులు, మహిళలు, యువత ఆట పాటలతో రోజంతా ఉల్లాసం, ఉత్సాహం
## 5 వేల మందితో నాయి బ్రాహ్మణుల ఐక్యత వర్ధిల్లింది
## విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో ఈ ఐక్యతను చాటాలి
## రిటైర్డ్ డీజీపీ పూర్ణ చందర్ రావు

**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 18 (ప్రజాబలం)** ఖమ్మం నాయి బ్రాహ్మణుల వనసమారాధన కోలాహలంగా జరిగింది. ఖమ్మం నగరంలోని చెరుకూరి వారి మామిడితోటలో ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం నాడు నాయి బ్రాహ్మణుల వనసమారాధన వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నాయి బ్రాహ్మణ వనసమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా










రిటైర్డ్ డిజిపి పూర్ణ చందర్ రావు, రిటైర్డ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దుగ్యాల అశోక్ బీసీ జేఏసీ నాయకులు దేవరకొండ సైదులు, ఆలిండియా బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ యూనివర్సిటీ చైర్మన్ గౌడ కిరణ్ కుమార్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ వేడుకలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుండి నాయి బ్రాహ్మణులు 5 వేల మందికి పైగా రావడం ఐకమత్యానికి నిదర్శనమన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నాయి బ్రాహ్మణులందరూ ఒక కుటుంబంగా ఒకే వేదికపైకి తీసుకురావడం గొప్ప అనుభూతి నిచ్చిందన్నారు ఇది భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు పిల్లలు మహిళలు, యువత పాటలు, ఆటలు, కేరింతలతో సరదాగా గడిపే ఈ మధుర క్షణాలు తమ తరాల వారసులకు శాశ్వతంగా గుర్తుండాలన్నారు ముఖ్యంగా నాయి బ్రాహ్మణులు విద్య ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, సేవా రంగాల్లో ఐకమత్యంతో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. అనాదిగా కులవృత్తితో సమాజ సేవా కార్యక్రమాల్లో ఉంటున్నప్పటికీ అవకాశం ఉన్నంత వరకు రాజకీయ నాయకులుగా, పాలకులుగా ఎదిగినప్పుడే నాయి బ్రాహ్మణ సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ వనసమారాధనలో ఉద్యోగస్తులు, రిటైర్డ్ ఉద్యోగులు, వ్యాపారస్తులు, వృత్తి దారులు, చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ఆడి పాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నాయి బ్రాహ్మణులు కుటుంబ సమేతంగా తరలివచ్చి విజయవంతం చేసినందుకు సంతోషంగా ఉందని, ఆధ్యాత్మికత, ఆహ్లాదం, ఐక్యమత్యంగా ఉండటం వలన ఈ కార్యక్రమం విజయవంతం అయిందన్నారు. ఈ సంవత్సరం మొదలుకొని ప్రతి సంవత్సరం జరిగే వనమహోత్సవాలు నాయి బ్రాహ్మణ అభివృద్ధికి వేదికవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నగర అధ్యక్షులు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, సంఘం జిల్లా అధ్యక్షులు సంద్యాల నర్సింహారావు, జిల్లా సెక్రటరీ రావులపాటి శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిపాక బాబురావు, కుదురుపాటి వెంకటేశ్వరరావు, దుర్గయ్య, చాగంటిపాటి వాసు, సూత్రపు రాంబాబు, రాచమళ్ళ అభి, గుండ్లపల్లి శ్రీనివాస్, నగర ప్రధాన కార్యదర్శి సురభి సైదులు, నగర గౌరవ అధ్యక్షులు సంద్యాల రాము తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ




కూకట్పల్లి (ప్రజాబలం) నవంబర్ 18: కూకట్పల్లి నియోజకవర్గం లోని దీన్ దయాల్ కాలనీ, ఎన్టీఆర్ స్టాట్యూ , బాలనగర్ డివిజన్ కి చెందిన ప్రజా తీర్పు నాగమణి మామయ్య కి రాధాకృష్ణ S/O రామచంద్రయ్య 30,000 చెక్కు మంజూరైనది. కూకట్పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకోగ 30,000 మంజూరు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా కూకట్పల్లి నియోజకవర్గం హేమ దుర్గ భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు,తూము సంతోష్, తోటరాజు, ప్రకాష్ ముదిరాజ్, గోపాల్ చౌదరి, శివ చౌదరి , రవినాయక్, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో ఆండ్రోమెడా సేల్స్ అండ్ డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభం







**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 18 (ప్రజాబలం)** ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్ పాత సబ్ రిజిస్టర్ ఆఫీస్ పక్కన సోమవారం పాన్ ఇండియా స్థాయి మల్టీపర్పస్ లోన్ అండ్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆండ్రోమెడా సేల్స్ అండ్ డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఇండియా లార్జెస్ట్ లోన్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీని టిపిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వీరు నాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసు సంతకకే అసిస్టెంట్ డైరెక్టర్ ఆండ్రోమెడ హాజరై ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ గా అజ్మీర రవిని నియమిస్తూ కంపెనీ యొక్క విధివిధానాల గురించి ప్రాధాన్యత గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ శ్రీనాథ్ బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ మేనేజర్ విజయ్ కుమార్ డాక్టర్ బాలునాయక్ అమర్నాథ్ పాక నాగరాజు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆండ్రోమెడ రాము కుందేళ్ళ సీనియర్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ ఆండ్రోమెడా టీపీఎస్ టిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంగ్య సేవాలాల్ రాష్ట్ర నాయకులు కిషన్ నాయక్ ఏరియా సేల్స్ మేనేజర్ బానోత్ శివ బ్యాంకు మేనేజర్లు సిబ్బంది లోకేష్ తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

## అసోసియేషన్ అధ్యక్షులుగా నునావత్ కిషన్ సెక్రటరీగా షేక్ జానీ



**ఖమ్మం నవంబర్ 17 (ప్రజాబలం బ్యూరో)**ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్ అసోసియేషన్ సంఘం వారి ఆధ్వర్యంలో 5వ కార్తీక మాస వనసమారాధన మహోత్సవం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సంఘము యొక్క నూతన పాలక వర్గాన్ని సంఘం గౌరవ సలహాదారులు అదాలత్ నరేంద్ మరియు వేంపటి వెంకటేశ్వర్లు సంఘం గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్ ఆధ్వర్యంలోనూతన పాలకవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది నూతన పాలక వర్గం సభ్యులు అధ్యక్షుడు నూనావత్ కిషన్ సెక్రటరీ షేక్ జానీ ఉపాధ్యక్షులు షేక్ పాషా ఉపాధ్యక్షులు (1) కత్రం శేషగిరి కోశాధికారి ఆకుల సైదులు కోశాధికారి (1) ఎం రామ్మూర్తి జెయింట్ సెక్రటరీ ఎన్ నరసింహారావు జాయింట్ సెక్రటరీ (2) ఎం హనుమంతరావు ఈసీ మెంబర్స్ గా వి శ్రీను, డి దిలీప్ ,ఏ శ్రీకాంత్ ,ఎల్ కె వెంకటేష్ ,కె రమేష్ ,జి అంజి ,ఫయాజ్ ఖాన్ అలీమ్ ఈ సందర్భంగా సంఘము ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించిన తదుపరి భోజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా సభ్యులకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తానని అసోసియేషన్ అభివృద్ధి కి తోడ్పడుతానని అన్నారు సంఘం కార్యదర్శి మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులకు అభివృద్ధికి తోడ్పడుతానని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు





# దేశ అభివృద్ధికి యువతే పునాది









**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 18 (ప్రజాబలం)** ఖమ్మం స్థానిక శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం, మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ మరియుజిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు మాదకద్రవ్యాల వినియోగం వల్ల సమాజానికి విద్యార్థుల భవిష్యత్తుకు కలిగే ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉమన్ డెవలప్మెంట్ అధికారి సులోచన మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉంది. మాదకద్రవ్యాలు మన జీవితాన్ని నాశనం చేస్తాయి. మనం మాత్రమే కాదు, మన కుటుంబం సమాజం కోసం కూడా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి అని పేర్కొన్నారు డా. లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం కళాశాల ఇలాంటి కార్యక్రమాలు వారి ఆలోచనా శక్తిని మెరుగుపరుస్తాయి అని బాధ్యతతో జీవించేందుకు ఎంతగానో దోహదపడతాయి అని ఇంజనీరింగ్ విద్యార్థులు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోసిస్తున్నారు అని మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతి విద్యార్థి 'నో' చెప్పటం ద్వారా సమాజంలో ఉన్నత మార్పులకు శ్రీ కారం చుట్టినవాళ్ళు అవుతారు అని అన్నారు యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలి ఏర్పడేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిర్విరామంగా నిర్వహించనున్నట్లు తెలిపారు

కార్యక్రమంలో నిపుణులచే డ్రగ్ మానసిక శారీరక ప్రభావాలు నివారణ చర్యలు సహాయం పొందే మార్గాలు గురించి ప్రత్యేక సెషన్ నిర్వహించారు. అనంతరం విద్యార్థులందరూ నషా ముక్త భారత్ ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమం లో అకాడమిక్ డీన్ డా. వి. సుదర్శన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డా. రాజేష్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి డిప్లొమా ఇన్చార్జి కృష్ణ ప్రసాద్ విభాగాధిపతులు డా. ప్రణతి డా. జ్యోతి డా. చార్యులు తదితరుల తో పాటు స్త్రీ శిషు సంక్షేమ శాఖ సూపర్వైజర్లు సావిత్రి రమాదేవి ఉమా సువర్చల మరియు సిబ్బంది పాల్గొన్నారు



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 18 (ప్రజాబలం)** హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోరకు వెంగళరావు నగర్ డివిజన్ లో అత్యధిక మెజారిటీతో రావడానికి కృషి చేసిన రాయల నాగేశ్వరరావు ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు

# మోసానికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 18 నవంబర్ 2025**గత రెండు సంవత్సరములుగా బీ.సీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే అమలులో ఉన్న 15 శాతం గిరిజన షెడ్యూల్ తెగలకు, 10 శాతం హరిజన షెడ్యూల్ కులాల రిజర్వేషన్లకు అదనంగా బీ.సీలకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 46.33 శాతం ఉన్న జనభాకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కళ్ళబొల్లి కబుర్లు చెబుతూ తెలంగాణ వెనుకబడిన తరగతుల ప్రజానీకానికి నమ్మబలికి చివరికి భారత దేశ రాజ్యాంగ ధర్మాసనమైన సర్వోత్తమ న్యాయ స్థానం తీర్పుతో రాష్ట్ర ప్రభుత్వం చతికిల బడింది. ఇక తెలంగాణ రాష్ట్ర హైకోర్టు పలుమార్లు స్థానిక సంస్థల ఎన్నికల గురించి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించిన తదుపరి ఈ మధ్య జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో పార్టీ పరంగా బీ.సీ లకు 42 శాతం సర్పంచ్ ఎన్నికలలో రిజర్వేషన్ కల్పిస్తామని తెలియ జేయడం జరిగింది. స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలు అనేవి పార్టీ రహితంగా పార్టీ గుర్తులు లేకుండా జరిగే ఎన్నికలు. కావున రాష్ట్ర ప్రభుత్వం తెలుపుతున్న 42 శాతం బీ.సీ రిజర్వేషన్లు ఏ రకంగా అమలు చేస్తారన్నది ప్రశ్నార్థకమే. ఇకపోతే ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 33 జిల్లాలలో ఏకమొత్తంగా 12,769 గ్రామ పంచాయతీలు ఉండగా 25 శాతం షెడ్యూల్ కులాలు మరియు తెగలకు పోగా, 42 శాతం బీ.సీ లకు పార్టీ పరంగా టికెట్లు కేటాయిస్తామని తెలియ జేస్తున్నారు. బీ.సీ లలో ఏ, బి, సి, డీ వర్గాలు మరియు ముస్లిం మైనారిటీల 10 శాతం బి.సి–ఈ వర్గానికి చెందినవి కలుపు కుంటే దాదాపు 52 శాతం బీ.సీ లకు రిజర్వేషన్ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న పలు శాస్త్రీయ పద్ధతిలో చేపట్టిన సర్వేల ఆధారంగా బీ.సీ లు 42 శాతం ఉన్నారని, ఢిల్లీ నుంచి గల్లి వరకు గొంతు చించుకొని చెప్పడం జరిగినది. బీ.సీ లలో మైనారిటీ ముస్లింలను కలుపుకొని దాదాపు 162 కులాలు ఉన్నాయి మరి ఈ 162 కులాలలో ఏ కులానికి ఎంత శాతం రిజర్వేషన్ వర్తిస్తుందో ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించలేదు. కావున స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వచ్చే లోపు 162 కులాలలో ఏ కులానికి ఎంత శాతం మరియు ఏ గ్రామ పంచాయతీలు ఏ కులాలకు అనుగుణంగా తేల్చి చెప్పగలరో సవివరముగా తెలియ పరచ వలసిన కనీస బాధ్యత రాష్ట్ర ప్రభుత్వ పాలనలో గల మంత్రులకు, సంబంధిత అధికారులకు ఉన్నదని, కావున వెంటనే ఇట్టి విషయమై స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కంటే ముందే ప్రజలకు సవివరముగా తెలియ చేయాలని మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ బీ.సీ వర్గం ముక్త కంఠంతో డిమాండ్ చేస్తున్నది. ఇట్టి కార్యక్రమంలో బుద్ధోలు బాబు, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, బండమీది మల్లేశ్, మొహమ్మద్ ఆరిఫ్, షేక్ ఆరిఫ్, శ్రీనివాస్ చారి, గోపి, ప్రశాంత్, సురేందర్ తది తరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయి పురస్కారం



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 18** : జల శక్తి మంత్రిత్వ శాఖకు చెందిన జల వనరులు,నదుల వికాసం,గంగ సంరక్షణ విభాగం(డీఓడబ్ల్యూఆర్,ఆర్డీ అండ్ జీఆర్) 2024వ సంవత్సరానికి గాను జాతీయ స్థాయి 6వ జలపురస్కారాలలో భాగంగా దేశ రాజధాని న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ ప్లీనరీ హాల్లో మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మంచిర్యాల జిల్లా తరఫున జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పురస్కారాన్ని అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్,నల్గొండ, మంచిర్యాల జిల్లాలు జాతీయస్థాయిలో మొదటి 3 స్థానాలు సాధించాయి. జల్ సంచాయి–జన్ భాగిదారి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం 5 లక్షల 20 వేల 362 పనులను పూర్తి చేసి జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకును సాధించింది. మొదటి కేటగిరిలో మంచిర్యాల జిల్లా అవార్డుతో పాటు 2 కోట్ల రూపాయల నగదు పురస్కారాన్ని పొందింది. కేంద్ర జలశక్తి శాఖ జాతీయ 6వ జల పురస్కారాలలో సంయుక్త విజేతలు సహా 46 విజేతలను ప్రకటించింది. ఈ పురస్కారాలను అత్యుత్తమ రాష్ట్రం, అత్యుత్తమ జిల్లా, అత్యుత్తమ గ్రామ పంచాయతీ, అత్యుత్తమ పట్టణ స్థానిక సంస్థ, అత్యుత్తమ పాఠశాల / కళాశాల,అత్యుత్తమ పరిశ్రమ,అత్యుత్తమ జల వినియోగదారు సంఘం,అత్యుత్తమ సంస్థ(పాఠశాల / కళాశాల కాకుండా) అత్యుత్తమ పౌర సంఘంతో పాటు జల రంగంలో అత్యుత్తమ వ్యక్తి అనే కేటగిరీలు ఉన్నాయి.ప్రతి పురస్కార విజేతకూ ప్రశంసపత్రం,ట్రోఫీతో పాటు కొన్ని కేటగిరీల్లో నగదు బహుమతులను అందజేశారు.జాతీయ సంపదగా పరిగణిస్తూ నీటి వనరుల్ని అభివృద్ధి చేయడం, సంరక్షించడంతో పాటు సమర్థంగా నిర్వహించడానికి అవసరమైన విధాన ప్రణాళికను సిద్ధం చేసి, ఆయా కార్యక్రమాలను అమలు పరిచే బాధ్యతను జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఒక కేంద్ర శాఖను ఏర్పాటు చేసి అప్పగించారు.నీటి నిర్వహణ,జల సంరక్షణల విషయంలో జాతీయ స్థాయిలో చైతన్యాన్ని పెంపొందింపచేయడానికి ప్రధాన మంత్రి మార్గదర్శకత్వంలో జల శక్తి శాఖ ఒక విస్తృత ఉద్యమాన్ని కొనసాగిస్తుంది.ఈ దృష్టి కోణానికి అనుగుణంగా,ప్రజల్లో నీటి ప్రాధాన్యం గురించి అవగాహనను పెంచడానికీ,నీటిని ఉపయోగించుకోవడంలో అత్యుత్తమ పద్ధతులను అనుసరించేలా వారిని ప్రోత్సహించడానికీ జల వనరులు,నదుల వికాసం,గంగ సంరక్షణ విభాగం (డీఓడబ్ల్యూఆర్,ఆర్డీ అండ్ జీఆర్) జాతీయ జల పురస్కారాలను ఇవ్వడాన్ని 2018లో మొదలుపెట్టింది.2వ, 3వ,4వ,5వ జాతీయ జల పురస్కారాలను వరుసగా 2019, 2020, 2022, 2023 సంవత్సరాలలో అందించారు.హోం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఏ)కు చెందిన రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్లో 2024 అక్టోబరు 23న 2024 సంవత్సర 6వ జాతీయ జల పురస్కారాల (ఎన్డబ్ల్యూఏ) ప్రక్రియను ప్రారంభించగా 751 దరఖాస్తులు వచ్చాయి. న్యాయ నిర్ణేతల సంఘం దరఖాస్తుల పరిశీలన, మూల్యాంకనం పూర్తి చేశారు.ఎంపిక చేసిన దరఖాస్తులకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలనను కేంద్ర జల సంఘం(సీడబ్ల్యూసీ)తో కలిసి కేంద్ర భూగర్భ జల మండలి (సీజీడబ్ల్యూబీ) పూర్తి చేసింది.ఈ క్షేత్ర స్థాయి నివేదికలను ఆధారం చేసుకొని,సంయుక్త విజేతలు సహా మొత్తం 46 విజేతలను 2024 సంవత్సరానికి గాను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సి.ఆర్.పాటిల్,జల శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి, జల వనరులు,నదుల వికాసం, గంగ సంరక్షణ విభాగం(డీఓడబ్ల్యూఆర్,ఆర్డీ అండ్ జీఆర్) కార్యదర్శి,వి.ఎల్.కాంతా రావు, తాగునీరు, పారిశుధ్య విభాగం కార్యదర్శి అశోక్ కె.కె.మీనా,జల శక్తి శాఖకు చెందిన ఇతరఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా ఆదుకోవాలి



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 18 :** వ్యవసాయ కార్మిక సంఘం,సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం రోజున లక్షెట్టిపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి అనంతరం మున్సిపాలిటీ కమిషనర్ మున్సిపాలిటీలో ఉపాధి హామీ పనులు చేపట్టి ఉపాధి కల్పించుట గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు కనికరపు అశోక్,దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. లక్షట్టిపేట మున్సిపాలిటిగా ఏర్పడక ముందు ప్రజలకు ఉపాధి హామీ పనులు ద్వారా పని ఉండేది.కొంత ఇంటి ఖర్చుల కొరకు డబ్బులు ఉండేవి.ప్రస్తుతం మున్సిపాలిటీ తర్వాత మున్సిపాలిటీలో కలిపిన గ్రామాలలో ప్రజలకు ఉపాధి హామీ పనులు లేక ప్రజల వద్ద కొనుగోలు శక్తి లేకుండా పోయింది.ప్రజలు ఉపాధి లేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కావున కలెక్టర్ గారు రాష్ట్ర ప్రభుత్వంలో దృష్టికి తీసుకెళ్లి మున్సిపాలిటీలో కూడా ఉపాధి హామీలు పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోగలరు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గంధం రాజలింగు, సీఐటీయూ మండల కన్వీనర్ శోభ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాస సందర్భంగా పెన్షనర్ల వన భోజనాలు




**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 18 (ప్రజాబలం)** రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని ఎం వెంకటాయపాలెం సమీపంలోని మామిడి తోటలో పెన్షనర్లందరూ కార్తీక మాస సందర్భంగా వన భోజనం కార్యక్రమం నిర్వహించారు ఆటలు పాటలతో ఆహ్లాదంగా కడిపారు. వయసుతో నిమిత్తం లేకుండా వివిధ రకాల ఆటలు డాన్సు లతో ఉదయం నుండి సాయంత్రం వరకు ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏం సుబ్బయ్య తాళ్లూరి వేణు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు ఆనందంగా ఉండటం వలన ఆరోగ్యంగా జీవించడానికి అవకాశం ఉందని. సమస్యలు అనేకం ఉన్న ఎంతో కొంత సమయాన్ని ఆరోగ్యం కోసం సమిష్టిగా అనేక అంశాలను చర్చించుకొని ఆటపాటలతో గడపడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని అందుకు రిటైర్డ్ ఉద్యోగులంతా ఆటలు పుస్తక పఠనం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించక పోవడంతో ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం పెన్షనర్లు ఇచ్చిన హామీలు అమలు చేసి వారిని ఆనందంగా జీవించేందుకు ప్రభుత్వం సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సాంబశివరావు జనార్దన్ రావు ఉపేందర్ రావు కాజా మొయినిద్దీన్ బసవరావు పూర్ణచంద్రరావు వెంకటనారాయణ వజ్రా శ్రీనివాసరావు దొడ్డ రమేష్ తోపాటు 200కు పైగా పెన్షనర్లు పాల్గొన్నారు




# 58వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వ్యాసరచన చిత్రలేఖన పోటీలు




**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 18 (ప్రజాబలం)**ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఖమ్మం నగరం కి చెందిన 10 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ గ్రంథాలయ వారోత్సవాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కరుణ కుమారి గ్రంథాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కేవిఎస్ఎల్ ఎన్ రాజు సెక్రటరీ ఇమామ్ గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు జె భాస్కర్ సిహెచ్ శ్రీనివాస్ ఎస్ లలిత కుమారి అఖిల్ సుమలత విజయ కుమారి నాగలక్ష్మి రవిబాబు భూక్యా బాబు తదితరులు పాల్గొన్నారు



# పెరిగిన జనాభాకు అనుగుణంగా ఎస్సీ రిజర్వేషన్లు పెంచాలి
## చలో హైదరాబాద్ ను విజయవంతం చేయండి



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 18 :** పెరిగిన జనాభా ప్రాతిపదికన ఎస్సీలకు 24 శాతం రిజర్వేషన్లు పెంచాలని మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు దమ్మ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని విశ్రాంతి భవన ఆవరణలో 'మాలల రణభేరి సభ' వాల్ పోస్టర్లను మాల మహానాడు సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...ఈ నెల 23న జరిగే మాలల రణభేరి సభను విజయవంతం చేయాలనీ,మాలల హక్కుల సాధనకై జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నమ్మన్నారు. పెండింగ్ లో ఉన్న ఎస్సీ స్కాలర్షిప్,ఫీజు రియంబర్ మెంట్ లు విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. మాలల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యికోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను వెంటనే విడుదల చేయాలనీ,గతం సంవత్సరం లో కేటాయించి విడుదల చేయకుండా ఆపేసిన నిధుల విడుదల చేయాలనీ అయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాలెం చిన్నన్న,భూపెల్లి మల్లేష్,దొంత నర్సయ్య, భైరం లింగన్న,తొగరు రాజు,మినుముల శాంతి కుమార్,దొండ ప్రభాకర్, గరిసే రవీందర్,కోడి మల్లేష్,బొల్లెద్ల విజయ్, మినుముల జనార్దన్, పెండెం సత్తయ్య, వేముల ప్రేమ్ సాగర్, మగ్గిడి సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా కుమ్మరి సంఘాల ఆధ్వర్యంలో కార్తీకమాస వన మహోత్సవం



**సత్తుపల్లి ప్రతినిధి నవంబర్ 18 (ప్రజాబలం)** కుమ్మర శాలివాహన, ప్రజాపతి, (%ఖూా%) ఉమ్మడి ఖమ్మం జిల్లా యువ సేన ఉమ్మడి %ఖూా% సత్తుపల్లి వారి ఆధ్వర్యంలో ఆదివారం సత్తుపల్లి లో కార్తీక మాస వనసమరాదన అంగరంగ వైభవంగా జరిగింది భారీ బైక్ ర్యాలీ, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్టిఐ కమిషనర్ ఐలాపురం రాజా మొల్లమాంబ కుమ్మరి సంగం జిల్లా అధ్యక్షులు మొగిలిచర్ల సైదులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆచంట వరప్రసాద్ మల్లెల రామనాథం వెంకట





అప్పారావు, దరిపల్లిచంద్రశేఖర్, కొలిచలం గీతా, దరిపల్లి వీరబాబు, కోదూరి కిరణ్ , కొలిచలం రాజేశ్వరి, కొలిచలం బ్రహ్మయ్య చలిగంటి బిక్షమయ్య మామిడి హనుమంతరావు ఓరుగంటి శేషగిరి రావు పలవెల్లి వెంకటేశ్వరరావు పాలవెల్లి వెంకటేశ్వరరావు స్వామి,పాతిబండ్ల రామకృష్ణ, ఈకల్ప శంకర్ రావు ధరిపల్లి వెంకటనారాయణ లింగమూర్తి ఆదినారాయణ, గంగాధర శ్రీనివాస్,వీరకృష్ణ గుమ్మిదల వెంకటనారాయణ, దరిపల్లి కోటయ్య , దరిపల్లి మహేష్, కొలిచలం, గంగాధర వీరయ్య వెంకటరమణ, కొలిచలం మహేష్ శ్రీకాంత్ సంగేపు వెంకటేశ్వర్లు, విలసాగరం వెంకటేశ్వర్లు, కొలిచిలం నవీన్, పెండ్యాల లక్ష్మయ్య, నిమ్మనుగోటి సావిత్రమ్మ, విజ్జగిరి కిరణ్, బాని బాడిశ ప్రవీణ్, బడిశా శంకర్రావు, మల్లెల వీరనారాయణ ఆమెదా రేణుక హనుమంతురావు నాగరాజు సల్మాన్ రాజు సూర్యచంద్ర రావు తదితరులు పాల్గున్నారు

# ఖమ్మం నగరంలో అంద్రోమెడా సేల్స్ అండ్ డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభం

**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 17 (ప్రజాబలం)** ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్ పాత సబ్ రిజిస్టర్ ఆఫీస్ పక్కన పాన్ ఇండియా స్థాయి మల్టీపర్పస్ లోన్ అండ్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ అంద్రోమెడా సేల్స్ అండ్ డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఇండియా లార్జెస్ట్ లోన్ డిస్ట్రిబ్యూషన్ కంపెనిని టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వీరు నాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా వాసు నంతకి అసిస్టెంట్ డైరెక్టర్ అంద్రోమెడా హాజరై ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ గా అజ్మీర రవిని నియమిస్తూ కంపెనీ యొక్క విధివిధానాల గురించి ప్రాధాన్యత గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలునాయక్ అమర్నాథ్ పాక నాగరాజు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అంద్రోమెడ రాము కుందేళ్ళ సీనియర్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ అంద్రోమెడా టీఎస్ టిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంగ్య సేవాలాల్ రాష్ట్ర నాయకులు కిషన్ నాయక్ ఏరియా సేల్స్ మేనేజర్ బానోత్ శివ బ్యాంకు మేనేజర్లు సిబ్బంది లోకేష్ తదితరులు పాల్గొన్నారు




# మాదకద్రవ్యాల నిరోధక అవగాహన
## మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ లక్షెట్టిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 18 :** మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ అవగాహన కార్యక్రమంలో భాగంగా రోజున మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ విద్యార్థులు మరియు అధ్యాపకులచే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎక్సైంజ్ ఎస్సై వెంకటేష్ పాల్గొని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది . ఈ కార్యక్రమంలో స్థానిక ప్రిన్సిపల్ కలువల లక్ష్మణరావు అరవింద్,అధ్యాపకులు,ఎక్సైంజ్ డిపార్ట్మెంట్ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# అంతర్జాతీయ త్రోబాల్ క్రీడాకారుడికి ఆర్థిక సహాయం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 18:**మేడ్చల్ జిల్లా లింగాపూర్ తండాకు చెందిన దివ్యాంగ క్రీడాకారుడు ధీరవత్ మహేష్ శ్రీలంకలో జరగనున్న జూనియర్ త్రోబాల్ ఛాంపియన్షిప్‌కు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. రాష్ట్ర స్థాయిలో 11 పతకాలు సాధించిన ఆయన ప్రయాణ ఖర్చుల కోసం రూ.59,000 ఆర్థిక సహాయం కోరగా, జిల్లా పరిశ్రమల కేంద్రం విజ్ఞప్తిపై నియోవాంటేజ్ టెక్నాలజీ పార్క్ సంస్థ స్పాన్సర్షిప్‌గా ఆ మొత్తాన్ని అందించింది.

ఈ చెక్కును అదనపు కలెక్టర్ రాధికా గుప్తా మహేష్‌కు అందజేశారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకై ప్రతిజ్ఞ

## పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి

## మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 18** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నశాముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత నిర్మూలనకై ప్రతిజ్ఞ జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన నిర్వహించారు. మంగళవారం పాత మున్సిపల్ ఆవరణలో మెప్మా ఆర్పీలు ఓబీలు సంఘ సభ్యులు పలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పట్ల ఎల్లప్పుడు జాగ్రత్తగా ఉండాలని పాఠశాలలకు కళాశాలకు వెళ్లే విద్యార్థులు సక్రమంగా వెళ్తున్నారా..? లేదా అని దానిపై పూర్తి సమాచారం తెలుసుకోవాలన్నారు. డ్రగ్స్ మత్తులో పడి బానిసలుగా మారుతున్నారని అలాంటి వారి వారి పట్ల అధికారులకు సమాచారం అందించాలని ఆయన అన్నారు. నేను డ్రగ్స్ కు దూరం దూరంగా ఉంటానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు సరఫరా చేసే వారి పట్ల సమాచారం తెలిసిన యెడల అధికారులు తెలియజేస్తానని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుతానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జూనియర్ అకౌంటు ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, ఏ ఈ వికాస్, టిపిబిఓ దీపిక, సీనియర్ అసిస్టెంట్ లు వాణి, భాస్కర్, శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం ఐ సి డి ఎస్ సూపర్వైజర్ అపూర్వలతో పాటు పలువురు పాల్గొన్నారు.



## సింగూరు జలాశయాన్ని ఖాళీ చేసి మరమ్మత్తులు

### జలాశయాన్ని ఖాళీ చేసేందుకు టెక్నికల్ కమిటీ ఏర్పాటు

### డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానల్ నివేదికపై సర్కారు స్పందన

### డి ఎస్ ఆర్ సి హెచ్చరికలు విస్మరిస్తే తీవ్ర విపత్తే నని తెలిపిన ఇరిగేషన్ శాఖ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 18 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు అయినా పుల్కల్ మండలంలోని, సింగూరు ప్రాజెక్టు, హైదరాబాద్ నగరం పరిసర ప్రాంతాలకు, తాగునీటి సరఫరాతో పాటు, ఉమ్మడి మెదక్ జిల్లాలకు, సాగు,త్రాగునీటిని, సరఫరా చేసే, కీలకమైన సింగూరు జలాశయాన్ని, పూర్తిగా ఖాళీ చేసి, మరమ్మతులు నిర్వహించడానికి, రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది, ఈ జలాశయానికి మరమ్మతులు నిర్వహించకపోతే, ఏ క్షణంలోనైనా జలాశయం తెగిపోయి, దిగువ ప్రాంతాల్లో భారీ ప్రాణ, ఆస్తి, నష్టం జరిగే అవకాశం ఉందని, ఇటీవల డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్, (డి ఎస్ ఆర్ పి ) తీవ్రంగా హెచ్చరించిన నేపథ్యంలో, ప్రభుత్వం మరమ్మత్తులకు ఉపక్రమించింది, (డి ఎస్ ఆర్ పి ) గత మార్చి 23న, సింగూరు జలాశయాన్ని సందర్శించి, దాని నిర్వహణ లోపాల పట్ల, తీవ్ర విస్మయాన్ని వ్యక్తం చేసింది, జలాశయాన్ని పూర్తిగా, (క్రెస్ట్ లెవల్ కీ ) ఖాళీ చేసే పనుల పర్యవేక్షణకు, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి, రాహుల్ బొజ్జ, నీటిపారుదల శాఖ (ఈ ఎన్ సి ) (జనరల్) నేతృత్వంలో ఏడుగురు అధికారులతో, సాంకేతిక కమిటీని ఏర్పాటు చేస్తూ, గత శనివారం మెమో జారీ చేశారు, జలాశయాన్ని ఖాళీ చేస్తే హైదరాబాద్ నగరం తో పాటు, ఇతర ప్రాంతాలకు తాగునీటి సరఫరా పై, ఏర్పడే ప్రభావం ప్రత్యామ్నాయ, వనరులపై అధ్యయనం జరిపి, వారంలోగా ప్రభుత్వానికి ఈ కమిటీ నివేదిక సమర్పించనుంది, కమిటీ నివేదిక అందిన తర్వాత, జలాశయాన్ని ఖాళీ చేసేందుకు ప్రభుత్వం అనుమతిస్తుంది, జలాశయాన్ని ఖాళీ చేస్తే దాని కింద ఉన్న, 40 వేల ఎకరాల ఆయకట్టుకు,వచ్చే యాసంగిలో క్రాప్ హాలిడే ప్రకటించనున్నారు, డిసెంబర్లో పనులు ప్రారంభించి, 2026 జూలై నాటికి, పూర్తి చేసేందుకు నీటి పారుదల శాఖ ప్రణాళిక రూపొందించింది, పనులు పూర్తి కాకుంటే ఆ తర్వాతి వానాకాలం సీజన్లో సైతం, పంటలకు క్రాప్ హాలిడే ప్రకటించాల్సి ఉంటుందని, ప్రభుత్వానికి ఇరిగేషన్ శాఖ నివేదించింది, సంగారెడ్డి జిల్లా, సింగూరు, మండలం సింగూరు,గ్రామంలో, 29.917 టిఎంసిల సామర్థ్యంతో 1976లో, సింగూరు జలాశయం ప్రారంభించగా, 1980లో పూర్తయింది, (డ్యామ్ సేఫ్టీ హెచ్చరికలు విస్మరిస్తే విపత్తే,) సింగూరు జలాశయం తీవ్ర ముప్పు ఎదుర్కొంటుందని, డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానల్ చేసిన, హెచ్చరికలను విస్మరిస్తే, తీవ్ర విపత్తు చోటు చేసుకోవచ్చని, రాష్ట్ర ప్రభుత్వానికి నీటిపారుదల శాఖ నివేదించింది, ప్రభుత్వం సకాలంలో అనుమతిస్తే, డిసెంబర్లో పనులు ప్రారంభించి, వచ్చే ఏడాది జూలైలో పనులు పూర్తి చేస్తామని తెలియజేసింది, అవసరమైతే ఇంకో సీజన్లో పనులు పూర్తి చేసుకుంటామని తెలిపింది, జలాశయం దీర్ఘకాలిక భద్రతకు, మరమ్మతులు నిర్వహించక తప్పదని స్పష్టం చేసింది...

## ఖమ్మం బయలుదేరిన కవిత

సికింద్రాబాద్.. ఖమ్మంలో నిర్వహించే జాగృతి జనం బాట కార్యక్రమానికి జాగృతి అధ్యక్షురాలు కవిత సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి బయలుదేరారు. శాతవాహన ఎక్స్ప్రెస్ ద్వారా సాధారణ ప్రయాణికులతో కలిసి ఆమె రైల్లో ప్రయాణించారు. ఈ సందర్భంగా కవితను చూసేందుకు పెద్ద ఎత్తున ప్రయాణికులు పోటీ పడడంతో రైల్వే స్టేషన్ లో కోలాహలం నెలకొంది. రైల్లో కూర్చున్న ఆమెతో మహిళలు అభిమానులు సెల్ఫీలు దిగేందుకు ఆసక్తి కనబరిచారు. ఖమ్మంలో జరగబోయే జాగృతి జనం బాట కార్యక్రమానికి ఆమె రైల్లో సాధారణ ప్రయాణికులతో ప్రయాణించడం, వారి సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేయడం జరిగిందని జాగృతి వర్గాలు తెలిపాయి.

## కంటైనర్ బోల్తా....డ్రైవర్ కు గాయాలు

సికింద్రాబాద్.. బేగంపేట హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బస్ స్టాప్ సమీపంలో మంగళవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పంజాగుట్ట నుండి సికింద్రాబాద్ వైపుకు ప్లాస్టిక్ లోడ్ తో వెళ్తున్న కంటైనర్ బోల్తా కొట్టింది.. తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. పంజాగుట్ట ఫ్లైఓవర్ నుండి వేగంగా దూసుకురావడంతో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సమీపంలోని బస్ స్టాప్ వద్ద అదుపుతప్పి ఎదురుగా ఉన్న థార్ వాహనాన్ని డీ కొట్టింది. ఈ ఘటనలో థార్ వాహనం నుజ్జునుజ్జయింది. కంటైనర్ డ్రైవర్ సంజయ్ స్వల్ప గాయాలతో బయటపడినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదంలో ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కంటైనర్ వాహనం బోల్తాపడడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో పోలీసులు తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర త్రోబాల్ సంబంధించిన కమిటీలను నుండి రద్దు చేయడం జరిగింది..,అధ్యక్షులు సత్యం శ్రీరంగం.



**కూకట్పల్లి (ప్రజాబలం) నవంబర్ 18:**త్రోబాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా తెలంగాణ రాష్టంలో త్రోబాల్ అసోసియేషన్ సెవెన్ సైడ్ భవిష్యత్తు, పటిష్టత కొరకు త్వరలో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తాము అని తెలియజేస్తూ గతంలో ఉన్న త్రోబాల్ సంబంధించిన అన్ని కమిటీలను తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గా రద్దు చేయడం జరిగింది. త్రోబాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా అధ్యక్షులు రామన్ కుమార్ సాహ్ని, జనరల్ సెక్రటరీ గౌతమ్ కుమార్ సింగ్ సూచనలు, సహాయ సహకారాలతో తెలంగాణ క్రీడాకారుల పటిష్టత, భవిష్యత్తు కోసం రాష్ట్ర వ్యాప్తంగా త్రోబాల్ క్రీడాభివృద్ధికి తోడ్పడుతామన్నారు. ఏళ్ల తరబడి జనరల్ బాడీ మీటింగ్లు జరగకపోవడం, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించకపోవడం, కార్యదర్శి ఏకపక్షంగా సభ్యులను తొలగించడం, అంకితభావంతో పనిచేసే సభ్యులను పక్కన పెట్టే ప్రయత్నాలు, క్రీడాకారుల సంక్షేమంపై దృష్టి పెట్టకపోవడం, క్రీడపై సాంకేతిక అవగాహన లేకపోవడం, అలాగే త్రోబాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా ( టి ఎఫ్ ఐ) నిబంధనలు పాటించకుండా అనుబంధ రుసుములు కూడా చెల్లించకపోవడం వంటి తీవ్రమైన అవకతవకలు జరుగుతున్నాయి అనే కారణాలతో కేంద్ర కమిటీ సూచనల మేరకు అన్ని కమిటీలను రద్దు చేయడం జరిగింది అని అన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్టంలో భవిష్యత్ లో త్రోబాల్ క్రీడాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారతో ముందుకు తీసుకుపోతామని టీపీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ సెవెన్ సైడ్ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం తెలిపారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే ప్రజావాణి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 18 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** నియోజకవర్గంలోని చౌటాకూర్ మండల కేంద్రమైన, చౌటకూర్ లో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు, మండలంలోని ఆయా శాఖల అధికారులు, ప్రజావాణిలో పాల్గొని, ప్రజలు అందజేసిన దరఖాస్తులను, తహసిల్దార్ ఎన్,కిష్టయ్య,స్వీకరించారు, మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలని, తహసీల్దార్ మండల ప్రజలకు సూచించారు, ఈ కార్యక్రమంలో( ఎంపీడీవో) శంకర్, మండల వ్యవసాయ అధికారిని ప్రవీణ, (ఎంపీ ఓ) సువర్ణ, ఆర్ఐ,ప్రమోద్ కుమార్, (ఎంఈఓ) అనురాధ, విద్యుత్ శాఖ ( ఏఈ )సాయి రాఘవ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.....

## నశా ముక్త్ భారత్"కు బాలానగర్‌లో ఘన ప్రమాణం: డ్రగ్స్ లేని సమాజ స్థాపనకు ప్రతిజ్ఞ



**కూకట్పల్లి (ప్రజాబలం) నవంబర్ 18:** నశా ముక్త్ భారత్ అభియాన్" 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కల్పించడం, వారి సృజనాత్మకతను ప్రోత్సహించడం, భవిష్యత్తును రక్షించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతోంది.

ఈ కార్యక్రమంలో భాగంగా, బాలానగర్ నర్సాపూర్ క్రాస్ రోడ్స్ వద్ద బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఐపీఎస్, పర్యవేక్షణలో "నశా ముక్త్ భారత్ అభియాన్" ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా డీసీపీ సురేష్ కుమార్ మాట్లాడుతూ నశా ముక్త్ భారత్ అభియాన్ ప్రమాణాన్ని చదివించి, మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. యువత, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, సమాజంలో అవగాహన పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలను రక్షించాల్సిన అవసరం ఉందని ఆయన ప్రత్యేకంగా వెల్లడించారు. అవగాహన, కఠిన చర్యలు, ప్రజల సక్రియ భాగస్వామ్యం ద్వారానే 'నశా ముక్త భారత్' నిర్మాణం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.అనంతరం బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి ప్రసంగిస్తూ 2026 నాటికి తెలంగాణలో మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రచారాలు, శిక్షణ, పునరావాస చర్యలు, సమాజ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కీలక కార్యక్రమంలో బ్రైట్ కాన్సెప్ట్ హై స్కూల్, శ్రీ సాయి విద్యానికేతన్, బ్రైట్ స్కాలర్స్, సీఐటీడీ, నైపర్ విద్యార్థులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారందరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు, సమాజాన్ని 'డ్రగ్-ఫ్రీ తెలంగాణ' వైపు నడిపించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ అవలోకనం డ్రగ్స్ రహిత సమాజం కోసం సాగే పోరాటంలో ప్రజల భాగస్వామ్యాన్ని బలోపేతం చేసింది. ఈ కార్యక్రమంలో బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం, బాలానగర్ ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తాడు బందు హనుమాన్ దేవాలయంలో ఘనంగా అన్న కూట మహోత్సవం, దివ్య జ్యోతి సందర్శనం

### స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

సికింద్రాబాద్ తాడు బందు హనుమాన్ దేవాలయంలో అన్న కూట మహోత్సవం,దివ్య జ్యోతి సందర్శన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గారు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో సత్కరించి వేదపండితులచే ఆశీర్వచనం అందించారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com